# లోకల్ గైడ్

LGTV

జాతీయ దినపత్రిక

LOCAL NEWS GOBAL FOCUS

తెలంగాణ www.localguidenews.com RNI No:APBIL/2013/50718 ఆంధ్రప్రదేశ్



లోకల్ గైడ్ తెలంగాణ www.localguidenews.com

విలేకరులు కావలెను

సరికొత్త హంగులతో నూతన ఒరవడితో వెలువడుతున్న లోకల్ గైడ్ జాతీయ తెలుగు దినపత్రికలో పని చేయుటకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో జిల్లా ఇన్చార్జీలు, స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల ఆర్సీలు,మరియుమండలాల వారిగా రిపోర్టర్లు కావలెను. ADVERTISEMENT మేనేజర్లు కావలెను అనుభవము ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును సంప్రదించండి

8977761499/9110308094



ప్రచురణ :, తెలంగాణ | సంపుటి 14, | సంచిక ,101 | పేజీలు -12 | శనివారం - 07 - ఫిబ్రవరి - 2026 | వెల రూ.2/-

PUBILSHED FROM RANGAREDDY, HYDERABAD, circulated by Adilabad,Bhadradri Kothagudem,Hanumakonda. Jagtial,,Jangoan,Jayashankar Bhupalapally,Jogulamba Gadwal, Kamareddy,Karimnagar,Khammam, Kumuram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak ,Medchal Malkajgiri, Mulugu, Nagarkurnool,Nalgonda, Narayanpet, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal, Yadadri Bhuvanagiri


## పేదరిక నిర్మూలనకు సరికొత్త పథకం తీసుకొస్తున్నాం



- కేరళలో అమలు చేస్తున్న 'కుటుంబశ్రీ' తరహా పథకం తెస్తున్నామన్న సీతక్క

2లో

# మేం చేసినవి చెబితే.. గుండెలు పగిలిపోతాయ్..

## అన్ని మున్సిపాలిటీల్లో మేమే గెలుస్తాం

- సమ్మక్క జాతరకు ఎందుకు రారు?
- భారాస.. భాజపాలది ఫెవికాల్ బంధం
- భాజపా ఒక్క చోట కూడా గెలవదు
- మాపై విషం చిమ్మడమే వారి పని
- ఉచిత కరెంట్ కాంగ్రెస్ పేటెంట్



హైదరాబాద్: రెండేళ్లలో 116 మున్సిపాలిటీలు, 7 కార్పొరేషన్‌లకు రూ.17,442 కోట్లు ఖర్చు పెట్టాం. కరీంనగర్ కార్పొరేషన్‌లో రూ.1,489 కోట్లతో అభివృద్ధి పనులు చేశాం. అన్ని చోట్లా మేమే గెలుస్తాం. వరంగల్-కరీంనగర్‌లకు అనుబంధంగా ఔటర్ రింగ్ రోడ్డును ఏర్పాటు చేసి మిగతా.. 2లో



## మున్సిపల్ ఎన్నికల్లో ప్రజా సమస్యలనే ప్రధాన అజెండాగా మార్చాలి

రేవంత్ 'తిట్ల ట్రాప్'లో పడొద్దు.. అసలు సమస్యలపై పోరాడండి

వైఫల్యాల నుంచి దృష్టి మరల్చేందుకే రేవంత్ తిట్ల పురాణం అంటూ కేటీఆర్ ఫైర్

రేవంత్ రెడ్డి 'తిట్ల ట్రాప్'లో బీఆర్ఎస్ శ్రేణులు చిక్కుకోవద్దని హితవు

హైదరాబాద్: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన ప్రభుత్వ వైఫల్యాలను, అవినీతిని కప్పిపుచ్చుకోవడానికే బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై వ్యక్తిగత దూషణలకు దిగుతున్నారని, ఆయన పన్నుతున్న 'తిట్ల ట్రాప్'లో పార్టీ శ్రేణులు చిక్కుకోవద్దని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపునిచ్చారు. మున్సిపల్ ఎన్నికలు సమీపిస్తున్న వేళ, ప్రజల అసలు సమస్యల నుంచి చర్చను పక్కదోవ పట్టించేందుకే రేవంత్ రెడ్డి దూషణల పర్వాన్ని ఎంచుకున్నారని ఆయన తీవ్రస్థాయిలో మిగతా.. 2లో

## పెద్ద నాయకులు పార్టీని గాలికి వదిలేసినట్లుగా ఉంది

- బీఆర్ఎస్ నేతలపై కవిత సంచలన వ్యాఖ్యలు



- బీఆర్ఎస్ పార్టీకి బీసీలు ఓటు వేయాలో వద్దో నిర్ణయించుకోవాలని వ్యాఖ్య
- మున్సిపల్ ఎన్నికల్లో కృష్ణార్జునులు ఎందుకు ప్రచారం చేయడం లేదని ప్రశ్న

హైదరాబాద్: పెద్ద నాయకులు బీఆర్ఎస్ పార్టీని గాలికి వదిలేసినట్లుగా ఉందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఎద్దేవా చేశారు. హైదరాబాద్‌లో ఆమె మీడియాతో మాట్లాడారు. బీఆర్ఎస్‌పై, ఆ పార్టీ ముఖ్య నాయకులపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. బీసీల అంశంలో బీఆర్ఎస్ పార్టీ ఏనాడూ మిగతా.. 2లో

## పాస్‌బుక్‌లు ట్యాంపర్ చేస్తే జైలుకే

భూ వివాదాలు లేని రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు చర్యలు చేపట్టాం



2లో

- భూమిపై ఇతరులెవరూ కన్నేయకుండా ప్రజలకు సర్వహక్కులు కల్పించాం
- లంచాల వ్యవస్థకు స్వస్తి చెప్పాలనే ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టాం

## గర్భస్రావంపై సుప్రీంకోర్టు సంచలన తీర్పు..

## 30 వారాల గర్భం తొలగింపునకు అనుమతి



2లో

- 30 వారాల గర్భాన్ని తొలగించుకునేందుకు 18 ఏళ్ల యువతికి సుప్రీంకోర్టు అనుమతి
- పుట్టబోయే బిడ్డ హక్కు కంటే తల్లి పునరుత్పత్తి స్వేచ్ఛకే ప్రాధాన్యత అని స్పష్టీకరణ

## ప్రధాని ప్రసంగంలో పనికొచ్చే అంశం ఒక్కటీ లేదు

- రాహుల్ గాంధీకి సిక్కు మతంపై ద్వేషం ఉందన్న ప్రధాని మోదీ... తీవ్రంగా స్పందించిన ఖర్గే
- ప్రధాని వ్యాఖ్యలు ఖండించిన మల్లికార్జున ఖర్గే
- సభలో తమకు మాట్లాడే అవకాశం ఇవ్వడం లేదని ఆరోపణ



ఢిల్లీ: రాహుల్ గాంధీలో, కాంగ్రెస్ పార్టీలో సిక్కుమతంపై ద్వేషం ఉందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేసిన వ్యాఖ్యలపై ఏఐసీసీ అధ్యక్షుడు, రాజ్యసభలో ప్రతిపక్ష నాయకుడు మల్లికార్జున ఖర్గే తీవ్రంగా స్పందించారు. ప్రధానమంత్రి వ్యాఖ్యలను ఆయన ఖండించారు. ప్రధాని ప్రసంగం ఏమాత్రం ఆమోదయోగ్యం కాదని అన్నారు. గురువారం ప్రధాని మోదీ రాజ్యసభలో మిగతా.. 2లో

## మనకెందుకులే అనుకోవద్దు...

## ప్రతి భక్తుడిపై ధార్మిక బాధ్యత ఉంటుంది

### కులం, ప్రాంతం వేరైనా మన ధర్మం ఒక్కటే

- పవన్ కళ్యాణ్
- హిందూ ధర్మంపై దాడులు జరిగినప్పుడు మౌనం వీడాలని పవన్ పిలుపు
- కేవలం భక్తులుగా కాకుండా ధర్మ సంరక్షకులుగా ఉండాలన్న డిప్యూటీ సీఎం
- మన విశ్వాసాలను కాపాడుకోవడమంటే ఇతర మతాలకు వ్యతిరేకం కాదని స్పష్టీకరణ



అమరావతి: ప్రతి భక్తుడిపై ధార్మిక బాధ్యత ఉంటుందని, హిందూ దేవుళ్లను, ధర్మాన్ని కించపరిచినప్పుడు మౌనంగా ఉండకుండా తమ గళాన్ని వినిపించాలని మిగతా.. 2లో



2లో

## అబద్ధాన్ని సృష్టించి.. దానికి రెక్కలు కట్టి మరీ దుష్ప్రచారం చేశారు

మీ అరాచకాన్ని నిలదీస్తే.. దాడులు చేస్తారా?

స్వార్థ రాజకీయాల కోసం చంద్రబాబు సృష్టిస్తే.. దానికి ఆయన తనయుడు లోకేష్, పవన్ కళ్యాణ్‌లు వంత పాడారు. వీరికి ఎల్లో మీడియానే ఈ విషయాన్ని పదే పదే విష ప్రచారం చేశాయి. దుష్ప్రచారం చేసి దాన్ని రాజకీయ లబ్ధి కోసం వాడుకున్నారు. ఆ దుష్ప్రచారం తప్పు అని చెప్పినప్పుడు.. చంద్రబాబు ఏం చేయాలి. క్షమించమని లెంపలు వేసుకోవాలి. తప్పుడు ప్రచారం చేశారు కాబట్టి వారి చిప్‌లు బాగు చేయమని గుడుల్లోకి పూజలు చేయడం తప్పా?, సీబీఐ క్లీన్‌చిట్ ఇచ్చినప్పుడు.. తప్పుడు ఫ్లెక్సీలు కట్టి దుష్ప్రచారం మొదలుపెట్టారు. దాన్ని నిలదీస్తే.. ఈ అరాచకం మొదలుపెట్టారు. ఈ జంగిల్ రాజ్ పరిపాలన ఆరంభించారు



2లో

## తెలంగాణలో పవన్ కళ్యాణ్ ఎన్నికల ప్రచారం రద్దు!

- నేడు, రేపు తెలంగాణలో మున్సిపల్ ఎన్నికల ప్రచారం చేయాల్సి ఉన్న పవన్
- ఎన్నికల ప్రచారం రద్దయినట్టు ప్రకటించిన జనసేన
- అనివార్య కారణాల వల్లే ప్రచారం రద్దయినట్టు సమాచారం

# రాయలసీమను ఉద్యాన హబ్‌గా మార్చి చూపిస్తా

## బలప్రదర్శన కాదు.. అభివృద్ధి ముఖ్యం

- ఈ తరహా రాజకీయాన్ని ఎలా ఎదుర్కోవాలో నాకు తెలుసు
- ★ గత ప్రభుత్వంలో పోలవరం డయాఫ్రామ్ వాల్ కొట్టుకుపోయిందని విమర్శ
- ★ కల్తీ నెయ్యితో లడ్డూ ప్రసాదం తయారు చేయించారని ఆరోపణ

భవిష్యత్తులో విద్యుత్ ఛార్జీలు పెంచబోమని హామీ



అమరావతి: వైసీపీ అధినేత జగన్ పరామర్శ యాత్రలపై సీఎం చంద్రబాబు ఎదురుదాడికి దిగారు. పరామర్శల పేరుతో గంటల తరబడి ట్రాఫిక్ ఆపి ప్రజలను ఇబ్బంది పెట్టడం, బలప్రదర్శనలతో రౌడీయిజం చేయడం వంటి రాజకీయాలు తన దగ్గర చెల్లవని, ఈ తరహా రాజకీయాన్ని ఎలా ఎదుర్కోవాలో తనకు బాగా తెలుసని అన్నారు. ప్రజా సమస్యలపై పోరాడకుండా కేవలం రాజకీయం మిగతా.. 2లో

## సినీ పరిశ్రమలోని సమస్యల పరిష్కారం కోసం దిల్ రాజు మాతో మాట్లాడుతుంటారు

### సినీ రంగ అభివృద్ధిపై సలహాలు, సూచనలు ఇస్తుంటారు

- టాలీవుడ్ ఎలాంటి సాయం కోరినా ప్రభుత్వం చేస్తుందని హామీ
- గద్దర్ అవార్డుల వేడుకను దిల్ రాజు బాధ్యతాయుతంగా తీసుకున్నారని వ్యాఖ్య



హైదరాబాద్: చిత్ర పరిశ్రమలోని సమస్యల పరిష్కారం కోసం ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఎఫ్‌డీసీ) ఛైర్మన్ దిల్ రాజు ఎప్పటికప్పుడు ప్రభుత్వంతో మాట్లాడుతుంటారని తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క అన్నారు. సినీ రంగ అభివృద్ధి కోసం ప్రభుత్వం తరఫున ఎలాంటి కార్యక్రమాలు చేయాలన్నా సలహాలు, సూచనలు ఇస్తుంటారని, అందుకు ఆయనను అభినందిస్తున్నానని అన్నారు. తెలంగాణ గద్దర్ ఫిల్మ్ అవార్డ్స్ కమిటీ మీడియా మిగతా.. 2లో

### ఖాతాదారుల భద్రతకు ఆర్బీఐ పెద్దపీట..

## మూడు కీలక అంశాలపై కొత్త రూల్స్

ఢిల్లీ: బ్యాంకు ఖాతాదారుల ప్రయోజనాల పరిరక్షణే లక్ష్యంగా రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. చిన్న మొత్తంలో జరిగే మోసపూరిత లావాదేవీలకు పరిహారం, ఆర్థిక ఉత్పత్తుల మిస్-సెల్లింగ్‌కు అడ్డుకట్ట, లోన్ రికవరీ ఏజెంట్లపై ఏకరీతి నిబంధనలు తీసుకురానున్నట్లు ఆర్బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా ప్రకటించారు. ఈ మూడు కీలక అంశాలపై త్వరలోనే ముసాయిదా మార్గదర్శకాలను ప్రజాభిప్రాయ సేకరణ కోసం విడుదల చేయనున్నట్లు తెలిపారు. చిన్న విలువ గల మోసపూరిత లావాదేవీలు జరిగినప్పుడు వినియోగదారులకు పరిహారం అందించేందుకు కొత్త నిబంధనలను రూపొందిస్తున్నట్లు ఆర్బీఐ గవర్నర్ తెలిపారు. ఎలక్ట్రానిక్ బ్యాంకింగ్ లావాదేవీలలో కస్టమర్ల బాధ్యతను పరిమితం చేస్తూ 2017లో మార్గదర్శకాలు జారీ చేశామని, అయితే అప్పటి నుంచి సాంకేతికతలో భారీ మార్పులు వచ్చిన నేపథ్యంలో వాటిని సమీక్షిస్తున్నామని వివరించారు. అలాగే బ్యాంకులు, నాన్-బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కంపెనీలు (ఎన్‌బీఎఫ్‌సీలు) ఆర్థిక ఉత్పత్తులను, సేవలను తప్పుదోవ పట్టించేలా విక్రయించడాన్ని (మిస్-సెల్లింగ్) అరికట్టేందుకు నిబంధనలను కఠినతరం చేస్తున్నట్లు తెలిపారు. వినియోగదారుల అవసరాలకు, వారి రిస్క్ సామర్థ్యానికి సరిపోని ఉత్పత్తులను విక్రయించడం వల్ల ఇరు వర్గాలకూ నష్టమని అభిప్రాయపడ్డారు. ఈ నేపథ్యంలో ఆర్థిక ఉత్పత్తుల ప్రకటనలు, మార్కెటింగ్, విక్రయాలపై సమగ్ర మార్గదర్శకాలను తీసుకురానున్నారు. ఇక, లోన్ రికవరీకి సంబంధించి రికవరీ ఏజెంట్ల నియామకం, వారి ప్రవర్తనపై ప్రస్తుతం బ్యాంకులకు, ఎన్‌బీఎఫ్‌సీలకు వేర్వేరు నిబంధనలు అమలవుతున్నాయని గవర్నర్ గుర్తుచేశారు. ఈ నేపథ్యంలో అన్ని నియంత్రిత సంస్థలకు ఒకే రకమైన, ఏకీకృత నిబంధనలను తీసుకురావాలని నిర్ణయించినట్లు చెప్పారు. ఈ అంశంపైనా ముసాయిదా మార్గదర్శకాలను త్వరలో ప్రజాభిప్రాయ సేకరణకు అందుబాటులో ఉంచుతామని పేర్కొన్నారు.

## ఇస్లామాబాద్‌లోని షియా మసీదులో భారీ పేలుడు

ఢిల్లీ: పాకిస్తాన్ రాజధాని ఇస్లామాబాద్ మరోసారి బాంబు పేలుడుతో దద్దరిల్లింది. శుక్రవారం జుమ్మా ప్రార్థనల సమయంలో ఓ షియా మసీదు లక్ష్యంగా జరిగిన ఈ భీకర దాడిలో కనీసం 15 మంది ప్రాణాలు కోల్పోగా, 80 మందికి పైగా తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఘటనను స్థానిక అధికారులు ధృవీకరించారు. ఇస్లామాబాద్‌లోని ఆగ్నేయ ప్రాంతమైన తర్లాయ్ కలాన్‌లోని ఖదీజతుల్ కుబ్రా మసీదులో ఈ ఘటన చోటుచేసుకుంది. శుక్రవారం కావడంతో ప్రార్థనల కోసం పెద్ద సంఖ్యలో భక్తులు హాజరైన సమయంలో పేలుడు సంభవించడంతో ప్రాణనష్టం ఎక్కువగా జరిగింది. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు, సహాయక బృందాలు ఘటనా స్థలానికి చేరుకుని, క్షతగాత్రులను సమీప ఆసుపత్రులకు తరలించాయి. నగరంలోని ప్రధాన ఆసుపత్రుల్లో అధికారులు అత్యవసర పరిస్థితిని ప్రకటించారు. ఇది ఆత్మాహుతి దాడి అయి ఉండవచ్చని ప్రాథమికంగా అనుమానిస్తున్నారు. మసీదు ప్రధాన ద్వారం వద్ద దుండగుడు తనను తాను పేల్చుకుని ఉండవచ్చని కొన్ని నివేదికలు చెబుతున్నాయి. ఈ దాడిని పాకిస్తాన్ అంతర్గత వ్యవహారాల మంత్రి మొహ్సిన్ నక్వీ తీవ్రంగా ఖండించారు. గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ దాడికి ఇప్పటివరకు ఏ ఉగ్రవాద సంస్థ బాధ్యత వహించలేదు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ముమ్మరం చేశారు. గత ఏడాది నవంబర్‌లో ఇస్లామాబాద్‌లోని జిల్లా కోర్టు ప్రాంగణంలో జరిగిన ఆత్మాహుతి దాడిలో 12 మంది మరణించిన విషయం తెలిసిందే. ఈ తాజా ఘటనతో రాజధానిలో భద్రతను మరింత కట్టుదిట్టం చేశారు.

### గర్భస్రావంపై సుప్రీంకోర్టు సంచలన తీర్పు..

## 30 వారాల గర్భం తొలగింపునకు అనుమతి

ఢిల్లీ: గర్భస్రావానికి సంబంధించి సుప్రీంకోర్టు శుక్రవారం ఒక చారిత్రాత్మక తీర్పును వెలువరించింది. పుట్టబోయే బిడ్డ హక్కు కంటే తల్లి పునరుత్పత్తి స్వేచ్ఛకే ఎక్కువ ప్రాధాన్యత ఉంటుందని స్పష్టం చేసింది. ఇష్టానికి విరుద్ధంగా గర్భాన్ని కొనసాగించాలని ఏ మహిళను బలవంతం చేయలేమని తేల్చిచెప్పింది. ఈ మేరకు 30 వారాల గర్భంతో ఉన్న 18 ఏళ్ల యువతికి గర్భస్రావం చేయించుకునేందుకు అనుమతి ఇచ్చింది. వివరాల్లోకి వెళితే... 17 ఏళ్ల వయసులో ఓ యువతి తన స్నేహితుడితో సంబంధం కారణంగా గర్భం దాల్చింది. ప్రస్తుతం ఆమె వయసు 18 ఏళ్లు కాగా, గర్భం 30 వారాలకు చేరుకుంది. గర్భస్రావం కోసం ఆమె బాంబే హైకోర్టును ఆశ్రయించగా, న్యాయస్థానం అనుమతి నిరాకరించింది. బిడ్డను ప్రసవించి, దత్తతకు ఇచ్చేయాలని సూచించింది. హైకోర్టు తీర్పును సవాలు చేస్తూ యువతి సుప్రీంకోర్టును ఆశ్రయించింది. ఈ పిటిషన్‌పై జస్టిస్ బీవీ నాగరత్న నేతృత్వంలోని ధర్మాసనం విచారణ చేపట్టింది. ఈ దశలో బిడ్డను కనడం వల్ల యువతి మానసికంగా, శారీరకంగా తీవ్ర వేదనకు గురవుతుందని అభిప్రాయపడింది. సామాజిక కారణాల వల్ల ఆమె తీవ్ర అవమానాలు ఎదుర్కోవాల్సి వస్తుందన్న వాదనను పరిగణనలోకి తీసుకుంది. గర్భస్రావం వల్ల యువతి ప్రాణాలకు ఎలాంటి ప్రమాదం లేదని మెడికల్ బోర్డు నివేదిక ఇచ్చిన విషయాన్ని కూడా ధర్మాసనం ప్రస్తావించింది. "పుట్టబోయే బిడ్డ ప్రయోజనాలా? లేక జన్మనిచ్చే తల్లి ప్రయోజనాలా?.. ఎవరికి ప్రాధాన్యత ఇవ్వాలి? తల్లి ఇష్టానికి వ్యతిరేకంగా గర్భం దాల్చమని కోర్టు బలవంతం చేయలేదు" అని జస్టిస్ నాగరత్న వ్యాఖ్యానించారు. చట్టపరమైన మార్గాలు మూసుకుపోతే, మహిళలు అక్రమ మార్గాల్లో గర్భస్రావాలు చేయించుకుని ప్రాణాల మీదకు తెచ్చుకుంటారని ఆందోళన వ్యక్తం చేశారు. బాంబే హైకోర్టు తీర్పును పక్కనపెడుతూ, యువతి గర్భస్రావానికి ధర్మాసనం అనుమతి ఇచ్చింది. భారత చట్టాల ప్రకారం 24 వారాల తర్వాత గర్భస్రావానికి కేవలం కోర్టు అనుమతి మాత్రమే ఏకైక మార్గం. ఈ నేపథ్యంలో సుప్రీంకోర్టు తీర్పు ప్రాధాన్యత సంతరించుకుంది.

## పేదరిక నిర్మూలనకు సరికొత్త పథకం తీసుకొస్తున్నాం

హైదరాబాద్: తెలంగాణ మంత్రి సీతక్క గుడ్ న్యూస్ చెప్పారు. పేదరికాన్ని నిర్మూలించేందుకు రాష్ట్రంలో కొత్త పథకాన్ని ప్రారంభించబోతున్నామని వెల్లడించారు. కేరళలో అమలు చేస్తున్న 'కుటుంబశ్రీ' మోడల్ ను అనుసరించి ఈ పథకానికి రూపకల్పన చేస్తున్నామని చెప్పారు. కేరళలో ఒక సర్వే నిర్వహించారని... దాని ద్వారా 65 వేల మంది పేదలను గుర్తించి, వారిని పేదరికం నుంచి బయటకు తీసుకొచ్చారని సీతక్క తెలిపారు. అదే తరహాలో తెలంగాణలో మహిళా స్వయం సహాయక బృందాల ద్వారా సర్వే చేయించి, పేదరికంలో ఉన్న వారిని గుర్తిస్తామని చెప్పారు. సర్వే పూర్తయిన తర్వాత ప్రతి పేద కుటుంబానికి తగిన సాయం అందిస్తామని సీతక్క తెలిపారు. ప్రభుత్వ ఖజానాపై ఆర్థిక భారం పడినా పథకాన్ని అమలు చేస్తామని చెప్పారు. ఈ కొత్త పథకం ద్వారా రాష్ట్రంలో పేదరికం లేకుండా చేయాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు.

## సినీ పరిశ్రమలోని సమస్యల పరిష్కారం కోసం దిల్ రాజు మాతో మాట్లాడుతుంటారు

హైదరాబాద్: చిత్ర పరిశ్రమలోని సమస్యల పరిష్కారం కోసం ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఎఫ్‌డీసీ) ఛైర్మన్ దిల్ రాజు ఎప్పటికప్పుడు ప్రభుత్వంతో మాట్లాడుతుంటారని తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క అన్నారు. సినీ రంగ అభివృద్ధి కోసం ప్రభుత్వం తరఫున ఎలాంటి కార్యక్రమాలు చేయాలన్నా సలహాలు, సూచనలు ఇస్తుంటారని, అందుకు ఆయనను అభినందిస్తున్నానని అన్నారు. తెలంగాణ గద్దర్ ఫిల్మ్ అవార్డ్స్ కమిటీ మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, టాలీవుడ్ ఎలాంటి సాయం కోరినా తెలంగాణ ప్రభుత్వం చేస్తుందని హామీ ఇచ్చారు. తెలుగు చిత్ర పరిశ్రమకు ప్రభుత్వం ఎప్పుడూ అండగా ఉంటుందని అన్నారు. భారతీయ చలన చిత్ర పరిశ్రమకు హైదరాబాద్‌ను కేంద్రంగా చేయాలనేది తమ ప్రభుత్వం సంకల్పమని అన్నారు. ఈ మేరకు బ్లూప్రింట్ సిద్ధం చేశామని తెలిపారు. సినిమా రంగం ద్వారా సామాజిక సందేశాలు ఇవ్వడంతో పాటు వాణిజ్య పరంగా లబ్ధి పొందవచ్చని అన్నారు. చిత్ర పరిశ్రమ ద్వారా ఎంతోమందికి ఉపాధి కల్పించే అవకాశం ఉందని తెలిపారు. పరిశ్రమకు ఎలాంటి అవసరం వచ్చినా చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి వెంకట రెడ్డి ప్రత్యేకంగా చెప్పమన్నారని తెలిపారు. వారు మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో ఉన్నందున వారి తరఫున చెబుతున్నానని అన్నారు. గద్దర్ అవార్డుల వేడుకను దిల్ రాజు ఓ బాధ్యతగా స్వీకరించారని అన్నారు.

## పాస్‌బుక్‌లు ట్యాంపర్ చేస్తే జైలుకే

కలుగొట్ల: భూమిపై ఇతరులెవరూ కన్నేయకుండా ప్రజలకు సర్వహక్కులు కల్పించామని సీఎం చంద్రబాబు తెలిపారు. కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు మండలం కలుగొట్లలో 'మీ భూమి-మీ హక్కు' కార్యక్రమంలో చంద్రబాబు మాట్లాడారు. లంచాల వ్యవస్థకు స్వస్తి చెప్పాలనే ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్నారు. "గతంలో భూ సమస్యల ఫిర్యాదులు ఇబ్బడిముబ్బడిగా వచ్చాయి. ఇప్పుడు భూమిని ఇతరుల పేరుపైకి మారిస్తే వెంటనే తెలుస్తుంది. క్యూఆర్ కోడ్‌తో మీ ఫోన్‌లోనే మీరు చూసుకోవచ్చు. మీ రికార్డులన్నీ కంప్యూటర్‌లో భద్రంగా ఉంటాయి. భూ వివాదాలు లేని రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు చర్యలు చేపట్టాం. రాజముద్రతో పట్టాదారు పాస్‌బుక్‌లు ఇస్తున్నాం. వీటిని ఎవరైనా ట్యాంపర్ చేస్తే నేరుగా జైలుకే పంపిస్తాం. అలాంటి వారిని వదిలిపెట్టేది లేదు. తిరుమల లడ్డూ ప్రసాదంలో వాడే నెయ్యిని కూడా కల్తీ చేశారు. సీబీఐ, సిట్ ఏమీ లేదని చెప్పారని అంటున్నారు. అందులో జంతువుల కొవ్వు కలిసిందని ఎన్‌డీడీబీ నివేదిక వెల్లడించింది. బాత్‌రూమ్ క్లీన్ చేసే రసాయనాలతో కల్తీ నెయ్యి సరఫరా చేశారు. శ్రీశైలంలో కూడా రసాయనాలతో ప్రసాదం కల్తీ చేశారు. నేను సీఎం అయ్యాక ప్రిన్సిపల్ సెక్రటరీని నియమించాం. తితిదే ఈవోను మార్చి మంచి ఆఫీసర్‌ను తీసుకొచ్చాం. గతంతో పోలిస్తే లడ్డూలో చాలా వ్యత్యాసం ఉంది"అని చంద్రబాబు అన్నారు.

## మేం చేసినవి చెబితే.. గుండెలు పగిలిపోతాయ్..

మొదటి పేజి తరువాయి

ఆ పట్టణాల డంపింగ్ యార్డును మధ్యలో ఉంచి విద్యుత్తు ఉత్పత్తి చేస్తాం. కార్యకర్త నుంచి కేంద్రమంత్రి వరకు ఎదిగిన బండి సంజయ్ కరీంనగర్‌లో మా వాళ్లను బెదిరించడం మాని మోదీ వద్దకు వెళ్లి నిధులు తీసుకురావాలి. అసలు మీ పార్టీలో ఏం జరుగుతోందో మీకు తెలియదు. మీకు, కిషన్‌రెడ్డికి మోదీ అపాయింట్‌మెంట్ దొరకదు. కేటీఆర్, కేసీఆర్‌లకు వ్యతిరేకంగా కిషన్‌రెడ్డి మాట్లాడరు" అని సీఎం దుయ్యబట్టారు. సభావేదికపై కరీంనగర్ జిల్లా స్వయం సహాయక సంఘాల సభ్యులకు రూ.110 కోట్ల చెక్కును ముఖ్యమంత్రి అందజేశారు. మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్, శ్రీధర్‌బాబు, అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, ఎమ్మెల్యేలు కవ్వంపల్లి సత్యనారాయణ, మేడిపల్లి సత్యం, డాక్టర్ సంజయ్, విజయరమణారావు, మక్కాన్‌సింగ్, సుడా ఛైర్మన్ నరేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

'భారాస, భాజపాలది ఫెవికాల్ బంధం.. వారెన్ని విమర్శలు చేసినా రాబోయే రోజుల్లో రాష్ట్రాన్ని దేశంలో నంబర్ వన్‌గా తీర్చిదిద్దడమే మా ధ్యేయం..' అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. రూ.200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్‌తో పాటు రూ.45 కోట్లతో ఏటీసీ భవన నిర్మాణం తదితర అభివృద్ధి పనుల శిలాఫలకాలను వేదిక పక్కన ఏర్పాటు చేయగా సీఎం ఆవిష్కరించారు. అనంతరం ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అధ్యక్షతన నిర్వహించిన సభలో రేవంత్‌రెడ్డి మాట్లాడారు. "కేసీఆర్, ఆయన కుటుంబ సభ్యులు ఆస్తులు సంపాదించారు.. ఫాంహౌస్‌లు కట్టుకున్నారు.. కానీ పేదలకు ఇస్తామన్న డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు, ఇంటికో ఉద్యోగం ఇవ్వలేదు. పదేళ్లలో పన్నుల రూపంలో రూ.20 లక్షల కోట్లు వచ్చినా ఇళ్లు నిర్మించలేకపోయారు. 2004 నుంచి 2014 వరకు కాంగ్రెస్ హయాంలో 25 లక్షల మందికి ఇచ్చిన ఇందిరమ్మ ఇళ్లే ఇప్పటికీ కనిపిస్తున్నాయి. పేదల ఆత్మగౌరవాన్ని నిలబెట్టేందుకు ఇప్పుడు మళ్లీ ఇళ్లిస్తున్నాం. రైతుల కరెంటు కష్టాలు చూడలేక.. ఉచిత విద్యుత్తు తెచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీది. అది కాంగ్రెస్ పేటెంట్. భాజపా తరఫున మోదీ, అమిత్‌షా ప్రచారానికి వచ్చినా ఒక్క కార్పొరేషన్, మున్సిపాలిటీలోనూ ఆ పార్టీ గెలవదు. తెలంగాణకు భాజపా ఏమిచ్చిందని జాతీయాధ్యక్షుడిని మహబూబ్‌నగర్‌కు తీసుకొచ్చారు? మోదీ 12 ఏళ్లుగా ప్రధానిగా ఉన్నా.. పాలమూరు-రంగారెడ్డికి జాతీయ హోదా ఇవ్వలేదు. మెట్రో రెండో దశకు నిధులివ్వలేదు. మూసీ ప్రక్షాళన మాటెత్తలేదు. ఏ ముఖం పెట్టుకొని మళ్లీ వచ్చారు. భాజపా తెలంగాణకు ఇచ్చింది గాడిద గుడ్డు. భారాస-భాజపాల శరీరాలు వేరైనా తల మాత్రం ఒక్కటే. అవయవ దానం మాదిరిగా భారాస.. సీట్లు, ఓట్లు భాజపాకు దానం చేస్తోంది. వేల కోట్ల దోపిడీ చేసిన భారాసకు భాజపా సహకరిస్తోంది. భారాసకు కాళేశ్వరం ఏటీఎం అని మోదీ, అమిత్‌షాలే అన్నారు. మేం కాళేశ్వరంపై అసెంబ్లీలో చర్చించి సీబీఐ విచారణ జరపాలని కోరితే ఆరు నెలలైనా అతీగతీ లేదు. ఫార్ములా-ఈ రేసు కేసులో కేటీఆర్‌ను, కాళేశ్వరం విషయంలో హరీశ్‌రావును ఎందుకు జైలులో వేయడం లేదు? మీ మధ్య ఏ బంధమూ లేకుంటే మున్సిపల్ ఎన్నికల్లోగా వాళ్లని అరెస్టు చేయించాలి. భాజపా, భారాసల చీకటి ఒప్పందాన్ని తెలంగాణ సమాజం గమనిస్తోంది. రెండేళ్లలో మేమేం చేశామని అడుగుతున్నారు. ఏం చేశామో చెబితే వాళ్ల గుండెలు పగిలిపోతాయి. నిరుద్యోగులకు 70 వేల ప్రభుత్వ ఉద్యోగాలిచ్చాం. రూ.20 వేల కోట్లతో 100 యంగ్ ఇండియా స్కూళ్లను ప్రారంభిస్తున్నాం. విద్యార్థుల భోజన ఛార్జీలను 40 శాతం పెంచాం. కాస్మెటిక్ ఛార్జీలు 200 శాతం పెంచాం. వచ్చే విద్యా సంవత్సరం నుంచి అల్పాహారం అందించనున్నాం. ఆదిలాబాద్, ఖమ్మం జిల్లాలకు యూనివర్సిటీలిచ్చాం. 25 లక్షల మందికి 9 రోజుల్లో రూ.9 వేల కోట్ల రుణమాఫీ చేశాం. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం, ఉచితంగా 200 యూనిట్ల విద్యుత్తునిచ్చాం. రెండేళ్లుగా రైతుల నుంచి గింజ కూడా వదలకుండా ధాన్యం కొన్నాం. 48 గంటల్లో ఖాతాల్లో డబ్బులు వేశాం. అదే కేసీఆర్ ఫాంహౌస్‌లో 150 ఎకరాల్లో పండించిన పంటను ప్రైవేటు విత్తన కంపెనీకి క్వింటాలు రూ.4 వేల చొప్పున అమ్ముకున్నారు. సూరత్ నుంచి బతుకమ్మ చీరలు కిలోల లెక్కన తెచ్చి.. కోట్ల రూపాయలు కమీషన్ తీసుకున్నారు.

పేదల పండగ సమ్మక్క-సారలమ్మ జాతరకు కేసీఆర్ రాలేదు. కేటీఆర్, హరీశ్‌రావులూ రాలేదు. అమ్మవారి దర్శనం చేసుకోవడం వారు నామోషీగా భావిస్తారు. వచ్చే ఏడాది జరగనున్న గోదావరి పుష్కరాల సందర్భంగా బాసర నుంచి భద్రాచలం వరకు రూ.4-5 వేల కోట్లతో అన్ని ఆలయాలను అభివృద్ధి చేస్తాం. కేసీఆర్‌లా జీవోలు ఇచ్చి మాట తప్పం, నిలబెట్టుకుంటాం. రూ.8 లక్షల కోట్లకు పైగా అప్పులు చేసి రాష్ట్రాన్ని కేసీఆర్ దివాలా తీయించి మాకు అప్పగించారు. ఎక్కడా చిల్లిగవ్వ పుట్టనివ్వకుండా చేసి ఆయన మాత్రం ఫాంహౌస్‌లో పడుకున్నారు. ఒక్కో సమస్యను అధిగమిస్తూ ప్రభుత్వాన్ని నడిపిస్తుంటే మెచ్చుకోవాల్సింది పోయి నోటికొచ్చినట్లు తిడుతున్నారు. కనీసం అసెంబ్లీకి రాకుండా నెల నెలా జీతమెలా తీసుకుంటున్నారో అర్థం కావట్లేదు.

## రాయలసీమను ఉద్యాన హబ్‌గా మార్చి చూపిస్తా

మొదటి పేజి తరువాయి

ప్రజా సమస్యలపై పోరాడకుండా కేవలం రాజకీయం కోసం బలప్రదర్శనలు చేయడం సరికాదని, ఎన్నికల సమయంలో సత్తా చాటాలని ఆయన హితవు పలికారు. గతంలో కాన్వాయ్‌తో ఒకరి మరణానికి కారణమవ్వడం, బంగారుపాళ్యంలో మామిడి రైతుల కాయలను తొక్కించడం వంటి చర్యలు వారి రౌడీయిజానికి నిదర్శనమని విమర్శించారు. కర్నూలు జిల్లా, ఎమ్మిగనూరు నియోజకవర్గం, కలుగట్లలో మీ భూమి- మీ హక్కు కార్యక్రమంలో సీఎం చంద్రబాబు నాయుడు పాల్గొన్నారు. రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలను అందించారు. అనంతరం ప్రజలను ఉద్దేశించి సీఎం ప్రసంగించారు. గత ఐదేళ్ల పాలనలో శ్రీవేంకటేశ్వర స్వామి ప్రతిష్ఠను దెబ్బతీసేలా కల్తీ ప్రసాదంతో టీటీడీని అపవిత్రం చేశారని చంద్రబాబు తీవ్ర ఆరోపణలు చేశారు. బాత్రూంలు శుభ్రపరిచే రసాయనాలతో తయారుచేసిన కల్తీ నెయ్యితో లడ్డూలు చేయించారని, దీనిపై సీబీఐ, సిట్ క్లీన్‌చిట్ ఇచ్చిందని అబద్ధాలు చెబుతున్నారని అన్నారు. తాము ఇప్పుడు ఆ తప్పును సరిదిద్ది, నాణ్యమైన లడ్డూ ప్రసాదాన్ని అందిస్తున్నామని తెలిపారు. ఒకవైపు ప్రతిపక్ష రాజకీయ శైలిపై విమర్శలు గుప్పిస్తూనే, మరోవైపు తమ ప్రభుత్వ అభివృద్ధి అజెండాను, ముఖ్యంగా రాయలసీమ ప్రగతికి సంబంధించిన ప్రణాళికలను ఆయన వివరించారు. ఒకప్పుడు కరవుతో అల్లాడిన రాయలసీమను ఉద్యాన హబ్‌గా మారుస్తున్నామని, ఏటా 200 లక్షల మెట్రిక్ టన్నుల ఉత్పత్తులు ఈ ప్రాంతం నుంచే వస్తున్నాయని చెప్పారు. డ్రిప్ ఇరిగేషన్ వంటి సౌకర్యాలతో సీమకు నీరందించిన ఘనత తమ ప్రభుత్వానిదేనని అన్నారు. తాను రాయలసీమ బిడ్డనని, ఎన్టీఆర్ కూడా ఈ ప్రాంత ముద్దుబిడ్డేనని గుర్తుచేశారు. గత పాలకులు పోలవరాన్ని గోదాట్లో ముంచేశారని, డయాఫ్రామ్ వాల్ కొట్టుకుపోయేలా చేసి రూ.400 కోట్ల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారని విమర్శించారు. ఇప్పుడు తాము అదనంగా రూ.1000 కోట్లతో డయాఫ్రామ్ వాల్‌ను పునర్నిర్మిస్తున్నామని, గోదావరి పుష్కరాల నాటికి పోలవరం పూర్తి చేసి జాతికి అంకితం చేస్తామని హామీ ఇచ్చారు. పట్టిసీమ ద్వారా కృష్ణా డెల్టాకు నీళ్లిచ్చి, శ్రీశైలం నీటిని రాయలసీమకు మళ్లించిన దూరదృష్టి తమదని పేర్కొన్నారు. రాయలసీమ లిఫ్ట్ పేరిట గత పాలకులు డ్రామాలు ఆడారని, అనుమతులు లేవని ఎన్జీటీ ఆపినా మళ్లీ నాటకాలు మొదలుపెట్టారని ఎద్దేవా చేశారు. తాము వెస్ట్ కర్నూలులో వేదవతి ప్రాజెక్టు, గురు రాఘవేంద్ర, రాజోలిబండ ప్రాజెక్టులను పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. గుండ్రేవుల ప్రాజెక్టుపై పొరుగు రాష్ట్రాలతో చర్చించి సమస్యను పరిష్కరిస్తామని చెప్పారు. భవిష్యత్తులో విద్యుత్ ఛార్జీలు పెంచేది లేదని, ప్రజలపై ఎలాంటి భారం మోపబోమని ముఖ్యమంత్రి చంద్రబాబు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మంత్రులు అనగాని సత్యప్రసాద్, నిమ్మల రామానాయుడు, టీజీ భరత్, ఎంపీ నాగరాజు, స్థానిక ఎమ్మెల్యే జయనాగేశ్వరరెడ్డి, ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## పెద్ద నాయకులు పార్టీని గాలికి వదిలేసినట్లుగా ఉంది

మొదటి పేజి తరువాయి

బీసీల అంశంలో బీఆర్ఎస్ పార్టీ ఏనాడూ చిత్తశుద్ధితో వ్యవహరించలేదని విమర్శించారు. మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేయాలో వద్దో బీసీలే ఆలోచించుకోవాలని వ్యాఖ్యానించారు. మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ ప్రచారం ప్రముఖంగా కనిపించడం లేదని అన్నారు. ఆ పార్టీ నేతలు ఎవరూ కిందిస్థాయిలో క్రియాశీలకంగా లేరని విమర్శించారు. కృష్ణార్జునులు రాష్ట్రమంతా ఎందుకు పర్యటించడం లేదని ప్రశ్నించారు. వారిద్దరూ రాష్ట్రస్థాయిలో ప్రచారం చేయడం లేదంటే రాష్ట్రస్థాయి నాయకులు కానట్లే కదా అన్నారు. బీసీ రిజర్వేషన్ల అంశంపై బీఆర్ఎస్ తన నిర్ణయాన్ని వెల్లడించాలని డిమాండ్ చేశారు. బీసీ రిజర్వేషన్లకు వ్యతిరేకంగా పిటిషన్ వేసిన మాధవరెడ్డికి ఆ పార్టీ టిక్కెట్ ఎలా కేటాయించిందని నిలదీశారు. కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని హితవు పలికారు. బీసీ సబ్ ప్లాన్‌కు నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒక వర్గాన్ని లక్ష్యంగా చేసుకుని మాట్లాడటం ఏమాత్రం ఆమోదయోగ్యం కాదని అన్నారు. అసంబద్ధంగా మాట్లాడితే ప్రజలు ప్రశ్నిస్తారని అన్నారు. తెలంగాణ ఉద్యమంలో కేసీఆర్ చరిత్ర చెరిపేస్తే చెరిగిపోయేది కాదని అన్నారు. కేసీఆర్‌ను రాజకీయంగా ఎదుర్కోలేక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తిడుతున్నారని అన్నారు. నేను కేసీఆర్‌కు మద్దతివ్వడం లేదని, మర్యాదపూర్వక వాతావరణం ఉండాలని తాను కోరుకుంటున్నానని అన్నారు. తెలంగాణ జాగృతి రాజకీయ పార్టీగా ఆవిర్భావానికి మంచి ముహూర్తం కోసం చూస్తున్నామని కవిత వెల్లడించారు. పార్టీ ఏర్పాటు ప్రక్రియ మూడు నెలల్లో పూర్తయ్యే అవకాశం ఉందని అన్నారు.

## తెలంగాణ జనసేన నేతలతో పవన్ కల్యాణ్ భేటీ

అమరావతి: ఈ నెల 11న తెలంగాణలో మున్సిపల్ ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో మంగళగిరిలోని తన క్యాంపు కార్యాలయంలో తెలంగాణ జనసేన నేతలతో పవన్ భేటీ అయ్యారు. తెలంగాణ మున్సిపల్ ఎన్నికల గురించి వారితో చర్చించారు. ఎన్నికల్లో ఎలా ముందుకు వెళ్లాలనే దానిపై దిశా నిర్దేశం చేశారు. ఈ సమావేశంలో పార్టీ ఉపాధ్యక్షుడు బొంగునూరి మహేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి రామ్ తాళ్లూరి, తెలంగాణ ఇంచార్జి శంకర్ గౌడ్, రాజలింగం, సాగర్ (ఆర్కే నాయుడు) తదితర ముఖ్య నేతలు పాల్గొన్నారు. ఎన్నికలకు సమయం దగ్గర పడుతుండటంతో... ఇప్పటికే ఎన్నికల ప్రచారం ఊపందుకుంది. అత్యధిక స్థానాలు గెలుచుకుని సత్తా చాటాలని కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు పట్టుదలగా ఉన్నాయి. పోటీలో బీజేపీ కాస్త వెనుకబడినట్టు కనిపిస్తున్న తరుణంలో తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రాంచందర్ రావు కీలక ప్రకటన చేశారు. తాను, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి పవన్ కల్యాణ్ ను కలిశామని... మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీకి ఆయన పూర్తి మద్దతు తెలిపారని వెల్లడించారు.

### మున్సిపల్ ఎన్నికల్లో ప్రజా సమస్యలనే

## ప్రధాన అజెండాగా మార్చాలి

మొదటి పేజి తరువాయి

ఆయన తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఈ మేరకు పార్టీ శ్రేణులకు, తెలంగాణ ప్రజలకు ఆయన ఒక బహిరంగ లేఖ విడుదల చేశారు. మున్సిపల్ ఎన్నికల సందర్భంగా వార్డుల్లో రోడ్లు, డ్రైనేజీలు, సంక్షేమ పథకాల అమలు వంటి మౌలిక వసతులపై చర్చ జరగాల్సి ఉండగా, సీఎం రేవంత్ తన 'బూతు పురాణం'తో చర్చను నీరుగారుస్తున్నారని కేటీఆర్ ఆరోపించారు. కేసీఆర్‌పై చేస్తున్న దాడిని తెలంగాణ పోరాట చరిత్రపై జరుగుతున్న దాడిగా అభివర్ణించారు. "పద్నాలుగేళ్ల సుదీర్ఘ పోరాటంతో తెలంగాణ స్వప్నాన్ని సాకారం చేసి, రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపించిన శిల్పి కేసీఆర్. ఆయన ఏనాడూ బిరుదుల కోసం పాకులాడలేదు. ప్రజల సంక్షేమమే ఆయనకు అసలైన సత్కారం" అని కేటీఆర్ పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని కేటీఆర్ అన్నారు. ఇచ్చిన ఆరు గ్యారెంటీలలో ఒక్కటి కూడా పూర్తిగా అమలు కాలేదని, ఈ నమ్మకద్రోహంపైనే మన పోరాటం ఉండాలని శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. "ఎరువుల కోసం క్యూలైన్లలో నిలబడిన రైతుల కష్టాలు, రైతు భరోసా అందక వడ్డీ వ్యాపారుల చేతిలో నలిగిపోతున్న అన్నదాతల ఆవేదనపై ప్రభుత్వాన్ని నిలదీయండి. ఫీజు రీయింబర్స్‌మెంట్ అందక విద్యార్థులు, గురుకులాల్లో విషాహారంతో చిన్నారులు పడుతున్న బాధలకు బాధ్యులెవరని గల్లా పట్టి అడగండి" అని కేటీఆర్ పిలుపునిచ్చారు. డీఏలు, పీఆర్సీ ఊసే లేక ఉద్యోగులు, రిటైర్మెంట్ బెనిఫిట్స్ రాక వృద్ధులు పడుతున్న మనోవేదనకు బీఆర్ఎస్ గొంతుకగా నిలవాలని ఆయన సూచించారు. సింగరేణి బొగ్గు స్కామ్, విద్యుత్ కుంభకోణాల వెనుక ఉన్న అసలు దొంగలెవరో ప్రజలకు వివరించాలని కోరారు. తెలంగాణ నీటి వాటాను పక్క రాష్ట్రాలకు ధారాదత్తం చేస్తూ రేవంత్ రెడ్డి ఒక 'కోవర్టు'లా వ్యవహరిస్తూ తెలంగాణకు ద్రోహం చేస్తున్నారని తీవ్ర ఆరోపణలు చేశారు. రేవంత్ రెడ్డి అసమర్థ పాలనపై మున్సిపల్ ఎన్నికల్లో ప్రశ్నలను పిడుగుల్లా కురిపించి, ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాలని కేటీఆర్ తన లేఖలో కోరారు. ఇది తెలంగాణకు పట్టిన గ్రహణ కాలమని, ఈ చీకటిని తరిమికొట్టే బాధ్యత మనందరిపై ఉందని ఆయన పేర్కొన్నారు.

### మనకెందుకులే అనుకోవద్దు...

## ప్రతి భక్తుడిపై ధార్మిక బాధ్యత ఉంటుంది

మొదటి పేజి తరువాయి

భయంతో లేదా సౌలభ్యం కోసం మౌనంగా ఉండే ధోరణిని వీడాలని ఆయన సూచించారు. దేవుడిపై భయం, విశ్వాసంపై గౌరవం ఉన్నప్పటికీ, మన ధర్మాన్ని ఎవరైనా దురుద్దేశంతో అపహాస్యం చేసినప్పుడు కేవలం వ్యక్తిగతంగా బాధపడి, కర్మకు వదిలేసి ముందుకు సాగే అలవాటు మారాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. పవన్ కల్యాణ్ తన అభిప్రాయాలను వివరిస్తూ, "మనం కులం, మతం, ప్రాంతం, భాషల పరంగా విభజనకు గురై ఉండవచ్చు. కానీ మనందరి ధర్మం ఒక్కటే, దేవుళ్లు కూడా అంతే. మన విశ్వాసాలను, ధర్మాన్ని ఉద్దేశపూర్వకంగా అవమానించినప్పుడు మన బాధను తెలియజేయడం మనందరి కర్తవ్యం. ఇలాంటి కీలక సమయాల్లో పాటించే మౌనం సమిష్టి చైతన్యాన్ని బలహీనపరుస్తుంది" అని పేర్కొన్నారు. ప్రతీ ఒక్కరూ కేవలం భక్తులుగా మిగిలిపోకుండా, తమ విశ్వాసాలకు స్పృహతో కూడిన సంరక్షకులుగా కూడా వ్యవహరించాలని ఆయన కోరారు. హిందూ ధర్మాన్ని రక్షించుకోవడమంటే ఇతర మతాలకు వ్యతిరేకంగా ఉండటం కాదని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. తమ సొంత విశ్వాసాలను, సంప్రదాయాలను కాపాడుకోవడం మాత్రమేనని ఆయన వివరించారు. హిందువులు తమ ధార్మిక బాధ్యతను గుర్తించి, సోమరితనం వీడి, తమ విశ్వాసాల పరిరక్షణకు సమిష్టిగా ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ మార్పు ద్వారానే హిందూ ధర్మం యొక్క గౌరవాన్ని కాపాడుకోగలమని ఆయన ట్వీట్ చేశారు.

## తెలంగాణలో పవన్ కల్యాణ్ ఎన్నికల ప్రచారం రద్దు!

హైదరాబాద్: తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో జనసేన అధినేత, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ప్రచారం రద్దయింది. ఇంతకు ముందు వెలువడిన ప్రకారం రేపు, ఎల్లుండి ఆయన ప్రచారం చేయాల్సి ఉంది. తాజాగా ఆయన ఎన్నికల ప్రచారం రద్దయినట్టు జనసేన ప్రకటించింది. ఏపీలో రాజకీయ పరిణామాలు, పవన్ వ్యక్తిగత కారణాల వల్లే ప్రచారం రద్దయినట్టు సమాచారం. మరోవైపు, మంగళగిరిలోని తన క్యాంపు కార్యాలయంలో తెలంగాణ జనసేన నేతలతో ఈ ఉదయం పవన్ భేటీ అయిన సంగతి తెలిసిందే. తెలంగాణ మున్సిపల్ ఎన్నికల గురించి వారితో పవన్ చర్చించారు. ఎన్నికల్లో అనుసరించాల్సి వ్యూహంపై దిశా నిర్దేశం చేశారు. ఈ సమావేశంలో పార్టీ ఉపాధ్యక్షుడు బొంగునూరి మహేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి రామ్ తాళ్లూరి, తెలంగాణ ఇంచార్జి శంకర్ గౌడ్, రాజలింగం, సాగర్ (ఆర్కే నాయుడు) తదితర ముఖ్య నేతలు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి హరీశ్ రావు సవాల్

హైదరాబాద్: సంగారెడ్డి జిల్లాలోని సిగాచీ పరిశ్రమలో జరిగిన ప్రమాదంలో మృతి చెందిన వారి కుటుంబాలకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఒక్క రూపాయి పరిహారం ఇవ్వలేదని బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు మండిపడ్డారు. మృతుల కుటుంబాలకు ఈ ప్రభుత్వం రూ.1 కోటి పరిహారం ఇచ్చినట్లు నిరూపిస్తే తాను ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని సవాల్ చేశారు. బాధిత కుటుంబాలకు సిగాచీ పరిశ్రమ మాత్రమే రూ.25 లక్షల చొప్పున ఇచ్చిందని అన్నారు. సిగాచీ కంపెనీలో 54 మంది ప్రాణాలు కోల్పోతే ప్రభుత్వం పట్టించుకోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు రూ.1 కోటి పరిహారం ఇస్తామని చెప్పి రూపాయి ఇవ్వలేదని విమర్శించారు. హామీల పేరుతో ప్రజలను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని అన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ఒక్క హామీని నెరవేర్చలేదని అన్నారు. మహిళలకు ఉచిత బస్సు అని చెప్పి పురుషుల బస్సు ఛార్జీలను రెండింతలు చేశారని ఆరోపించారు. రెండేళ్ల తర్వాత మళ్లీ కేసీఆర్ ముఖ్యమంత్రి అవుతారని, తాను మంత్రిగా వస్తానని ధీమా వ్యక్తం చేశారు. మున్సిపల్ ఎన్నికల్లో అధికార పార్టీ డబ్బులు పంపిణీ చేస్తే తీసుకోవాలని, ఓటు మాత్రం కారు గుర్తుకు వేయాలని పిలుపునిచ్చారు. రేవంత్ రెడ్డివి వట్టి మాటలేనని అన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ పేదల వ్యతిరేక పార్టీ అని ధ్వజమెత్తారు.

## ప్రధాని ప్రసంగంలో పనికొచ్చే అంశం ఒక్కటీ లేదు

ఢిల్లీ: రాహుల్ గాంధీలో, కాంగ్రెస్ పార్టీలో సిక్కుమతంపై ద్వేషం ఉందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేసిన వ్యాఖ్యలపై ఏఐసీసీ అధ్యక్షుడు, రాజ్యసభలో ప్రతిపక్ష నాయకుడు మల్లికార్జున ఖర్గే తీవ్రంగా స్పందించారు. ప్రధానమంత్రి వ్యాఖ్యలను ఆయన ఖండించారు. ప్రధాని ప్రసంగం ఏమాత్రం ఆమోదయోగ్యం కాదని అన్నారు. గురువారం ప్రధాని మోదీ రాజ్యసభలో చేసిన ప్రసంగంలో పనికొచ్చే అంశం ఒక్కటి కూడా లేదని విమర్శించారు. మోదీ 97 నిమిషాల పాటు ప్రసంగించారని కానీ ఏమాత్రం ఉపయోగం లేని ప్రసంగం అన్నారు. రాష్ట్రపతి ప్రసంగం విషయంలో తాము చేసిన ప్రతిపాదనల్లో ఒక్క దానికి కూడా ఆయన స్పందించలేదని అన్నారు. ఆయన కేవలం 100 సంవత్సరాలు, 75 సంవత్సరాలు, 50 సంవత్సరాలు అంటూ ఏదేదో మాట్లాడారని ఎద్దేవా చేశారు. ఆర్మీ మాజీ చీఫ్ నరవణే రాసిన పుస్తకాన్ని రాహుల్ గాంధీ ప్రస్తావించగానే అధికార పార్టీ ఇబ్బంది పడిందని అన్నారు. సభలో అధికార పక్షం తమకు మాట్లాడటానికి అవకాశం ఇవ్వలేదని అన్నారు. లోక్ సభ, రాజ్యసభ ప్రజాస్వామ్యానికి రెండు స్థంభాలని, ఒక దానిలో ప్రతిపక్షాన్ని అణిచివేసి మరో సభలో మాట్లాడితే ఫలితం లేదని ఖర్గే అన్నారు.

### అబద్ధాన్ని సృష్టించి..

## దానికి రెక్కలు కట్టి మరీ దుష్ప్రచారం చేశారు

విజయవాడ: వరుసగా వైఎస్సార్‌సీపీ శ్రేణులపై టీడీపీ గూండాలు చేస్తున్న దాడులను వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తీవ్రంగా ఖండించారు.అక్కడ(గుంటూరులో) అంబటి రాంబాబు ఇంట్లోకి చొరబడి విధ్వంసం.. ఇక్కడ జోగి రమేష్( విజయవాడ, ఇబ్రహీంపట్నం) ఇంటిపై పెట్రోల్ బాంబులు, యాసిడ్ బాటిళ్లతో దాడులు చేయడం కూటమి ప్రభుత్వం అరాచక పాలనకు నిదర్శనమంటూ మండిపడ్డారు వైఎస్ జగన్. (శుక్రవారం, ఫిబ్రవరి 06) జోగి రమేష్ ఇంట్లో దాడి జరిగిన ప్రాంతాన్ని పరిశీలించిన వైఎస్ జగన్.. ఆపై కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. అనంతరం,వైఎస్ జగన్ మీడియాతో మాట్లాడుతూ.. 'అంబటి రాంబాబు ఇంట్లో కొనసాగించిన జంగిల్ రాజ్ పరంపరను జోగి రమేష్ విషయంలో కూడా కొనసాగించారని ధ్వజమెత్తారు. ' గుంటూరులో అంబటి రాంబాబు అన్న ఇంటిని..ఇక్కడ జోగి రమేష్ ఇంటిని ధ్వంసం చేశారు. అంబటి రాంబాబు ఇంట్లోకి చొరబడ్డారు.. విధ్వంసం సృష్టించారు. అంబటి కుటుంబ సభ్యులపై దుర్భాషలాడారు. పక్కనున్న అంబటి ఆఫీస్‌ను కూడా తగలబెట్టారు. అంబటి ఇంట్లో, ఆఫీస్‌లో జరిగిన జంగిల్ రాజ్‌ను.. జోగి రమేష్ విషయంలో కూడా కొనసాగించారు.

### రెక్కలు కట్టి మరీ దుష్ప్రచారం...

చంద్రబాబు అబద్ధాలను సీబీఐయే తేటతెల్లం చేసింది. తిరుమల లడ్డూలో ఎటువంటి కల్తీ జరగలేదని సీబీఐ స్పష్టం చేసింది. జంతువుల కొవ్వు కానీ, గొడ్డు మాంసం కానీ ఎటువంటి పంది కొవ్వు కలపలేదని సీబీఐ రిపోర్ట్‌లో పేర్కొంది. శ్రీ వెంకటేశ్వరస్వామిని అగౌరపరిచిన, అవమానపరిచిన వ్యక్తి చంద్రబాబు. ఒక అబద్ధాన్ని సృష్టించి.. దానికి రెక్కలు కట్టి మరీ దుష్ప్రచారం చేశారు. లడ్డూలో జంతువుల కొవ్వు అంటూ విష ప్రచారం చేశారు. చంద్రబాబు నిస్సిగ్గుగా అబద్ధాలు ఆడుతున్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉండగా, చంద్రబాబు హయాంలో సేకరించిన నమూలాను కేంద్ర సంస్థలైన ఎన్డీడీబీకి, ఎన్డీఆర్ఐకి పంపింది. ఎలాంటి కల్తీ జరగలేదని చెప్పాయి. సీబీఐ ఇంకొకటి కూడా చెప్పింది. టీటీడీ ఛైర్మన్‌లుగా పని చేసిన తమ నేతలు వైవీ సుబ్బారెడ్డి, భూమన కరుణాకర్‌రెడ్డిలు సమయంలో ఎటువంటి తప్పు జరగలేదని సీబీఐ క్లీన్‌చిట్ కూడా ఇచ్చింది. సీబీఐ ఇచ్చిన చార్జ్‌షీట్‌లో.. పేజ్ నం 62లో వాళ్లు మెన్షన్ చేసింది ఏమిటంటే చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉండగా జూలైలో టీటీడీ వాళ్లు నాలుగు ట్యాంకర్లు రిజెక్ట్ చేశారు. అవే ట్యాంకర్లను దొడ్డిదారిని మళ్లీ టీటీడీకి రప్పించి, వాటినే వాడారని సీబీఐ చెప్పింది. మరి ఇప్పుడు పాపం చేసింది ఎవరు అనేది ప్రశ్నిస్తున్న చంద్రబాబుని. కూటమి నేతల్ని కూడా ప్రశ్నిస్తున్న తప్పు ఎవరు చేశారు? పాపం ఎవరు చేశారు? అని, జంతువుల కొవ్వు ఉందగని, గడ్డు మాంసం ఉందని ఏ ల్యాబ్ రిపోర్ట్‌లు చెప్పాయి. ఎవరూ చెప్పలేదు.

# మన్యంకొండలో కళా సంబరాలు, బ్రహ్మోత్సవాల సందర్భంగా

-ఐదు రోజుల పాటు ఘనంగా సాంస్కృతిక కార్యక్రమాలు

-ఆహ్వానించువారు అధ్యక్షులు మనోహర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి వి.నారాయణ చారి



మహబూబ్‌నగర్, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ, తెలంగాణ రాష్ట్ర సంగీత నాటక అకాడమి సౌజన్యంతో మన్యంకొండ శ్రీ లక్ష్మీవేంకటేశ్వర స్వాముల వారి బ్రహ్మోత్సవాలు- 2026 సందర్భంగా ఫిబ్రవరి 7 నుంచి 11 వరకు ఐదు రోజుల పాటు ఘనంగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించను న్నట్లు నిర్వాహకులు తెలిపారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రానికి సమీపంలోని మన్యంకొండ దేవస్థానం తేరు మైదానంలో ఈ కార్యక్రమాలు జరగనున్నాయి. శ్రీ మిత్ర కళా నాట్య మండలి (రిజిస్ట్రేషన్ నెం.1240), మహబూబ్‌నగర్ ఆధ్వర్యంలో కళాభిమానులైన ప్రజా ప్రతినిధులు,




కళాపోషకులు, మన్యంకొండ దేవస్థానం, తోటి కళాసంస్థల సహకారంతో ఈ సాంస్కృతిక ఉత్సవాలు నిర్వహించనున్నారు. ఫిబ్రవరి 7వ తేదీ సాయంత్రం 7:30 గంటలకు సభా కార్యక్రమంతో వేడుకలు ప్రారంభమవుతాయి. ఈ ప్రారంభ సభకు రాష్ట్ర ప్రొహిబిషన్, ఎక్సైజ్, టూరిజం, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి సభాధ్యక్షత వహించనున్నారు. ఈ ఐదు రోజుల సాంస్కృతిక మహోత్సవంలో పద్యనాటకా లు, ఏకపాత్రాభినయాలు, శ్రీకృష్ణ రాయబారం, రామాంజనేయ యుద్ధం, హరిశ్చంద్ర కాటిసీన్ వంటి పౌరాణిక నాటకాలు, కూచిపూడి, భరతనాట్యం నృత్య ప్రదర్శనలు, భజన సంకీర్తనలు తదితర విభిన్న సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను అలరించనున్నాయి. ఈ సాంస్కృతిక కార్యక్రమాలకు ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై కళాకారులను ప్రోత్సహించాలని శ్రీ మిత్ర కళా నాట్య మండలి అధ్యక్షులు వి.మనోహర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి వి.నారాయణ చారి విజ్ఞప్తి చేశారు. కళా సంప్రదాయాలను కాపాడే దిశగా ఈ కార్యక్రమాలు ఆదర్శంగా నిలుస్తాయని వారు తెలిపారు.

# గీతం స్కాలర్ జి.రాంబాబుకు పీహెచ్.డీ



పఠాన్ చేరు, (లోకల్ గైడ్ ప్రతినిధి): ఫార్మాస్యూటికల్ పరిశోధనను విజయవంతంగా పూర్తిచేసిన హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ ఫార్మసీ పరిశోధక విద్యార్థి రాంబాబు గుగులోతును డాక్టరేట్ వరించింది. 'సంభావ్య క్యాన్సర్ నిరోధక, సూక్ష్మజీవుల నిరోధక కారకాలుగా అజాహెటెరోసైకిల్ కలిగిన ఫార్మకోఫోర్ల రూపకల్పన, సంశ్లేషణ'పై ఆయన అధ్యయనం చేసి, సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న ఫార్మసీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి.శివకుమార్ శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. ఈ అధ్యయనం ట్యూబులిన్ పై కోల్చిసిన్- బైండింగ్ సైట్ ను నిరోధించే నూతన మైక్రోట్యూబ్యూల్- టార్గెటింగ్ ఏజెంట్ల రూపకల్పన, సంశ్లేషణపై దృష్టి పెట్టినట్టు తెలియజేశారు. ఇది ఇప్పటికే ఉన్న క్యాన్సర్ వ్యతిరేక చికిత్సలతో సంబంధం ఉన్న ఔషధ నిరోధకత, విషాన్ని అధిగమించడానికి ఒక ఆశాజనక వ్యూహంగా పేర్కొన్నారు. ఈ అధ్యయనంలో సహజ ఫార్మకోఫోర్లచే ప్రేరణ పొందిన వినూత్నమైన పైరోలిడినిల్ బెంజైలమైన్ ఉత్పన్నాల అభివృద్ధి, జీవసంబంధమైన మూల్యాంకనం ఉంటుందని, ఇవి క్యాన్సర్ వ్యతిరేక సామర్థ్యాన్ని, ఔషధ పనితీరును పెంచే సామర్థ్యాన్ని కలిగి ఉంటాయన్నారు. క్యాన్సర్ చికిత్స కోసం కొత్త సీసం అణువుల ఆవిష్కరణకు ఈ పరిశోధన గణనీయంగా దోహదపడుతుందని భావిస్తున్నట్టు తెలిపారు. డాక్టర్ రాంబాబు సమర్పించిన సిద్ధాంత వ్యాసం పీహెచ్డీ పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం విశ్వవిద్యాలయం, హైదరాబాద్ అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, పలు విభాగాల అధిపతులు, సిబ్బంది పలువురు అభినందించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# సీనియర్ రిపోర్టర్ బట్టు రాజు మాతృమూర్తి అంత్యక్రియలలో

-పాల్గొని..బేరి రామచంద్ర యాదవ్ పాల్గొని



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): సీనియర్ రిపోర్టర్ బట్టు రాజు మాతృమూర్తి గురువారం స్వర్గస్తులైన నేపథ్యంలో నిర్వహించిన అంత్యక్రియలలో బీసీ కులాల ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ పాల్గొని వారి పవిత్రాత్మకు శాంతి చేకూరాలని భగవంతుని వేడుకున్నారు. మాతృమూర్తికి శ్రద్ధాంజలి అర్పిస్తూ, ఈ దుఃఖ సమయంలో వారి కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో బీసీ కులాల ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఆర్గనైజేషన్ సెక్రటరీ సిరిపురం హరికృష్ణ చారి, ప్రజా ప్రతినిధులు, పాత్రికేయ సోదరులు, బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొని మాతృమూర్తికి నివాళులు అర్పించారు. మాతృమూర్తి మరణం పట్ల తీవ్ర సంతాపం వ్యక్తం చేసిన నేతలు, బట్టు రాజు కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

# కత్తెర గుర్తుపై ఓటు వేసి మోడంపల్లి రాజు రామయ్యను భారీ మెజారిటీతో గెలిపించాలి

-ఫిబ్రవరి 11న కత్తెర గుర్తుపై ఓటు వేసి అభివృద్ధికి బాట వేయాలి

-ప్రజల ఆశీర్వాదంతో విజయం దిశగా మోడంపల్లి రాజు రామయ్య

-చేవెళ్ళ మున్సిపల్ 5 వార్డు కౌన్సిలర్ ఎన్నికలలో ఇంటింటి ప్రచారం



రంగారెడ్డి, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): చేవెళ్ల పురపాలక సంఘం కందవాడ 5వ వార్డు మున్సిపల్ కౌన్సిలర్ అభ్యర్థిగా మోడంపల్లి రాజు రామయ్య ప్రజల ముందుకు వచ్చారని, వార్డు సమగ్ర అభివృద్ధి కోసం కత్తెర గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని నేతలు ప్రజలను కోరారు. రాష్ట్ర అధ్యక్షులు ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న, వర్కింగ్ ప్రెసిడెంట్ సుధగాని హరిశంకర్ గౌడ్, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బండారి రమేష్ యాదవ్ ఆదేశాలతో రాష్ట్ర నాయకులు పటేల్ కృష్ణ, అడ్వకేట్ అశోక్, జనార్ధన్ ముదిరాజ్, కె.శంకర్ షాబాద్ ఆధ్వర్యంలో చేవెళ్ల ఐదవా వార్డులో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా 2026 ఫిబ్రవరి 11 న జరగనున్న మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఉదయం 7:00 గంటల నుండి సాయంత్రం 5:00 గంటల వరకు పోలింగ్ నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. ప్రతి ఓటరు తమ ఓటు హక్కును వినియోగించు కుని అభివృద్ధికి బాట వేయాలని విజ్ఞప్తి చేశారు. రాజ్యాంగబద్ధంగా, పారదర్శ కంగా పనిచేస్తూ 5వ వార్డును మౌలిక సదుపాయాలతో అభివృద్ధి చేయడమే మోడంపల్లి రాజు రామయ్య లక్ష్యమని పేర్కొన్నారు. డ్రైనేజీ, తాగునీరు, రోడ్లు, పారిశుధ్యం, సంక్షేమ పథకాలు ప్రజలకు అందేలా కృషి చేస్తారని తెలిపారు. ఈ మేరకు ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ, ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకొని పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ప్రజల మద్దతుతో కత్తెర గుర్తుపై ఓటు వేసి మోడంపల్లి రాజు రామయ్యను గెలిపించాలని నాయకులు కోరారు. ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న రాష్ట్ర నాయకురాలు లలితా రాణి, రంగారెడ్డి జిల్లా మహిళా అధ్యక్షురాలు బండారి విజయలక్ష్మి, రంగారెడ్డి జిల్లా మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్ వాసుకి, మీడియా ఇన్చార్జి ప్రశాంత్ నేత, కార్యవర్గ సభ్యురాలు పద్మ, శ్రీకాంత్, శ్రీనివాస్, శ్రీకాంత నేత, తదితరులు పాల్గొన్నారు.

# తారానగర్‌లో సీసీ రోడ్డు పనులు అతివేగంగా ప్రారంభం

-జిహెచ్ఎంసి కాంట్రాక్టర్ వెంకటేష్‌పై కాలనీవాసుల హర్షం



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): చందనగర్ డివిజన్ లోని తారానగర్ లో కాలనీలో సీసీ రోడ్డు నిర్మాణ పనులు అతివేగంగా కొనసాగుతున్నాయి. స్థానిక ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ, కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి ప్రత్యేక చొరవతో మంజూరైన ఈ రోడ్డు పనులను జిహెచ్ఎంసి కాంట్రాక్టర్ వెంకటేష్ నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ వేగంగా పూర్తి చేస్తుండటంతో కాలనీవాసులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఇంతకాలంగా రోడ్ల దుస్థితి కారణంగా వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనగా, ప్రస్తుతం జరుగుతున్న సీసీ రోడ్డు పనుల వల్ల ఆ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభించనుందని స్థానికులు తెలిపారు. ముఖ్యంగా వర్షాకాలంలో నీరు నిలిచే సమస్య పూర్తిగా తొలగిపోతుందనే ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రజలకు ఇబ్బంది కలగకుండా ముందస్తు ప్రణాళికతో పనులు నిర్వహిస్తున్న కాంట్రాక్టర్ వెంకటేష్‌ను, అధికారులను కాలనీవాసులు అభినందించారు. అలాగే అభివృద్ధి పనులకు నిరంతర సహకారం అందిస్తున్న ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ, కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డికి కాలనీవాసులు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. సీసీ రోడ్డు పనులు పూర్తయితే కాలనీ రూపురేఖలు మారడమే కాకుండా, అభివృద్ధి మరింత వేగంగా సాగుతుందని, ఆస్తుల విలువలు కూడా పెరుగుతాయని స్థానికులు అభిప్రాయం వ్యక్తం చేశారు. తారానగర్‌లో జరుగుతున్న ఈ అభివృద్ధి పనులు ఇతర కాలనీలకు ఆదర్శంగా నిలుస్తాయని వారు పేర్కొన్నారు.

# హరీష్ రావు సమక్షంలో బీఆర్ఎస్‌లో భారీ చేరికలు

-అమీన్పూర్ మాజీ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి సహా 500 మంది కార్యకర్తల చేరిక



పఠాన్ చేరు, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): అమీన్పూర్ మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు గారి సమక్షంలో అమీన్పూర్ ప్రాంతానికి చెందిన పలువురు కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) పార్టీలో చేరారు. ఈ సందర్భంగా అమీన్పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండు ప్రతి రంగారెడ్డి, జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ప్రభాకర్, మాజీ ఎంపీపీలు దేవానందం, యాదగిరి యాదవ్, వెంకట్ రెడ్డి, దశరథ్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, అమీన్పూర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నరసింహ గౌడ్‌లతో పాటు సుమారు 500 మంది కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన నాయకులకు మాజీ మంత్రి హరీష్ రావు పార్టీ కండువా కప్పి సాదరంగా స్వాగతం పలికారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు (కేసీఆర్) నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి సాధించిందని, అదే విశ్వాసంతో ప్రజలు మరోసారి బీఆర్ఎస్ వైపే నిలుస్తున్నారని ఆయన పేర్కొన్నారు. పఠాన్ చేరు నియోజకవర్గ పరిధిలోని ఐదు మున్సిపాలిటీలలో రాబోయే ఎన్నికలలో బీఆర్ఎస్ క్లీన్ స్వీప్ చేస్తుందని హరీష్ రావు ఆశాభావం వ్యక్తం చేశారు. పార్టీలో చేరిన నాయకులు, కార్యకర్తలు క్షేత్రస్థాయిలో బీఆర్ఎస్ బలోపేతానికి కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

# ధన బలంతో వచ్చే వారికి ఓటుతో సమాధానం ఇవ్వండి.

సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి.

మిర్యాలగూడ ఫిబ్రవరి 6 (లోకల్ గైడ్ తెలంగాణ) ఫిబ్రవరి 11వ తేదీన మిర్యాలగూడ మున్సిపాలిటీకి జరుగుతున్న ఎన్నికల్లో ధన బలంతో వచ్చేవారికి ఓటుతో సమాధానం ఇవ్వాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి రంగారెడ్డి కోరారు. శుక్రవారంనాడు స్థానిక 41వ క్యాంప్ వార్డ్ నందు ఎన్నికల ప్రచారం నిర్వహించారు ఈ ప్రచారంలో బీఆర్ఎస్ నాయకులు సిద్ధార్థ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ఎన్నికల్లో ప్రజలకు మాట ఇచ్చి తప్పిన అధికార పార్టీకి చెందిన వారికి ఓటుతో బుద్ధి చెప్పాలని వారు కోరారు. స్థానిక క్యాంపులో నివసిస్తున్న నాటి నాగార్జునసాగర్ ప్రాజెక్టు నిర్మాణంలో పనిచేసిన వారికి ఇవ్వాలని గత ప్రభుత్వంతో మాట్లాడి ఇప్పించామని వారు గుర్తు చేశారు. అధికార పార్టీ వ్యక్తులు ధనాన్ని సూపి ఓట్లు పొందాలని చూస్తున్నారని వారి ప్రలోభాలకు క్యాంపు లోని ప్రజలు లొంగరని ఆయన తెలిపారు. అధికారులను కాంగ్రెస్ పార్టీ ఇప్పటివరకు పేద ప్రజలకు ఇల్లు ఇవ్వలేదని షాదీ ముబారక్ ఎవరికి అందలేదని అలాగే గత ఎన్నికల్లో వాగ్దానం చేసిన విధంగా తులం బంగారం ఎవరికి ఇవ్వలేదని విమర్శించారు. కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలోనున్న కాంగ్రెస్ పార్టీ పెట్టుబడిదారులకు స్థలం కొడుతున్నాయని వారి విమర్శించారు. ఎన్నికల కార్యాలయం ప్రారంభించిన అనంతరం క్యాంపులో ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు రామ్మూర్తి దేశి రామ్ సోమయ్య నజీర్ రాజరత్నం రాధా లతోపాటు బీఆర్ఎస్ నాయకులు శివ రవీందర్ చంటి క్రాంతి లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

# పాపిరెడ్డినగర్‌లో నాణ్యత లేని సిమెంట్ రోడ్లపై విచారణ చేపట్టాలి

-పాపిరెడ్డి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు బద్దం కొండల్ రెడ్డి డిమాండ్




శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని పాపిరెడ్డి నగర్ కాలనీలో ఇటీవల నిర్మించిన సిమెంట్ రోడ్లు నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా లేకుండా చేపట్టారని పాపిరెడ్డి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ (రిజి.నెం.5470/1996) అధ్యక్షులు బద్ధం కొండల్ రెడ్డి ఆరోపించారు. ఈ మేరకు వారు పశ్చిమ జోన్ శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్‌కు వినతిపత్రం సమర్పించారు. పాపిరెడ్డినగర్ కాలనీలో 2025 ఆగస్టు 11 నాడు శేరిలింగంపల్లి ఎమ్మెల్యే, పిఏసి చైర్మన్ ఆరికపూడి గాంధీ, కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ల చేతుల మీదుగా సుమారు రూ.1.40 కోట్ల వ్యయంతో సి.సి.రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన జరిగిందని తెలిపారు. అయితే మహాత్మాగాంధీ విగ్రహం నుంచి బీరప్ప గుడి వరకు, ఇతర ప్రాంతాలలో నిర్మించిన సిమెంట్ రోడ్లు సరైన నాణ్యతతో నిర్మించలేదని ఆరోపించారు. పాత సిమెంట్ రోడ్లపైనే మధ్య భాగంలో కేవలం 3, 4 ఇంచుల మందంతో, ఇరువైపులా 6, 7 ఇంచుల మందంతో రోడ్లు వేశారని పేర్కొన్నారు. అంతే కాకుండా రోడ్లకు అవసరమైన వాటర్ క్యూరింగ్ సక్రమంగా చేయలేదని తెలిపారు. మూడు నెలల పాటు రోడ్లను త్రవ్వి ఉంచడంతో కాలనీ వాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని, వాహనాల రాకపోకలు పూర్తిగా అస్తవ్యస్తమయ్యాయని వాపోయారు. అదేవిధంగా రోడ్డు పక్కన ఉన్న సుమారు 40 నుంచి 50 బోర్ పైపులు తొలగించబడిన విషయాన్ని గుర్తుచేస్తూ, వాటిని తీసుకున్న కాంట్రాక్టర్‌ను గుర్తించి జోనల్ కార్యాలయంలో జమ చేయించాలని కోరారు. కావున పాపిరెడ్డినగర్‌లో నిర్మించిన సిమెంట్ రోడ్ల పనులపై సమగ్ర విచారణ జరిపిన అనంతరమే కాంట్రాక్టర్‌కు బిల్లులు చెల్లించాలని పాపిరెడ్డి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు బద్ధం కొండల్ రెడ్డి డిమాండ్ చేస్తున్నారు.

# మున్సిపల్ ఎన్నికల్లో బీసీల ఓట్లు బీసీలకే వేసుకోవాలని. పట్టణంలోని అమరవీరుల స్తూపం వద్ద సంతకాల సేకరణ.

బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ లింగం గౌడ్.




మిర్యాలగూడ ఫిబ్రవరి 6 (లోకల్ గైడ్ తెలంగాణ) ఫిబ్రవరి 11న జరిగే మున్సిపల్ ఎన్నికల్లో పార్టీలకు అతీతంగా బీసీలంతా ఏకమై బీసీల ఓట్లు బీసీలే వేసుకోవాలని బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగం గౌడ్ పిలుపునిచ్చారు.జనరల్ స్థానాల్లో పోటీ చేస్తున్న దగ్గర బీసీల ఓట్లు బీసీలకే వేసుకోవాలని సంతకాల సేకరణ కార్యక్రమాన్ని స్థానిక అమరవీరుల స్థూపం వద్ద జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొని సంతకాల సేకరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు.అనంతరం లింగంగౌడ్ మాట్లాడుతూ జనరల్ స్థానాలంటే కేవలం అవేవో అగ్రకులాలకు రిజర్వేషన్లు అన్నట్టు ఫీల్ అవుతున్నారని జనరల్ స్థానాలు వారికి అగ్రిమెంటు అన్నట్టు అన్ని పార్టీలు కూడా ఆ విధంగానే ఆలోచిస్తున్నాయని బీసీలంతా ఐక్యమై మన యొక్క ఐక్యమత్యాన్ని చాటి జనరల్ స్థానాల్లో కూడా బీసీలు పెద్ద ఎత్తున విజయం సాధించి బీసీల ఆత్మగౌరవాన్ని నిలబెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో బంటు వెంకటేశ్వర్లు,ఎర్రబెల్లి దుర్గయ్య,గుండెబోయిన నాగేశ్వరరావు యాదవ్, బంటు కవిత,ఎస్పీ నాయుడు, చిత్రం ఉమ, గిరిజన సమాఖ్య జిల్లా కార్యదర్శి ధీరావత్ లింగనాయక్,విజయలక్ష్మి, శ్రీలత,పార్వతి,లవన్ కుమార్, వెంకటేష్,సందీప్, ఉష,రేణుక, గాయత్రి,మౌనిక, ప్రభంజన్,సందీప్,వసంత రాజు,కుమారి,శిల్ప, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ గెలిస్తేనే అభివృద్ధి సాధ్యం.

అవకాశం ఇచ్చి ఆదరించండి.

- 26 వార్డ్ కౌన్సిలర్ అభ్యర్థి వైశాలి, రాజు గౌడ్.



లోకల్ గైడ్/తాండూర్ :రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలిస్తేనే పట్టణ అభివృద్ధి సాధ్యపడుతుందని 26వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి ఎన్. వైశాలి, రాజు గౌడ్ పేర్కొన్నారు. శుక్రవారం వార్డు ప్రజలతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మీ అమూల్యమైన ఓటు ద్వారా నన్ను ఆదరించండి. ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి సహకారంతో వార్డు అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. ముఖ్యంగా తాండూరు అభివృద్ధి చెందాలంటే అధికార పార్టీకి ఓటు వేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# కే.యులో నెడు మెగా జాబ్ మేళా పోస్టర్ ఆవిష్కరించిన కేయూ విసి ఆచార్య ప్రతాపరెడ్డి



హనుమకొండ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి(లోకల్ గైడ్ న్యూస్):కాకతీయ విశ్వవిద్యాలయ ప్లేస్‌మెంట్ సెల్, హైదరాబాద్ మేజిక్ బస్ ఫౌండేషన్ సంయుక్తంగా హైదరాబాద్ లో "సి.ఐ.ఎస్ టెక్నాలజీ ప్రైవేటు మిటెడ్ " ఆధ్వర్యంలో ఫిబ్రవరి 7వ తేదీ (శనివారం) నేటి ఉదయం 10:30 నుండి సాయంత్రం 4:30 వరకు మెగా జాబ్ మేళా కేయూ ఆడిటోరియంలో నిర్వహిస్తున్నట్టు విశ్వవిద్యాలయ ప్లేస్‌మెంట్ సెల్ సంచాలకులు డాక్టర్ చిర్రా రాజు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్ ను వైస్ చాన్సలర్ ఆచార్య కె. ప్రతాప్ రెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం చేతుల మీదుగా ఆవిష్కరించారు. జాబ్ మేళా 2023, 2024, 2025 మరియు 2026 సంవత్సరాలలో పాస్ అవుట్ విద్యార్థులందరికీ అవకాశం ఉంటుంది అని, ఎంపిక అయిన అభ్యర్థులు హైదరాబాద్ కేంద్రంలో పనిచేయాల్సి ఉంటుంది.మొత్తం 400 మంది అభ్యర్థులను ఎంపిక చేసుకునే విధంగా ఈ మెగా జాబ్ మేళా నిర్వహించబడుతుంది. ఎంపికైన వారికి వెంటనే నియామక పత్రం ఇవ్వబడనుంది. డాక్టర్ చిర్రా రాజు తెలిపారు, "2023, 2024, 2025, 2026 సీటు పాస్ అవుట్ విద్యార్థులు ఈ అవకాశాన్ని విద్యార్థులు వినియోగించుకోవాలి." ఈ పోస్టర్ విడుదల కార్యక్రమంలో ఆచార్య బి. సురేష్ లాల్, ఆచార్య రాజేంద్ర కట్ల, ఆచార్య ఎస్. నరసింహ చారి, ఆచార్య మామిడల ఇస్తారి, ఆచార్య వై. వెంకయ్య, ఇంజనీరింగ్ కళాశాల ప్లేస్‌మెంట్ ఆఫీసర్లు డాక్టర్ సంతోష్, బొల్లం కిరణ్, మేజిక్ బస్ ఫౌండేషన్ బాధ్యులు రాకేష్ ల్యాదేల్ల, నందేశ్వర్ పాల్గొన్నారు.

# కాంగ్రెస్ గెలిస్తేనే అభివృద్ధి సాధ్యం.

- అవకాశం ఇచ్చి ఆదరించండి.

- 26 వార్డ్ కౌన్సిలర్ అభ్యర్థి వైశాలి, రాజు గౌడ్.



లోకల్ గైడ్/తాండూర్ రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలిస్తేనే పట్టణ అభివృద్ధి సాధ్యపడుతుందని 26వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి ఎన్. వైశాలి, రాజు గౌడ్ పేర్కొన్నారు. శు క్రవారం వార్డు ప్రజలతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మీ అమూల్యమైన ఓటు ద్వారా నన్ను ఆదరించండి. ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి సహకారంతో వార్డు అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. ముఖ్యంగా తాండూరు అభివృద్ధి చెందాలంటే అధికార పార్టీకి ఓటు వేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా శ్రీ అలవేలుమంగ సమేత వేంకటేశ్వరస్వామి కళ్యాణ మహోత్సవం

కేశంపేట శ్రీ దవళగిరి వేంకటేశ్వర స్వామి ఆశీస్సులు మనందరిపై ఉండాలి

తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి కేశంపేట మండలం మాజీ జడ్పీటీసి



లోకల్ గైడ్ షాద్ నగర్ కేశంపేట మండల కేంద్రంలోని శ్రీ దవలగిరి వేంకటేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో అంగరంగ వైభవంగా శ్రీ అలవేలు మంగ సమేత వేంకటేశ్వరస్వామి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న కేశంపేట మాజీ జెడ్పిటిసి శ్రీమతి తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి దంపతులు. ఈ సందర్భంగా కేశంపేట సర్పంచ్ బొజ్జం సంతోష శ్రీశైలం, మాజీ సర్పంచ్ వెంకటరెడ్డి, పవన్ కుమార్ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు విశాల దంపతులను స్వామి వారి ఆశీర్వచనాలు మరియు శాలువాతో సత్కరించారు. పెద్ద ఎత్తున గ్రామస్తులు, భక్తులు ఈ కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు

# కౌంటింగ్ సిబ్బంది కేటాయింపు పూర్తి

- జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్.



గద్వాల, లోకల్ గైడ్ :మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్ కోసం మొదటి ర్యాండమైజేషన్ ద్వారా కౌంటింగ్ సిబ్బందిని కేటాయింపును పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ తెలిపారు. శుక్రవారం ఐడీఓసీ కలెక్టర్ ఛాంబర్ నందు మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్ సిబ్బందికి మొదటి ర్యాండమైజేషన్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని గద్వాల్, అలంపూర్, అయిజ,వడ్డేపల్లి మున్సిపాలిటీలలో మొత్తం 76 కౌంటింగ్ టేబుళ్లను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కౌంటింగ్ కేంద్రాలలో విధులు నిర్వర్తించేందుకు 76 మంది సూపర్వైజర్లు,152 మంది కౌంటింగ్ అసిస్టెంట్లు కలిపి మొత్తం 228 మంది సిబ్బందిని మొదటి ర్యాండమైజేషన్ ద్వారా ఎంపిక చేసినట్లు పేర్కొన్నారు. కౌంటింగ్ విధుల కోసం అవసరమైన సిబ్బందిని కేటాయించడంతో పాటు అదనంగా 20 శాతం సిబ్బందిని రిజర్వుగా ఉంచినట్లు పేర్కొన్నారు. కౌంటింగ్ అధికారుల కేటాయింపులో పూర్తి పారదర్శకతను పాటిస్తూ, ఎన్ఐసీ సాఫ్ట్‌వేర్ ద్వారా ఆన్‌లైన్‌లో ర్యాండమైజేషన్ ప్రక్రియను నిర్వహించినట్లు తెలిపారు. జిల్లాలో మున్సిపల్ ఎన్నికలను నిష్పక్షపాతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేపడుతున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు,డిప్యూటీ సీఈఓ నాగేంద్రం,ఎన్నికల సిబ్బంది రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# వద్దిపేట పూసుగుప్ప గ్రామాల మధ్యలో నూతన బ్రిడ్జి నిర్మాణ పనులను పరిశీలించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు

దుమ్ముగూడెం పోలీస్ స్టేషన్ సందర్శించిన ఎస్ పీ



భద్రాద్రి జిల్లా, చర్ల/దుమ్ముగూడెం : లోకల్ గైడ్ :చర్ల మండలంలోని ఏజెన్సీ ప్రాంత వాసులకు మెరుగైన రవాణా సౌకర్యాలను అందించేందుకు వద్దిపేట, పూసుగుప్ప గ్రామాల మధ్యలో రూ 4 కోట్ల 50 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మితమవుతున్న బ్రిడ్జి పనులను శుక్రవారం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు పరిశీలించారు. బ్రిడ్జి నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తిచేయాలని అక్కడ ఉన్న అధికారులకు సూచించారు.



## దుమ్ముగూడెం పోలీస్ స్టేషన్ సందర్శించిన ఎస్ పీ జిల్లా ఎస్పీ రోహిత్

రాజు శుక్రవారం దుమ్ముగూడెం పోలీస్ స్టేషన్ ను సందర్శించి అక్కడ విధులలో ఉన్న పోలీస్ అధికారులు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. రోడ్డు ప్రమాదాల బారిన పడకుండా,సైబర్ నేరాల పట్ల ప్రజలకు నిరంతరం అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిసరాలను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. పోలీస్ స్టేషన్లో పనిచేస్తున్న సిబ్బంది సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్, ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, ఎస్సై గణేష్, సిబ్బంది పాల్గొన్నారు.

## శ్వేత పాండురంగా రెడ్డి గెలుపు కోసం కాంగ్రెస్ నాయకుల విస్తృత ప్రచారం



శంకర్ పల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): శంకర్‌పల్లి మునిసిపాలిటీ పరిధిలోని వార్డు నెంబర్ 14లో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి శ్వేత పాండురంగా రెడ్డి గెలుపు కోసం కాంగ్రెస్ పార్టీ నాయకులు విస్తృత ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచార కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా డీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ పర్స శ్యామ్ రావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు నరేందర్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, నవారి భుజంగ రెడ్డి, రెడ్డి రాంచందర్ రెడ్డి తదితరులు పాల్గొని వార్డు పరిధిలో ఇంటింటా తిరుగుతూ ప్రజలను కలిశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజా సంక్షేమ పథకాల వివరాలను ప్రజలకు వివరిస్తూ, రానున్న మునిసిపల్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలపాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తోందని, ప్రతి వర్గానికి న్యాయం చేసే విధంగా పాలన సాగిస్తున్నదని నాయకులు ఈ సందర్భంగా తెలిపారు. వార్డు అభివృద్ధి, మౌలిక సదుపాయా ల కల్పనలో శ్వేత పాండురంగా రెడ్డి కీలక పాత్ర పోషిస్తారని వారు విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ ప్రచార కార్యక్రమంలో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని కాంగ్రెస్ పార్టీకి మద్దతుగా నిలిచారు. కాంగ్రెస్ పార్టీ విజయం సాధించి శ్వేత పాండురంగా రెడ్డి గెలుపు ఖాయమని నాయకులు ధీమా వ్యక్తం చేశారు.

## కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా జహీరాబాద్‌లో విస్తృత ఎన్నికల ప్రచారం



జహీరాబాద్, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): జహీరాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని వార్డు నెంబర్-3లో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి శ్రీధర్ రెడ్డి గెలుపు కోసం విస్తృత ఎన్నికల ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా డీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ పర్స శ్యామ్ రావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జహీరాబాద్ పార్లమెంట్ ఇన్‌చార్జి శుక్లవర్ధన్ రెడ్డి, సీనియర్ నాయకులు నరేందర్ రెడ్డి, అభ్యర్థి శ్రీధర్ రెడ్డి, నవారి భుజంగ రెడ్డి, రెడ్డి రాంచందర్ రెడ్డి తదితర నాయకులు పాల్గొని ఇంటింటా తిరుగుతూ ప్రజలను కలుసుకున్నారు. ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజా సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపర్చే దిశగా కాంగ్రెస్ పార్టీ పనిచేస్తోందని పేర్కొంటూ, రానున్న ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలపాలని నాయకులు కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని కాంగ్రెస్ పార్టీ గెలుపుకు తమ మద్దతు ప్రకటించారు. ప్రజల నుంచి లభిస్తున్న విశేష స్పందనతో వార్డు నెంబర్-3లో కాంగ్రెస్ పార్టీ విజయం ఖాయమని నాయకులు ధీమా వ్యక్తం చేశారు.

## శ్రీ జమ్ములమ్మ వారికి వెండి కిరీటము బహూకరణ



గద్వాల, లోకల్ గైడ్:జిల్లా కేంద్రంలోని జమ్మిచేడు సమీపంలో స్వయంభూగా వెలసినశ్రీ జమ్ములమ్మ పరశురామ స్వామి ఆలయానికి దాతలు వెండి కిరీటాన్ని అందజేశారు. గద్వాల పట్టణానికి చెందిన నర్మదా రాజశేఖర్ రెడ్డి సుమారు 700 గ్రాముల బరువు గల మిశ్రమ వెండి కిరీ టాన్ని శుక్రవారం శ్రీ జమ్ములమ్మ అమ్మవారికి సమర్పించారు. ఈ సందర్భంగా ఆలయ ఈఓ ఆర్. పురేందర్ కుమార్ దాతలు అమ్మవారికి ఇచ్చిన వెండి కిరీటాన్ని తీసుకున్నారు. అనంతరం నర్మదా రాజశేఖర్ రెడ్డి దంపతులు అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. వారికి ఎల్లప్పుడూ శ్రీ జమ్ములమ్మ అమ్మవారి ఆశీస్సులు ఉండాలని ఆలయ ఈఓ కోరారు.

## వీల్ చైర్ ద్వారా అమ్మవారి దర్శనం సులువు



గద్వాల, లోకల్ గైడ్ :నడిగడ్డ భక్తుల ఇలవేల్పు కోరిన కోర్కెలు తీర్చే కొంగుబంగారం జమ్మిచేడు శ్రీ జమ్ములమ్మ పరశురామ స్వామిని దర్శించుకునేందుకు శుక్రవారం భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. దేవాలయంలో వయో వృద్ధులు, దివ్యాంగుల కొరకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వీలు చైర్ లో వారిని కూర్చోబెట్టి అమ్మవారి దర్శనానికి తీసుకెళ్లి దేవాలయ సిబ్బంది సేవలందిస్తున్నారు. మల్లకల్ మండలం మల్లెం దొడ్డి గ్రామానికి చెందిన ఈజీకే తిరుమల రావు ను వీల్ చైర్ లో తీసుకెళ్లే అమ్మవారి దర్శనం చేయించారు. దేవాలయ ఈవో పురందర కుమార్ భక్తులకు అందుబాటులో ఉండి సేవలందించారు. కర్ణాటక, మహారాష్ట్ర, తెలంగాణ, ఆంధ్ర తదితర ప్రాంతాల అమ్మవారి భక్తులు తండోపతండాలుగా వచ్చి మొక్కులు సమర్పించారు.

## 21వ వార్డులో నువ్వా నేనా



గద్వాల, లోకల్ గైడ్:గద్వాల పట్టణ మున్సిపాలిటీ జరుగుతున్న ఎన్నికలలో 21వ వార్డులో బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు ప్రచారంలో నువ్వా నేనా అనే రీతిలో తలపడ్డాయి. బిఆర్ఎస్ పార్టీ తరపున మున్సిపల్ మాజీ కౌన్సిలర్, ప్రస్తుత అభ్యర్థి పులిపాటి వెంకటేష్ పోటీలో నిలబడి ఇంటింటి ప్రచారం చేస్తూ ముందుకు సాగుతున్నారు. గతంలో తాను కౌన్సిలర్ గా ఉండి అభివృద్ధి చేశానని, ఇంకా సమస్యలు ఉన్నాయని, వాటి పరిష్కారానికి కారు గుర్తుకు ఓటు వేసి నన్ను గెలిపిస్తే పరిష్కారం చేస్తానని తెలిపారు. దింతో వార్డులో కారు జోరందుకున్నట్లు తెలుస్తోంది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీ జమ్ములమ్మ దేవాలాయ తలుపులకు వెండి తొడుగులు



గద్వాల, లోకల్ గైడ్ :జమ్మిచేడు శ్రీ జమ్ములమ్మ పరశురామ స్వామి దేవాలయాలకు దాతల సహకారంతో తలుపులకు వెండి, ఇత్తడి తో తయారు చేసిన తొడుగులను అలంకరించినట్లు దేవాలయం కార్యనిర్వాణాధికారి పురందర్ కుమార్ తెలిపారు. శ్రీ జమ్ములమ్మ గర్భగుడి తలుపులకు వెండితో తయారుచేసిన తొడుగు, అమ్మవారి అంతరాలయం, శ్రీ పరుశురామ స్వామి దేవాలయ తలుపులకు ఇత్తడితో తయారుచేసిన తొడుగులను అమర్చినట్లు ఆయన తెలిపారు. వెండి, ఇత్తడి తలుపులతో శ్రీ జమ్ములమ్మ పరశురామ స్వామి భక్తులను ఎంతగానో ఆకట్టుకుంటున్నవని చెప్పారు. వెండి తొడుగు తలుపులతో అమ్మవారి గర్భాలయం మరింత వెలిగిపోతుండంతో భక్తులు సంతోషం వ్యక్తం చేశారు.

## ప్రగతి కోసం బిజెపి కి పట్టం కట్టండి
## బిజెపి రాష్ట్ర సీనియర్ నేత నాగురావు నామాజీ



నారాయణపేట ఫిబ్రవరి 6 లోకల్ గైడ్ :ప్రగతి కోసం నారాయణపేట మున్సిపాలిటీలో బీజేపీకి పట్టం కట్టాలని బీజేపీ రాష్ట్ర సీనియర్ నేత రాష్ట్ర క్రమ శిక్షణ సంఘం సభ్యులు నాగురావు నామాజీ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.పూటకో పార్టీ మారే వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని వారి మాటలు నమ్మొద్దని అన్నారు. హామీలు ఎగ్గొట్టి మాట తప్పిన కాంగ్రెస్ కు బుద్ధి చెప్పాలని కోరారు.శుక్రవారం నారాయణపేట మున్సిపా లిటీలోనీ 8,10,19 వార్డులలో అభ్యర్థులు విజయలక్ష్మి,సిద్ది విశాలా క్షి ,బి.నాగమ్మ లను గెలిపిం చాలని కోరుతూ విస్తృతంగా ఇంటింటి ప్రచారం నిర్వహిం చారు.ఈ సందర్భంగా ఆయ న మాట్లాడుతూ మున్సిపా లిటీ ఎన్నికల్లో గెలుపొందా లని కాంగ్రెస్ నాయకులు మితిమీ రిన హామీలు ఇస్తు న్నారని వారి మాయ మాట లు నమ్మొద్దని కోరారు. కాంగ్రె స్ అధికా రంలో కి వచ్చి రెండున్నరేళ్లు కావచ్చిన మున్సిపాలిటీల అభివృద్ధికి నయా పైసా నిధులు కేటా యించలేదని విమర్శించా రు.కానీ ఎన్నికలు రావడం తోమంత్రులు,ఎమ్మెల్యేలు ,నాయకులు వందల కోట్ల నిధు లతో పట్టణాల అభివృద్ధి చేస్తామని జూటా మాటలు మాట్లాడు తున్నా రని అన్నా రు.చిత్త శుద్ధి ఉంటే ఈ రెండు న్నర ఏళ్లలో నారా యణపేట పట్టణంలో ఒక్క అభివృద్ధి పని చేయలేదని చేస్తే చూపిం చాలని సవాల్ చేశారు. కాంగ్రె స్ నాయకులు చేసిన ప్రగతి ఏమిటంటే పట్టణం లోని 65 వేల మందికి జిల్లా ఆస్పత్రిని 12 కిలో మీటర్ల దూరం తర లించి వైద్యం దూరం చేయడ మేనని ధ్వజ మెత్తారు. పట్ట ణంలో జరిగిన అభివృద్ధి కేవలం కేంద్రం నిధులతోనేనని అన్నా రు.ప్రజలను పట్టించు కొని పూటకో పార్టీ మారే వ్య క్తు లకు బుద్ధి చెప్పాలని కోరా రు.మున్సిపల్ ఎన్నికల్లో బీజే పీని గెలిపిస్తే ప్రజలకు ఎల్ల ప్పుడూ అందుబాటులో ఉండి మరింత అభివృద్ధి కి ఆస్కారం ఉంటుందని బిజెపి అభ్యర్థులను ఆదరించాలని గెలిపించాలని కోరారు.

## కాంగ్రెస్ ను గెలిపిస్తే వార్డు కోటి నిధులు
## డిసిసి మాజీ అధ్యక్షుడు శివకుమార్ రెడ్డి



నారాయణపేట ఫిబ్రవరి 6లోకల్ గైడ్ :నారాయణపేట మున్సిపాలిటీలో కాంగ్రెస్ ను గెలిపిస్తే ఒక్కో వార్డుకు కోటి నిధులు మంజూరు చేసి అభివృద్ధి చేస్తానని డిసిసి మాజీ అధ్యక్షుడు శివకుమార్ రెడ్డి హామీఇచ్చారు.శుక్రవారం ఆయన 18 వార్డు కాంగ్రెస్ అభ్యర్థి రవికుమార్ యాదవ్ ను గెలిపించాలని కోరుతూ ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ రాష్ట్రంలో అధికా రంలో కాంగ్రెస్ ఉందని కాంగ్రె స్ తోనే అభివృద్ధి సాధ్యం అని అన్నారు. కాంగ్రె స్ అభ్యర్థులను గెలిపిస్తే అందుబాటులో ఉండి ఏ సమస్య వచ్చిన ముందుండి పరిష్కరిస్తారని అన్నారు. ప్రత్యర్థి పార్టీల మాయ మాట లు నమ్మొద్దని కోరారు.ఈ ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఆదరించి గెలిపిస్తే సేవకుడిలా పని చేస్తా బిజెపి బి.కృష్ణ



నారాయణపేట ఫిబ్రవరి 6:లోకల్ గైడ్ : ఆదరించి గెలిపిస్తే సేవకుడిలా అభివృద్ధి కోసం పని చేస్తానని నారాయణపేట మున్సిపల్ 9 వ వార్డు బిజెపి అభ్యర్థి బి.కృష్ణ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.శుక్రవారం వార్డులో బిజెపి నాయకులు ఆశప్ప, బాబుతడితరులతో లతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు.మున్సిపాలిటీ ఎన్నికల్లో వార్డు కౌన్సిలర్ గా తనను గెలిపిస్తే అందుబాటులో ఉండి అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ గెలు పొందాలని కాంగ్రెస్ నాయ కులు మితిమీరిన హామీలు ఇస్తున్నారని వారి మాయ మాటలు నమ్మొ ద్దని కోరా రు.కాంగ్రెస్ అధికా రంలోకి వచ్చి రెండు న్నరేళ్లు కావ చ్చిన మున్సి పాలిటీల అభివృద్ధికి నయా పైసా నిధులు కేటాయించ లేదని విమర్శించారు.కానీ ఎన్నికలు రావడంతోమంత్రులు,ఎమ్మెల్యేలు ,నాయకులు వందల కోట్ల నిధులతో పట్టణాల అభివృద్ధి చేస్తామని జూటా మాటలు మాట్లాడు తున్నా రని అన్నారు.చిత్త శుద్ధి ఉంటే ఈ రెండున్నర ఏళ్లలో నారా యణపేట పట్టణంలో చెందిన ఒక్క అభివృద్ధి పని చూపిం చాలని డిమాండ్ చేశారు. తను గెలిచిన ఓడినా ప్రజల మద్యే ఉన్నానని ఏ సమస్య వచ్చిన ముందుండి పోరాడి సాధించానని తెలిపారు. ఆదరించి గెలిపిస్తే మరింత అభివృద్ధి సాధిస్తానని అన్నారు

## అందుబాటులో ఉంటా అభివృద్ధి చేస్తా
## బిజెపి అభ్యర్థి అపిరెడ్డిపల్లి రాము



నారాయణపేట ఫిబ్రవరి 6 లోకల్ గైడ్ :: ఆదరించి గెలిపిస్తే అందుబా టులో ఉంటానని నారాయణ పేట మున్సిపల్ 12 వ వార్డు బిజెపి అభ్యర్థి అపిరెడ్డిపల్లి రాము ప్రజలకు విజ్ఞప్తి చేశారు.శుక్రవారం వార్డులో ఎన్నికల ఇంఛార్జి శ్రీకాంత్ ,పట్టణ బిజెపి అధ్యక్షుడు పోషల్ వినోద్ తో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు.వార్డులోనే ఉంటానని ప్రజల సాధక బాధలు తెలుసని ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పని చేస్తానని అన్నారు.మున్సిపాలిటీ ఎన్నికల్లో గెలుపొందాలని కాంగ్రెస్ నాయకులు మితిమీ రిన హామీలు ఇస్తున్నారని వారి మాయ మాటలు నమ్మొద్దని కోరారు.కాంగ్రెస్ అధికా రంలోకి వచ్చి రెండు న్నరేళ్లు కావచ్చిన మున్సి పాలిటీల అభివృద్ధికి నయా పైసా నిధులు కేటాయించ లేదని విమర్శించారు.తను గెలిచిన ఓడినా ప్రజల మద్యే ఉన్నానని ఏ సమస్య వచ్చిన ముందుండి పోరాడి సాధించానని తెలిపారు. ఆదరించి గెలిపిస్తే మరింత అభివృద్ధి సాధిస్తానని అన్నారు

## 7 వ వార్డుబిజెపి మల్లేష్ విస్తృత ప్రచారం



నారాయణపేట ఫిబ్రవరి 6 లోకల్ గైడ్ : నారాయ ణపేట మున్సిపల్ 7వార్డు బిజెపి అభ్యర్థి డి.మ ల్లేష్ శుక్రవారం వార్డులో విసృ త ప్రచారం నిర్వహించా రు.ప్రజలకు విజ్ఞప్తి చేశారు. గురువారం వార్డులో ఇంటిం టి ప్రచారం నిర్వహిం చారు. వార్డులోనే ఉంటానని ప్రజల సాధక బాధలు తెలుసని ప్రజ ల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పని చేస్తానని అన్నా రు. మున్సిపాలిటీ ఎన్నికల్లో గెలుపొందాలని కాంగ్రెస్ నాయకులు మితిమీ రిన హామీలు ఇస్తున్నారని వారి మాయ మాటలు నమ్మొద్దని కోరారు.కాంగ్రెస్ అధికా రంలోకి వచ్చి రెండు న్నరేళ్లు కావచ్చిన మున్సి పాలిటీల అభివృద్ధికి నయా పైసా నిధులు కేటాయించ లేదని విమర్శించారు.తను గెలిచిన ఓడినా ప్రజల మద్యే ఉన్నా నని ఏ సమస్య వచ్చిన ముం దుండి పోరాడి సాధించానని తెలిపారు. ఆదరించి గెలిపిస్తే మరింత అభివృద్ధి సాధిస్తాన ని అన్నారు

## మీ ఆడపడుచుని గెలిపించండి
## 15వార్డు బిజెపి అభ్యర్థి లక్ష్మి శ్యామ్



నారాయణపేట ఫిబ్రవరి 6:లోకల్ గైడ్ : మున్సిపాలిటీ ఎన్నికల్లో మీ ఆడపడుచుగా తనను గెలిపించాలని 15 వ వార్డు బిజెపి అభ్యర్థి లక్ష్మి శ్యామ్ సుందర్ గౌడ్ గెలిచి ప్రజలకు విజ్ఞప్తి చేశారు శుక్రవారం వార్డులో ఆమె ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సంద ర్భంగా మాట్లాడుతు హామీలు ఎగ్గొట్టి మాట తప్పిన కాంగ్రెస్ కు బుద్ధి చెప్పాలని విజ్ఞప్తి చేశారు. మున్సిపాలిటీ ఎన్నికల్లో గెలుపొందాలని కాంగ్రెస్ నాయకులు మితిమీ రిన హామీలు ఇస్తున్నారని వారి మాయ మాటలు నమ్మొద్దని కోరారు.కాంగ్రెస్ అధికా రంలో కి వచ్చి రెండున్నరేళ్లు కావ చ్చిన మున్సిపాలిటీల అభివృద్ధికి నయా పైసా నిధులు కేటాయించలేదని విమర్శించారు. కానీ ఎన్నిక లు రావడం తోమంత్రు లు,ఎమ్మెల్యేలు ,నాయకులు వందల కోట్ల నిధు లతో పట్టణాల అభివృద్ధి చేస్తామ ని జూటా మాటలు మాట్లాడు తున్నారని అన్నా రు.చిత్త శుద్ధి ఉంటే ఈ రెండు న్నర ఏళ్లలో నారాయణపేట పట్ట ణంలో ఒక్క అభివృద్ధి పని చూపించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ నాయకులు చేసిన ప్రగతి ఏమిటంటే పట్ట ణం లోని 65 వేల మందికి జిల్లా ఆస్పత్రిని 12 కిలో మీటర్ల దూరం తరలించి వైద్యం దూరం చేయడమేనని ధ్వజ మెత్తారు.పట్టణంలో జరిగిన అభివృద్ధి కేవలం కేంద్రం నిధులతోనేనని అన్నా రు.ప్రజలను పట్టించుకొని పూటకో పార్టీ మారే వ్యక్తు లకు బుద్ధి చెప్పాలని కోరారు.మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీని గెలిపిస్తే ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి మరింత అభివృద్ధి కి ఆస్కారం ఉంటుందని బిజెపి నీ గెలిపించాలని కోరారు

## రైల్వే ట్రాక్‌పై గుర్తుతెలియని వ్యక్తి మృతి

గద్వాల, లోకల్ గైడ్ :అలంపూర్ రైల్వే స్టేషన్ కు రెండు కిలోమీటర్ల దూరంలో గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందినట్లు రైల్వేహెడ్ కానిస్టేబుల్ అశోక్ తెలిపారు. చనిపోయిన వ్యక్తికి సుమారు 45 - 50 ఏళ్ల మధ్య ఉంటుందన్నారు. గురువారం రాత్రి 7.18 గంటల సమయంలో కాచిగూడ వైపు వెళ్తున్న రైలు కింద పడి మృతి చెంది ఉంటాడని తెలిపారు. మృతుడు బ్లూ గీతలు గల రెడీమేడ్ తెల్లని ఫుల్ షర్ట్, వంకాయ రంగు లుంగీ ధరించి ఉన్నాడని, కడుపుపై నల్లని పుట్టు మచ్చ ఉందన్నారు. మృతదేహాన్ని గద్వాల ప్రభుత్వ ఆసుపత్రి మార్చురిలో భద్రపరచడం జరిగిందన్నారు. సమాచారం కోసం 8341252529 ను సంప్రదించాలని కోరారు.

## ఆశీర్వదించి గెలిపించండి అభివృద్ధి చేసి చూపిస్తా

8 వ వార్డు బిజెపి అభ్యర్థి చెన్నమ్మ



వనపర్తి : ఫిబ్రవరి 6 (లోకల్ గైడ్): వనపర్తి మున్సిపాలిటీ ఎన్నికల్లో 29వ వార్డు నుంచి బిజెపి అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనను ఓటర్లు ఆశీర్వదించి కమలం గుర్తుపై ఓటు వేసి గెలిపిస్తే వార్డును అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని. 8 వ వార్డు బిజెపి కౌన్సిలర్ అభ్యర్థి ఎన్నికల ప్రచారంలో భాగంగా వార్డులో ముమ్మరంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. ఇంటింటికి తిరుగుతూ ఓటర్లను కలుస్తూ మీ అమూల్యమైన ఓటు కమలం గుర్తుపై వేసి తనను గెలిపించాలని అభ్యర్థిస్తున్నారు. కౌన్సిలర్ గా గెలిపిస్తే వార్డు ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. వార్డులో మౌలిక వసతుల కల్పనకు, అభివృద్ధికి కృషి చేస్తానని చెబుతూ జోరుగా ప్రచారం నిర్వహిస్తున్నారు. తెలంగాణ అభివృద్ధి పట్ల ప్రధానమంత్రి మోడీ చిత్తశుద్ధితో ఉన్నారని మధ్యతరగతి ప్రజల కోసం, దేశ రక్షణ, పేద ప్రజల సంక్షేమం,పట్టణాల్లో మౌలిక వసతుల కల్పన, ఆడపిల్లల అభివృద్ధి కోసం బిజెపి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను దేశ ప్రజలంతా ఆదరిస్తున్నారని తెలిపారు. పట్టణ ప్రగతి బిజెపితోనే సాధ్యమని వివరించారు. మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ లోకనాథ్ రెడ్డి సహకారంతో సమస్యల పరిష్కారానికి అభివృద్ధికి కృషిచేస్తానన్నారు. నీతి నిజాయితీకి కట్టుబడి ప్రజాభిన్నతికి పాటుపడతానని తెలిపారు. వార్డు ప్రజలు ఆలోచించి ఈనెల 11న జరగనున్న మునిసిపల్ ఎన్నికల్లో కమలం గుర్తుపై ఓటు వేసి తనను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు ఈ కార్యక్రమంలోభారతీయ జనతా పార్టీ ప్రచార కార్యక్రమంలో. కార్నర్ మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి బండారు కుమారస్వామి జిల్లా కోశాధికారి ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు గంధం ప్రవీణ్ కుమార్ వార్డ్ బిజెపి అభ్యర్థి. పి చెన్నమ్మ నరసింహా..వార్డ్ ఇంచార్జ్ కడమంచి శివ.గుజ్జుల వెంకటేశ్. చిన్న రాయుడుపెద్ద ముత్యాలు నారాయణ రమేష్ 8 వ వార్డ్ కార్యకర్తలు ప్రజలు మహిళలు యువకులు తదితరులు పాల్గొన్నారు

## నిర్మాణ పనులను వేగవంతం చేయాలి

జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్.



నారాయణపేట ఫిబ్రవరి 6:(లోకల్ గైడ్):నారాయణ పేట జిల్లాలో టీజీ ఎంఐఎస్ డీసీ ఏజెన్సీ చేపట్టి న పలు అభివృద్ధి నిర్మాణ పనులను శుక్రవారం జిల్లా కలెక్టర్ సిక్తా ప ట ్నా య ్ క్ పరిశీలించారు. రూ. 34 కోట్ల తో చేపట్టిన 150 పడకల మక్తల్ నూతన ఆస్పత్రి నిర్మా ణ పనులను పరిశీలించిన కలెక్టర్ ఆ తర్వాత నారాయ ణపేట జిల్లా కేంద్రానికి సమీ పంలోని సింగారం మలుపు దారి వద్ద వృత్తి నైపుణ్య అభివృద్ధి కేంద్రం పక్కన దాదాపు 90 శాతం పనులు పూర్తయిన హ్యాండ్ లూమ్ స్కిల్ డెవలప్ మెంట్ సెంటర్ ను కలెక్టర్ పరిశీలించారు. రూ.8.50 కోట్ల తో చేపట్టిన హ్యాండ్ లూమ్ స్కిల్ డెవలప్ మెంట్ సెంటర్ లో డోర్స్, కిటికీలు, ఇతర ఎలక్ట్రికల్ పనులు అన్ని పూర్తి అయ్యాయా అని అడిగి తెలుసుకున్నారు. అలాగే సెంటర్ చుట్టూ ప్రహరీ నిర్మాణం, సీసీ రహదారి నిర్మాణం, టాయిలెట్ బ్లాక్ నిర్మాణ పనులను నెల లోపు పూర్తి చేసి హ్యాండ్ లూమ్ స్కిల్ డెవలప్ మెంట్ సెంటర్ ను ప్రారంభానికి సిద్ధం చేయాలని కలెక్టర్ టీజీ ఎంఎస్ఐడీసీ అధికారులకు సూచించారు. అనంతరం రూ.26 కోట్ల వ్యయంతో నారాయణపేట మండలంలోని అప్పక్ పల్లి వద్ద గల ప్రభుత్వ మెడికల్ కళాశాల,జిల్లా ఆస్పత్రి పక్కన కొనసాగుతున్న నర్సింగ్ కాలేజ్, రూ.40 కోట్ల నిధులతో చేపట్టనున్న ఎంసీహెచ్ ( మదర్ చైల్డ్ హాస్పిటల్) నిర్మాణ పనులను కలెక్టర్ పరిశీలించారు. ముందుగా నర్సింగ్ కాలేజ్ నిర్మాణ పనులను చూసిన కలెక్టర్ పనుల్లో వేగం పెంచాలని అధికారులకు సూచించారు. కాలేజీలో రెండు బ్లాకులలో నిర్మాణంలో ఉన్న స్టడీ హాల్, డైనింగ్ హాల్, కిచెన్, టాయిలెట్ బ్లాక్, మీటింగ్ హాల్ పనులను పరిశీలించారు. నర్సింగ్ కాలేజ్ భవనంతో పాటు చుట్టూ ప్రహరీని ఏర్పాటు చేయాలన్నారు. అయితే కాలేజ్ కి అటు వైపు కొంత స్థలం చుట్టూ కూడా ప్రహరీని నిర్మించాలన్నారు. ఈ కార్యక్రమంలో టీజీ ఎంఐఎస్ డీసీ ఈ ఈ వేణు గోపాల్, చేనేత జౌళి శాఖ అధికారి సాయిబాబా, ఏ. ఈ. సాయి మురారి తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశం చేసిన ఎంపీపీ శివారెడ్డి



నారాయణపేట ఫిబ్రవరి 6(లోకల్ గైడ్):నారాయణపేట మండలం పేరపల్ల లో శుక్రవారం నారాయణపేట మార్కెట్ కమిటీ చైర్మన్ ఆర్ సదా శివారెడ్డి పూర్తి అయిన ఇందిరమ్మ ఇళ్లకు గృహ ప్రవేశం చేశారు.తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా సొంత స్థలం ఉండి నిరుపేదలకు 5 లక్షల రూపాయలు తో ఈరోజు నారాయణపేట మండలం పేరపల్ల గ్రామము లో మొదటి విడత పూర్తి అయిన ఇళ్లకు గృహ ప్రవేశం చేయడం సంతోషంగా ఉందని శివారెడ్డి అన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ అంజనేయులు, ఉపసర్పంచ్ రేణుక మోహన్ చారి వార్డు సభ్యులు శివరాజ్ ,మాజీ ఎంపిటిసి శంకర్, జైపాల్ రెడ్డి ,కుంటి వెంకటప్ప ,కమ్మరి రఘు, సాలె భీమయ్య ,నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికుడి సేవలు వెలకట్టలేనివి
## అమ్మాపురం సర్పంచ్ ముద్దం సునీత వీరారెడ్డి



తొర్రూరు (లోకల్ గైడ్)పారిశుద్ధ్య కార్మికుడి సేవలు వెలకట్టలేనివని అమ్మాపురం సర్పంచ్ ముద్దం సునీత వీరారెడ్డి అన్నారు. తొర్రూరు మండలంలోని అమ్మాపురం గ్రామపంచాయతీ పారిశుద్ధ్య కార్మికుడిగా గత 15 సంవత్సరాలుగా సేవలందించి గారె ఉప్పలయ్య పదవి విరమణ పొందారు. శుక్రవారం వారి దంపతులను సర్పంచ్ ముద్దం సునీత వీరారెడ్డి ఆధ్వర్యంలో శాలువాలతో సన్మానించి ఘన వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ. ఉదయాన్నే ప్రజలు నిద్ర లేవకముందే గ్రామాన్ని శుభ్రం చేస్తూ.. స్వచ్ఛభారత్ సంకల్పంతో పర్యావరణ పరిరక్షణలో కీలకపాత్ర పోషిస్తున్నారన్నారు. పారిశుద్ధ్య కార్మికులు సమాజ ఆరోగ్యానికి వెన్నెముక లాంటి వారని, కరోనా మహమ్మారి విపత్కర సమయంలో ప్రాణాలను సైతం లెక్కచేయకుండా గ్రామంలో సేవలందించి పలువురికి ఆదర్శంగా నిలిచారన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, పంచాయతీ సెక్రెటరీ, గ్రామ పెద్దలు, వివిధ పార్టీల నాయకులు, ఆశా వర్కర్లు, అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

# 30వార్డులో ప్రత్యర్థులకు శిరషాక్



ఖమ్మం,: లోకల్ గైడ్:ఏదులాపురంలో ముగిసిన విపక్షాల కథ.. కాంగ్రెస్‌లోకి క్యూమంత్రి పొంగులేటి సమక్షంలో 'చేయి' కలిపిన తప్పెట్ల గిడ్జన్ (మున్నా)బీఆర్ఎస్, సిపిఐ పార్టీల నుంచి కాంగ్రెస్ లోకి 40 కుటుంబాలుశిరీషా రెడ్డి దూకుడుతో ప్రతిపక్షాలకు ముచ్చెమటలు ఏదులాపురం మున్సిపల్ ఎన్నికల కురుక్షేత్రంలో అప్పుడే ఫలితం తేలిపోయిందా? అంటే అవుననే అంటున్నాయి 30వ వార్డు రాజకీయ పరిణామాలు. కాంగ్రెస్ అభ్యర్థిని కొట్టం శిరీషా రెడ్డి ప్రత్యర్థులకు ఊహించని విధంగా "షాక్" ఇచ్చారు. ఎన్నికల తేదీ దగ్గర పడుతున్న కొద్దీ ప్రతిపక్ష పార్టీలను ఖాళీ చేస్తూ, వార్డులో తన విజయకేతనాన్ని ఖాయం చేసుకుంటున్నారు.శుక్రవారం ఖమ్మంలోని మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయం కీలక రాజకీయ మార్పుకు వేదికైంది. బీఆర్ఎస్ కీలక నేత తప్పెట్ల గిడ్జన్ (మున్నా) ఆధ్వర్యంలో బీఆర్ఎస్, సీపీఐ పార్టీలకు చెందిన ముఖ్య నేతలు, సుమారు 40 కుటుంబాలు మంత్రి సమక్షంలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నాయి. స్వయంగా మంత్రి పొంగులేటి వారికి కండువాలు కప్పి ఆహ్వానించడంతో వార్డులో కాంగ్రెస్ శ్రేణుల్లో కొత్త ఉత్సాహం నెలకొంది.ఒకేసారి 40 కుటుంబాలు పార్టీలో చేరడంతో 30వ వార్డులో విపక్షాలు డీలా పడ్డాయి. అభ్యర్థిని శిరీషా రెడ్డి వ్యూహాత్మకంగా ముందుకు సాగుతుండటంతో ప్రత్యర్థులకు పాలుపోని పరిస్థితి నెలకొంది. "అభివృద్ధికి ఆకర్షితులయ్యే తాము కాంగ్రెస్‌లో చేరుతున్నామని, శిరీషా రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించుకుంటామని" ఈ సందర్భంగా పార్టీలో చేరిన నేతలు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కొట్టం శిరీషా రెడ్డితో పాటు పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సమాజమే ఆవిష్కరించబడాలి



ఖమ్మం,: లోకల్ గైడ్ :– క్యాపిటల్ ఇన్ఫర్మేషన్ క్యాలెండర్ ఆవిష్కరణలో ఆర్.పి.వి ఫౌండర్, జాతీయ అధ్యక్షులు సయ్యద్ సాదిక్ అలీమూర్ఖత్వపు పరిమళాలు వెదజల్లబడుతున్న ఈ కాలంలో సమాజమే ఆవిష్కరించబడాల్సిన అవసరం ఉందని రాజ్యాంగ పరిరక్షణ వేదిక (ఆర్.పి.వి) ఫౌండర్ జాతీయ అధ్యక్షులు సయ్యద్ సాదిక్ అలీ అన్నారు. శుక్రవారం నిజాంపేటలో క్యాపిటల్ ఇన్ఫర్మేషన్ పత్రిక క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సమాజంపై ఉద్దేశపూర్వక దాడులు జరిగినప్పుడు ఆ సమాజంలోని సభ్యులు ప్రతిఘటించకపోతే కాలక్రమేణా అదే సమాజం అంతమైపోతుందని హెచ్చరించారు. అందుకే రాజ్యాంగ విలువల ఆధారంగా సమాజం మళ్లీ ఆవిష్కరించ బడాలని పిలుపునిచ్చారు.సమాజం మారాలంటే ముందుగా మన ఆలోచనలు మారాలని, మార్పు చట్టాలతో కంటే చైతన్యంతోనే వస్తుందని ఆయన స్పష్టం చేశారు. అన్యాయాన్ని ప్రశ్నించే ధైర్యం, అసమానతలను ఖండించే స్వరం, మానవత్వాన్ని నిలబెట్టే సంకల్పం ప్రతి ఒక్కరిలో వెలిగినప్పుడే నిజమైన పరివర్తన మొదలవుతుందని తెలిపారు. అభివృద్ధి అంటే కేవలం రోడ్లు, భవనాలు కాదని; గౌరవం, సమానత్వం, అవకాశాల సమన్వయమే సార్థక అభివృద్ధి అని పేర్కొన్నారు.విద్య, ఆరోగ్యం, ఉపాధిఈ మూడింటిపై సమాజం సమానంగా నిలబడినప్పుడే ప్రజాస్వామ్యానికి ప్రాణమైన ఐక్యత బలపడుతుందని సాదిక్ అలీ అన్నారు. నిన్నటి తప్పులను సరిదిద్దుకుంటూ, నేటి బాధ్యతను స్వీకరిస్తూ, రేపటి తరాలకు న్యాయం చేసే దిశగా అడుగులు వేయాలని సూచించారు. వ్యక్తి మారితే కుటుంబం, కుటుంబం మారితే గ్రామం, గ్రామం మారితే దేశంఅలా మార్పు చక్రం తిరగాలన్నారు. అందుకే 'సమాజమే ఆవిష్కరించబడాలి' అన్న సందేశాన్ని పునరుద్ఘాటించారు.ఈ కార్యక్రమంలో ఆర్ పి వి నిజాంపేట విభాగానికి చెందిన నాయకులు, సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.నిజాంపేట అధ్యక్షులు డా. ఖిజరుల్లా, కార్యదర్శి మొహమ్మద్ అహ్మద్ (మున్నా), సలహాదారు హబీబ్, మాజీ కార్పొరేటర్ మజీద్, డా. ఫయాజ్, రజీయుద్దీన్, జహూర్, మౌలాలి, మహబూబ్, ముజఫ్ఫర్, మహబూబ్ అలీ, అబ్దుల్ నబీ, షఫీక్, ఇల్లియాస్, ఇమామ్, ఆజం తదితరులు పాల్గొన్నారు. సమాజంలో రాజ్యాంగ విలువల పరిరక్షణ, సామాజిక చైతన్యాన్ని పెంపొందించడంలో ఆర్ పి వి పాత్ర కీలకమని పేర్కొంటూ, ఇలాంటి కార్యక్రమాలు మరింత విస్తృతంగా జరగాలని వారు ఆకాంక్షించారు.

# కామారెడ్డి మున్సిపల్ ఎన్నికల్లో షబ్బీర్ అలీ సవాల్

### అభివృద్ధి అంటే పారిపోవడమా?

### ప్రత్యర్థులు, ప్రస్తుత ఎమ్మెల్యే మరియు మాజీ ఎమ్మెల్యేలకు సూటి ప్రశ్నలు



లోకల్ గైడ్ తెలంగాణా కామారెడ్డి ప్రతినిధి:మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా కామారెడ్డి పట్టణంలోని 18, 41, 42, 43, 48, 49 వార్డుల్లో ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ ఉధృతమైన ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చేసిన ప్రసంగం కార్యకర్తల్లో ఉత్సాహాన్ని నింపడమే కాకుండా, ప్రత్యర్థి పార్టీలపై విమర్శల బాణాలు ఎక్కు పెట్టారు. ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ దమ్ముంటే సమాధానం చెప్పండి ఎమ్మెల్యేగా గెలిచిన ఈ రెండున్నర ఏళ్లలో కామారెడ్డికి నువ్వు చేసిన అభివృద్ధి ఏంటో చెప్పి ఓట్లు అడిగే దమ్ముందా? ప్రజలు నిలదీస్తుంటే సమాధానం లేక తప్పించుకు తిరుగుతున్నారు.అభివృద్ధి అంటే ఏంటి? రోడ్లు వేయడం, డ్రైనేజీలు కట్టడం, నీటి సరఫరా చేయడం, పట్టణ పారిశుద్ధ్యం, స్ట్రీట్ లైట్లు వేయడం అభివృద్ధి కాదట!



మరి ఇంకేది అభివృద్ధి? ఎన్నికల్లో గెలిచి ప్రజలకు కనపడకుండా పారిపోవడమే మీ దృష్టిలో అభివృద్ధి నామేము ఈ గడ్డపై చేసిన అభివృద్ధిని కళ్ళకు కట్టినట్లు చూపిస్తున్నాం. ఆ ధైర్యంతోనే ప్రజల ముందుకు వచ్చి ఓట్లు అడుగుతున్నాం. అవినీతిపై సవాల్: "కరప్షన్ గురించి మాట్లాడే నైతిక హక్కు మీకు లేదు. మీ గత చరిత్ర అంతా అవినీతిమయం.దాన్ని నిరూపించే బాధ్యత మాది."నిజాయితీకి నిలువుటద్దం: షబ్బీర్ అలీ హామీ సాధ్యమైన పనులకి హామీ ఇస్తా అమలు చేసి చూపిస్తాకాంగ్రెస్ అభ్యర్థులు గెలిచిన తర్వాత ఎవరైనా అవినీతికి పాల్పడితే, వెంటనే నా దృష్టికి తీసుకురండి. వారిని ఇందిరా గాంధీ చౌరస్తా వద్ద నిలబెట్టి, పార్టీ నుండి సస్పెండ్ చేయడమే కాకుండా కఠిన చర్యలు తీసుకుంటానని ప్రజల సాక్షిగా మాట ఇస్తున్నాను. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమమే ధ్యేయంగా అమలు చేస్తున్నాం ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం. గృహ జ్యోతి: ప్రతి ఇంటికి 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్. ఇందిరమ్మ ఇండ్లు: ఇల్లు లేని పేదలకు ఇంటి నిర్మాణానికి 5 లక్షల ఆర్థిక సాయం. కామారెడ్డి పట్టణ సమగ్ర అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం. హస్తం గుర్తుకు ఓటు వేసి మన అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించండి" అని షబ్బీర్ అలీ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# మృతుడి వివరాలు తెలిస్తే సమాచారం ఇవ్వాలి: ఎస్పీ రాజేష్ చంద్ర



లోకల్ గైడ్ తెలంగాణా కామారెడ్డి ప్రతినిధి:కామారెడ్డి పట్టణంలోని సీఎస్ఐ చర్చి గ్రౌండ్ సమీపంలో నాలుగు రోజుల క్రితం సగంగా తెగిపోయిన మృతదేహం లభ్యమవడం కలకలం సృష్టించింది. అనంతరం బుధవారం రాత్రి మృతదేహానికి సంబంధించిన తల, చేతులు సహా మరికొన్ని భాగాలు ముక్కలుగా లభించాయి. దీంతో ఈ కేసు పోలీసులకు సవాల్‌గా మారింది.పోలీసుల ప్రాథమిక విచారణలో మృతుడిని ఇతర ప్రాంతంలో హత్య చేసి, ఆధారాలు దాచే ఉద్దేశంతో శరీరాన్ని ముక్కలుగా చేసి పడేసినట్లు అనుమానిస్తున్నారు. మృతదేహం ఎవరిదన్న దానిపై ప్రత్యేక బృందాలతో దర్యాప్తు కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో మృతదేహానికి సంబంధించిన వివరాలు అందించిన వారికి రూ.10 వేల బహుమతి ఇస్తామని ఎస్పీ రాజేష్ చంద్ర గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. మృతుడి వయస్సు సుమారు 2530ఏళ్లు ఉండవచ్చని, తలపై జుట్టు లేకుండా గడ్డం ఉందన్నారు. మణికట్టుకు నల్ల తాయత్తు కట్టుకొని ఉందన్నారు. ఈ వివరాలకు సరిపోలే వ్యక్తులు ఎవరైనా ఇటీవల అదృశ్యమై ఉంటే లేదా ఘటనపై సమాచారం ఉన్న వారు టౌన్ సీఐ 87126 86145 నంబర్‌ను సంప్రదించాలని పోలీసులు కోరారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని చెప్పారు.

# బౌరపూర్ జాతర ఏర్పాట్లు పకడ్బందీగా పూర్తి చేయాలి

చెంచు సంప్రదాయాలతో బౌరపూర్ జాతర ఘనంగా నిర్వహించాలి,

ఫిబ్రవరి 14 నుంచి మూడు రోజుల పాటు బౌరపూర్ జాతర,

జాతరలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు,

గత అనుభవాలను దృష్టిలో పెట్టుకుని భక్తులకు అసౌకర్యం కలగకుండా విస్తృత ఏర్పాట్లు,

నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్



లోకల్ గైడ్ నాగర్ కర్నూల్ జిల్లా,: నాగర్ కర్నూలు జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో నాగర్ కర్నూల్ జిల్లా నల్లమల్ల దట్టమైన అటవీ లోతట్టు ప్రాంతంలో ప్రకృతి ఒడిలో మధ్య వెలిసిన లింగాల మండల పరిధిలోని అప్పాపూర్ గ్రామపంచాయతీ బౌరాపూర్ వద్ద గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే చెంచుల ఆరాధ్య దైవమైన శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వారికి జరిగే కళ్యాణ మహోత్సవం, చెంచు జాతర ఏర్పాటు పై వివిధ శాఖల అధికారులు, చెంచు పెద్దల జిల్లా అటవీశాఖ అధికారి రేవంత్ చంద్ర, తో కలిసి శుక్రవారం జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ,డు.. చెంచు గిరిజనుల సాంప్రదాయ బద్ధంగా ప్రతి సంవత్సరం నిర్వహించే బౌరపూర్ జాతరను ఈ ఏడాది ఫిబ్రవరి 14, 15, 16 తేదీల్లో మూడు రోజులపాటు ఆధ్యాత్మికంగా, దైవికంగా, అన్ని నిబంధనలు పాటిస్తూ ఎక్కడా ఎలాంటి లోపాలు జరగకుండా నిర్వహించాలని అధికారులకు సూచించారు.జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన అన్ని రకాల ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేయాలని తెలిపారు. ఈ నెల 15వ తేదీన జరగనున్న జాతర రథోత్సవం సందర్భంగా ఆదివాసీ గిరిజన సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేలా భ్రమరాంబిక మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవాన్ని ఆదివాసీ పూజారులతో ఘనంగా నిర్వహించేందుకు అధికారులు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.జాతరకు హాజరయ్యే భక్తులకు ఇబ్బందులు కలగకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు. భక్తులకు తాగునీటి ఇబ్బందులు లేకుండా జాతర ప్రాంగణం అంతటా తాగునీటి సదుపాయాలు ఏర్పాటు చేయాలని, ముఖ్యంగా మిషన్ భగీరథ అధికారులు తాగునీటి సరఫరా ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. ఆలయ పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా పారిశుధ్య సిబ్బందితో విధులు నిర్వహించాలని పేర్కొన్నారు.జాతరకు వచ్చే చెంచు ప్రజలకు సరిపడే విధంగా భోజన వసతులు కల్పించాలని కలెక్టర్ డిటిడిఓను ఆదేశించారు. అలాగే పారిశుద్ధ్యం, వైద్య సేవలు, ఆర్టీసీ బస్సుల ఏర్పాటు, ట్రాఫిక్ నియంత్రణ వంటి అంశాలను పకడ్బందీగా చేపట్టాలని సూచించారు. జాతర ప్రాంగణంలో తాత్కాలిక మరుగుదొడ్లు ఏర్పాటు చేసి పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని తెలిపారు.భక్తులకు వైద్య సేవలు అందుబాటులో ఉండేలా వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని, భద్రత దృష్ట్యా పటిష్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు సంబంధిత శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.జాతర పర్యవేక్షణ కోసం అన్ని శాఖల అధికారులతో నోడల్ ఆఫీసర్లను నియమించామని అధికారులందరూ సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. గత అనుభవాలను దృష్టిలో పెట్టుకుని భక్తులు సంతృప్తి చెందేలా ఏర్పాట్లు చేయాలని, వివిధ ప్రాంతాల నుంచి వచ్చే చెంచు భక్తులకు సౌకర్యవంతమైన దర్శనం కల్పించడమే లక్ష్యంగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా చెంచు నాయకులు పలు అంశాలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, కలెక్టర్ స్పందిస్తూ సంబంధిత శాఖల అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసి, పనులు ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని, ఎలాంటి ఆటంకాలు లేకుండా సకాలంలో పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో గిరిజన సంక్షేమ శాఖ అధికారి ఫిరంగి, డిఎంహెచ్ఓ డాక్టర్ రవి కుమార్, పిఓ ఐటీడీఏ మేనేజర్ జాఫర్, వివిధ శాఖల జిల్లా అధికారులు అప్పా పూర్ పెంట గ్రామ సర్పంచ్ శివమ్మ, చెంచు సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# చర్ల మండలంలో పోలీసుల ఆధ్వర్యంలో నూతన క్రీడా మైదానంలో సీఎం కప్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్, ఎస్ పీ

చర్ల మండల సీఐ రాజు వర్మ కృషితోనే ఈ క్రీడా మైదానం

సీఐకి ధన్యవాదాలు తెలిపిన జిల్లా కలెక్టర్ జితేష్ వీ పాటిల్

ఏజెన్సీ ప్రాంతాల్లోని యువత చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలి – జిల్లా కలెక్టర్ జితేష్ వీ పాటిల్

ఏజెన్సీ ప్రాంతాల్లోని యువత అన్ని రంగాల్లో ముందు ఉండేలా పోలీస్ శాఖ ఎల్లప్పుడూ కృషి చేస్తుంది – ఎస్ పీ రోహిత్ రాజు



భద్రాద్రి జిల్లా, చర్ల : లోకల్ గైడ్ :భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం పూజారి గూడెం శివార్లలో ఎస్ సీ ఏ ( స్పెషల్ సెంట్రల్ అసిస్టెన్స్) నిధుల సహకారంతో చర్ల పోలీసుల ఆధ్వర్యంలో నూతనంగా నిర్మితమైన క్రీడా మైదానంలో సీఎం కప్ ప్రారంభోత్సవానికి శుక్రవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వీ పాటిల్, ఎస్పీ రోహిత్ రాజులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. చర్ల మండలంలోని ఏజెన్సీ ప్రాంతాల్లోని యువత క్రీడల్లో రాణించాలని లక్ష్యంతో రూ 75 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించబడిన క్రీడా మైదానంలో ఈ పోటీలు ఘనంగా ప్రారంభించారు. భద్రాచలం, దుమ్ముగూడెం, చర్ల మండలాల్లోని యువ క్రీడాకారులు ఈ పోటీలలో పాల్గొననున్నారు. కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, అథ్లెటిక్స్, క్యారమ్స్, బ్యాడ్మింటన్ పోటీలలో భద్రాచలం డివిజన్లోని క్రీడాకారులు ఉత్సాహంగా ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముందుగా జిల్లా కలెక్టర్ జితేష్ వీ పాటిల్ మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతాల్లోని యువత చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలని అన్నారు. క్రీడల పట్ల మక్కువ ఉన్న ఏజెన్సీ ప్రాంత యువత తమ ప్రతిభను చాటుకోవడానికి ఈ క్రీడా పోటీలు మంచి అవకాశమన్నారు. ఇప్పటికే భద్రాచలం, దుమ్ముగూడెం, చర్ల మండలాల్లోని ఎంతోమంది క్రీడాకారులు రాష్ట్రస్థాయి, జాతీయస్థాయి, అంతర్జాతీయ స్థాయి క్రీడల్లో తమ సత్తాను చాటుకుంటున్నారని, ఇంకా ఎంతో మంది క్రీడాకారులు ఈ ప్రాంతం నుండి అత్యుత్తమ ప్రతిభ కనబరిచి మన ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. చర్ల సీఐ రాజు వర్మ కృషితోనే ఈ క్రీడామైదానం త్వరగా క్రీడాకారులకు అందుబాటులోకి వచ్చిందని, ఆయన కృషికి ధన్యవాదాలు తెలియజేశారు. అనంతరం ఎస్పీ రోహిత్ రాజు మాట్లాడుతూ జిల్లాలోని ఏజెన్సీ ప్రాంతాల్లో నివసించే యువత అన్ని రంగాల్లో రాణించేందుకు జిల్లా పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలియజేశారు. జిల్లాలోని మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో నివసించే మారుమూల గ్రామాలలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను చేపట్టడం జరిగిందని, ఇక ముందు కూడా ఏజెన్సీ ప్రాంతవాసుల అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తామని తెలిపారు. ఆదివాసీ ప్రజలకు విద్య,వైద్యం, రవాణా సౌకర్యాలను అందించడంలో ఇతర శాఖల సమన్వయంతో పోలీస్ అధికారులు చేస్తున్న కృషి అభినందనీయమని కొనియాడారు. ముఖ్యంగా భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ ఆధ్వర్యంలో చర్ల సీఐ రాజువర్మ నిరంతర కృషితోనే ఈ మైదానం త్వరితగతిన మన ముందుకు వచ్చిందని తెలిపారు. భద్రాచలం డివిజన్ లోని క్రీడాకారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ ఉన్నత స్థాయికి చేరాలని కోరారు. ఈ పోటీలలో గెలుపొందిన క్రీడాకారులు జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక కానున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్, ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ సెక్రటరీ పరంధామయ్య రెడ్డి, చర్ల సిఐ రాజువర్మ, ఎస్సైలు నర్సిరెడ్డి, కేశవ, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# చర్ల కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ జితేష్ వీ పాటిల్



భద్రాద్రి జిల్లా, చర్ల : లోకల్ గైడ్ :భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండల కేంద్రంలో ఉన్న కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను జిల్లా కలెక్టర్ జితేష్ వీ పాటిల్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆరోగ్య కేంద్రంలో రోగులకు అందిస్తున్న వైద్య సేవలను క్షేత్రస్థాయిలో పరిశీలించి, మలేరియా, డెంగ్యూ వంటి సీజనల్ వ్యాధుల కేసులపై వివరాలను అడిగి తెలుసుకున్నారు. తనిఖీల్లో భాగంగా ఓపీ విభాగం, రిజిస్ట్రేషన్ కౌంటర్, ల్యాబ్, ఇన్‌పేషెంట్ వార్డు, వ్యాక్సినేషన్ రూమ్, మందుల గది, డయాలసిస్ కేంద్రం తదితర అన్ని విభాగాలను జిల్లా కలెక్టర్ సమగ్రంగా పరిశీలించారు. డయాలసిస్ కేంద్రంలో ప్రస్తుతం 23 మంది రోగులు చికిత్స పొందుతున్నట్లు సిబ్బంది జిల్లా కలెక్టర్‌కు వివరించారు. రోగులకు అవసరమైన వైద్య సదుపాయాలు, సేవలు ఎలాంటి అంతరాయం లేకుండా నిరంతరంగా అందేలా చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. అటెండెన్స్ రిజిస్టర్లు, ఓపీ రిజిస్టర్లు, స్టాక్ రిజిస్టర్లను జిల్లా కలెక్టర్ తనిఖీ చేసి, నిర్వహణ తీరుపై సమీక్ష నిర్వహించారు. విధుల్లో ఉన్న మెడికల్ ఆఫీసర్‌తో పాటు ఇతర సిబ్బంది హాజరును కూడా పరిశీలించారు. ఆరోగ్య కేంద్రానికి వచ్చిన రోగులతో జిల్లా కలెక్టర్ నేరుగా మాట్లాడి, వారికి అవసరమైన మందులు సక్రమంగా అందుతున్నాయా లేదా అనే విషయాన్ని తెలుసుకున్నారు. జ్వరం, జలుబు, దగ్గు వంటి సీజనల్ వ్యాధులు రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని రోగులకు సూచించారు. అలాగే పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఆరోగ్య కేంద్రంలో మందుల సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని, అవసరమైన మందుల కోసం ఒక నెల ముందుగానే మెడిసిన్ ఇండెంట్ సమర్పించాలని మెడికల్ ఆఫీసర్‌ను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. అన్ని రకాల అవసరమైన మందులు, వ్యాక్సిన్లు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంచాలని సిబ్బందికి సూచించారు. ఆసుపత్రి పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని, వైద్యులు రోగులకు అందుబాటులో ఉంటూ మెరుగైన, నాణ్యమైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా ప్రజలకు అందుతున్న వైద్య సేవలపై నిరంతరం పర్యవేక్షణ కొనసాగిస్తామని ఆయన అన్నారు. ఆసుపత్రికి అవసరమైన పరికరాలు, కల్పించవలసిన వసతులపై సమగ్ర నివేదిక అందించాలని, వాటిని పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ పరిశీలనలో ఆసుపత్రి సూపరింటెండెంట్ సాయి వర్ధన్, వైద్యులు కాంత్, రవికుమార్, నర్సులు, ఫార్మసిస్ట్‌తో పాటు విధుల్లో ఉన్న ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



## పెన్షన్ ఇచ్చిన ఘనత టిఆర్ఎస్ ప్రభుత్వమే... మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్



లోకల్ గైడ్ తెలంగాణా కామారెడ్డి ప్రతినిధి: కామారెడ్డి పట్టణంలో జరుగుతున్న మున్సిపల్ ఎన్నికల్లో పర్యటనలో భాగంగా కామారెడ్డి మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ మాట్లాడారు. ఈ సందర్భంగా కామారెడ్డి పట్టణంలోని పలు వార్డులలో ఆయన పర్యటించారు. స్థానిక గాంధీ నగర్ 25వ వార్డ్ లో ఆయన పర్యటిస్తూ ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి రెండు సంవత్సరాలు అయితుంది ఇప్పటివరకు పేద ప్రజలకు పెన్షన్ ఇవ్వడం లేదని ఆయన ఎద్దేవా చేశారు గత టిఆర్ఎస్ ప్రభుత్వంలో తాము 20 పెన్షన్లు 2000 రూపాయలు చేసిన ఘనత మాజీ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ దేనిని ఆయన గుర్తు చేశారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం ఆ రెండు వేల రూపాయల పెన్షన్ కూడా ఇవ్వడం సరిగా ఇవ్వడం లేదని ఆయన ఆరోపించారు. రైతులకు రైతుబంధు లేదు బీడీ కార్మికులకు బీడీ పెన్షన్ లేదు ఒంటరి మహిళలకు పింఛన్ లేదు కల్యాణ లక్ష్మి లేదు షాది ముబారక్ లేదు ప్రజలచే ఎన్నుకున్న ప్రభుత్వం రెండు సంవత్సరాలుగా ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తుందని ఆయన అన్నారు. ఈ రాష్ట్ర ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలంటే జరుగుతున్న మున్సిపల్ ఎన్నికల్లో టిఆర్ఎస్ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన గుర్తు చేశారు స్థానిక 25వ అవార్డులో టిఆర్ఎస్ పార్టీ తరపున పోటీ చేస్తున్న అభ్యర్థి అధికం రమేష్ గౌడ్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమానికి టిఆర్ఎస్ జిల్లా ఎన్నికల ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్సీ విజి గౌడ్ మాజీ కౌన్సిలర్ కారంగుల అంజలి రెడ్డి స్థానిక టిఆర్ఎస్ నాయకులు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## భద్రకాళి అమ్మవారి సాక్షిగా కుల వివక్ష మంద శ్యామ్ స్వేరో రాష్ట్ర మాజీ అధ్యక్షులు



హనుమకొండ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 06(లోకల్ గైడ్ న్యూస్):శుక్రవారం రోజున ఆయన మాట్లాడుతూ వరంగల్ లోని భద్రకాళి టెంపుల్ పక్కన చేరబండరాజు నగర్ లో గత 30 సంవత్సరాల నుండి అప్పటి ప్రభుత్వం భమి కేటాయిస్తే అక్కడ చిన్న చిన్న గూడరాలు నిర్మించుకొని దాదాపు 40 నుండి 50 వరకు కుటుంబాలు జీవితాలను కొనసాగిస్తున్నటువంటి ఈ దళిత కుటుంబాలను కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత హన్మకొండ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి వారిని అక్కడి నుండి వెల్లగొట్టాలని 20 రోజుల నుండి నీళ్ళ సదుపాయం లేకుండా అనేక ఇబ్బందులకు గురిచేస్తున్నారని అన్నారు.అక్కడి ప్రజలు ఎమ్మెల్యే వద్దకు వెళ్లి వాళ్ళ సమస్య చెబితే ఈరోజు వాటర్ కట్ చేసారు.రేపు కరెంటు కట్ అవుతుంది తర్వాత ఇళ్ళు కూడా రాత్రికి రాత్రే కులా కొడతారు అని ఎమ్మెల్యే బెదిరించడం జరిగిందని తెలిపారు.మీకు ఈ ప్రజలు ఓట్లు వేసి గెలిస్తే ఈరోజు ఇళ్లు వదిలి వెళ్ళిపొండి అని చెప్పే హక్కు మీకు ఎవరిచ్చారని అన్నారు.ఈ ఇళ్లు మట్టితో కట్టిన గోడలు కాదు వారి రక్తని చెమట చుక్కలుగా మార్చి కట్టినవీ అవి వారి ఇళ్ళు మాత్రమే కాదు ఇవి వారి జీవితాలు,వారి కన్నీళ్లు,వారి కలలు,వారి భవిష్యత్ ఇలాంటి కుట్రలకు స్వస్థి పలకుంటే మీ ప్రభుత్వని గద్దె దింపుడు ఖాయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న స్వేరోస్ రాష్ట్ర నాయకులు బోట్ల ప్రశాంత్ , స్వేరోస్ హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి తెల్లూరు సురేష్, స్వేరోస్ వరంగల్ జిల్లా అధ్యక్షులు దూడల సిద్దు, ఆర్గనైజింగ్ సెక్రెటరీ అంబాల చింటూ , భూపాల్ పల్లి స్వేరో నాయకులు అల్లూరి తిరుపతి, మనోజ్, సాధత్, చేరబండరాజు నగర్ కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## కాపర్ కేబుల్స్ చోరీ కేసును ఛేదించిన కుక్కట్ పల్లి పోలీసులు

### -నలుగురు అరెస్ట్ రూ.6 లక్షల విలువైన కేబుల్స్ స్వాధీనం





సైబరాబాద్, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): కుకట్పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్న కాపర్ కేబుల్స్ చోరీ కేసును విజయవంతంగా ఛేదించినట్లు కుకట్పల్లి ఇన్స్పెక్టర్ సుబ్బారావు తెలిపారు. ఈ కేసులో నలుగురు నిందితులను అరెస్ట్ చేసి, సుమారు రూ.6 లక్షల విలువైన 500 కిలోల కాపర్ ఆర్మర్డ్ కేబుల్స్‌ను స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. ఈ నెల 4వ తేదీన ఐడీఎల్ చెరువు సమీపంలోని మకుట త్రిపుర సైట్ వద్ద రాత్రివేళ గుర్తుతెలియని వ్యక్తులు ఏడు బండిళ్ల కాపర్ కేబుల్స్ దొంగతనం చేశారు. దీనిపై సైట్ ఇంజినీర్ ఉల్లి కునాల్ కుకట్పల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, క్రైం నెంబర్ 183/2026, సెక్షన్ 305 బిఎన్ఎస్ కింద కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు ఇన్స్పెక్టర్ తెలిపారు. కేసు దర్యాప్తులో భాగంగా ఈ నెల 5వ తేదీన అనుమానాస్పదంగా తిరుగుతున్న నలుగురిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. విచారణలో మకుట త్రిపుర సైట్‌లో సెక్యూరిటీ సిబ్బందిగా పనిచేస్తూ చోరీకి పాల్పడినట్లు వారు ఒప్పుకున్నారని తెలిపారు. వారి వద్ద నుంచి 500 కిలోల కాపర్ కేబుల్స్‌ను స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. అరెస్టైన నిందితులు లఖింద్ర బోరువా, అనుపమ్ గోగోయ్, నీతు దాస్, నబజ్యోతి దాస్‌గా గుర్తించారు. వీరంతా అస్సాం రాష్ట్రానికి చెందినవారని, ఉద్యోగాల కోసం హైదరాబాద్‌కు వచ్చి నివసిస్తున్నట్లు వెల్లడించారు. సులభంగా డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో ఈ చోరీలకు పాల్పడినట్లు విచారణలో తేలిందన్నారు. మరో కేసులో ద్విచక్ర వాహనం, సెల్‌ఫోన్ల రికవరీ ఇంకో కేసులో మహమ్మద్ సల్మాన్ అనే నిందితుడిని అదుపులోకి తీసుకుని విచారించగా, డిసెంబర్ నెలలో మూసాపేట అంజనేయ నగర్‌లో ఒక ద్విచక్ర వాహనం, అలాగే ఐదు రోజుల క్రితం వినావి హాస్టల్ వద్ద రెండు సెల్‌ఫోన్లు దొంగిలించినట్లు ఒప్పుకున్నాడని తెలిపారు. వాటిని స్వాధీనం చేసు కున్నామని పోలీసులు తెలిపారు. నిందితులందరినీ కోర్టులో హాజరుపరిచినట్లు ఇన్స్పెక్టర్ సుబ్బారావు పేర్కొన్నారు. సెక్యూరిటీ సిబ్బందిని నియమించుకునే సమయంలో వారి పూర్తి వివరాలు, గుర్తింపు పత్రాలను తప్పనిసరిగా పరిశీలించి భద్రపరుచుకోవాలని కుకట్పల్లి పోలీసులు ప్రజలకు సూచించారు.

## పాత కక్షతో యువకుడి హత్య

### -నిందితుడిని అరెస్ట్ చేసిన ఐడీఏ బొల్లారం పోలీసులు



సైబరాబాద్ (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): మద్యం మత్తులో మొదలైన చిన్న గొడవ, పాత కక్షగా మారి చివరకు ఒక యువకుడి ప్రాణం తీసిన ఘటన సంగారెడ్డి జిల్లా ఐడీఏ బొల్లారం పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఖాజిపల్లి గ్రామం, జీఎంఆర్ కాలనీ సమీపంలో సంచలనం సృష్టించిన ఈ హత్య కేసును ఐడీఏ బొల్లారం పోలీసులు కేవలం రెండు రోజులలోనే ఛేదించి నిందితుడిని అరెస్ట్ చేశారు. ఐడీఏ బొల్లారం ఇన్స్పెక్టర్ రవీందర్ రెడ్డి వెల్లడించిన వివరాల ప్రకారం..నేపాల్‌కు చెందిన దీపన్ తప (26) అనే యువకుడు ఫిబ్రవరి 4వ తేదీన ఖాజిపల్లి గ్రామం జీఎంఆర్ కాలనీ సమీపంలోని నిర్మానుష్య ప్రాంతంలో తీవ్ర రక్తస్రావంతో మృతదేహంగా కనిపించాడు. స్థానికులు సమాచారం ఇవ్వడంతో వెంటనే పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలనలు చేపట్టి కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఈ కేసు దర్యాప్తులో భాగంగా అమీన్‌పూర్ డీఐ సత్యనారాయణ, పఠాన్ చేరు డీఐ రాజు, పోలీసు సిబ్బంది సాంకేతిక ఆధారాల సహాయంతో గొల్లగూడెంకు చెందిన వరకంటి దిలీప్ (26)ను నిందితుడిగా గుర్తించారు. శుక్రవారం మధ్యాహ్నం నిందితుడిని అదుపులోకి తీసుకుని విచారించగా అతడు తన నేరాన్ని అంగీకరించాడు. పోలీసుల విచారణలో తేలిన వివరాల ఇలా ఉన్నాయి నిందితుడు దిలీప్, మృతుడు దీపన్ తప గతంలో స్నేహితులు. మద్యం సేవించే సమయంలో జరిగిన గొడవ కారణంగా దీపన్‌పై దిలీప్ పగ పెంచుకున్నాడు. ఫిబ్రవరి 3వ తేదీ రాత్రి, మద్యం తాగుదామని నమ్మించి దీపన్‌ను తన స్కూటీపై నిర్మానుష్య ప్రాంతానికి తీసుకెళ్లాడు. అక్కడ ఇద్దరూ మద్యం సేవించిన అనంతరం దీపన్ మత్తులోకి జారుకున్న సమయంలో ముందస్తు పథకం ప్రకారం రాయితో తలపై బలంగా కొట్టి హత్య చేశాడు. హత్య అనంతరం ఎవరికీ అనుమానం రాకుండా మృతుడి మొబైల్ ఫోన్‌ను దారిలో విసిరివేసి అక్కడి నుంచి పరారైనట్లు పోలీసులు తెలిపారు. నిందితుడిని అరెస్ట్ చేసి న్యాయస్థానంలో హాజరుపర్చి రిమాండ్‌కు తరలిస్తున్నట్లు ఐడీఏ బొల్లారం ఇన్స్పెక్టర్ రవీందర్ రెడ్డి తెలిపారు.

## మున్సిపల్ ఎన్నికల్లో పీవో, ఏ పీవోల దే కీలక పాత్ర

### జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్.



నారాయణపేట ఫిబ్రవరి 6:(లోకల్ గ్రేడ్):మున్సిపాలిటీ ఎన్నికలలో పివో ఏపీఓల పాత్ర కీలక మని, ఈ నెల 11న జరిగే మున్సిపల్ ఎన్నికల పోలింగ్ కోసం మక్తల్ మున్సిపాలిటీకి కేటాయించబడిన పీవో,ఏపీ వోలకు మక్తల్ పట్టణంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో ఏర్పాటు చేసిన శిక్షణా శిబి రాన్ని శుక్రవారం జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సందర్శిం చారు. ఈ సందర్భంగా కలె క్టర్ మాట్లాడుతూ పంచా యతీ ఎన్నికలలో పనిచేసిన అనుభవంతో మున్సిపాలిటీ ఎన్నికలను కూడా సజావుగా నిర్వహించాలని సూచిం చారు. ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం పోలింగ్ ప్రక్రియను జరిపించాలని, పీవో లు హ్యాండ్ బుక్ ను పూర్తిగా చదివి అందులోని నియమ నిబంధనల గురించి అవగాహన కలిగి ఉండాల న్నారు. పంచాయతీ ఎన్నికల పోలింగ్ మధ్యాహ్నం వరకే ముగిసిందని, వెంటనే ఓట్ల లెక్కింపు ఉండేదని, కానీ మున్సిపల్ ఎన్నికల పోలింగ్ ప్రక్రియ ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఉంటుందని, ఓట్ల లెక్కింపునకు మధ్యలో ఒక రోజు గ్యాప్ ఉంటుందని ఆమె తెలిపారు. కాగా శుక్రవా రం నాటి శిక్షణ కు కొందరు పీవోలు, ఏపీవోలు నిర్ణీత సమయంలో హాజరు కాకపో వడంపై కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు. ఎన్నికల కమీ షన్ ఆదేశాల మేరకు అంద రూ నిబద్ధత తో పని చేయా ల్సిందేనని తేల్చి చెప్పారు. ఆలస్యంగా ఎంతమంది వచ్చారో పేర్లు రాసుకోవాలని మున్సిపల్ కమిషనర్ రాము లు కు సూచించారు. పోలింగ్ విధుల్లో పాల్గొనే వారికి ఈ నెల 7,8 తేదీలలో వారి వారి మున్సిపాలిటీ కేంద్రాలలోనే పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును వినియోగించుకునే అవకాశం కల్పించినట్లు కలె క్టర్ తెలిపారు. శిక్షణ కు ఆల స్యంగా వచ్చినట్లే ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రానికి కూడా రావద్దని, ఆ రోజు ఉదయం 9 గంటల వరకు మక్తల్ పట్టణంలోని మినీ స్టేడియంలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ ,రిసెప్షన్ కేంద్రానికి విధిగా చేరుకోవాల ని ఆమె ఆదేశించారు. పంచా యతీ ఎన్నికల మాదిరిగా ఈ ఎన్నికలలో దూర ప్రాంతాలకు వెళ్ళాల్సిన అవసరం ఉండ దని, మక్తల్ పట్టణ పరిధిలో కిలో మీటర్ లోపే పోలింగ్ కేంద్రాలు ఉంటాయని, మక్తల్ మున్సిపాలిటీ కి సంబంధించి మొత్తం 16 వార్డులకు గాను 38 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఎన్నికల కమీషన్ నిబంధనల ప్రకారం పోలింగ్ ప్రక్రియను విజయ వంతం చేయాలని కలెక్టర్ సూచిం చారు. ఈ కార్యక్రమంలో మక్తల్ మున్సిపల్ ఎన్నికల స్పెషల్ ఆఫీసర్ రాజేందర్ గౌడ్, తహాసిల్దార్ సతీష్ కుమార్, మున్సిపల్ కమిషనర్ శ్రీ రాములు, ఇంజినీర్,మేనేజర్,ఇతర అధికారులు పాల్గొన్నారు.

## నగర పాలక సంస్థ విధులను పకడ్బందీగా నిర్వహించాలి.. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టిల



ఖమ్మం:లోకల్ గైడ్:విధులలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలునగరంలో ప్రత్యేక పారిశుద్ధ్య డ్రైవ్ నిర్వహణ ప్రణాళిక తయారు చేయాలి చెత్త రవాణా వాహనాలకు జిపిఎస్, ఫ్యూయల్ సెన్సార్ ఏర్పాటుసిసి రోడ్ల, డ్రైయిన్ లను 100 శాతం గ్రౌండ్ చేయాలిఆస్తి పన్ను చెల్లించని భవనాలపై రెవెన్యూ రికవరీ యాక్ట్ చట్టం ప్రకారం చర్యలు4 వారాలలో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ నిర్మాణ పనులు పూర్తి చేయాలినగరపాలక సంస్థ సిబ్బంది తమ విధులను పకడ్బందీగా నిర్వహించాలని, విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి హెచ్చరించారు.జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ లోని ప్రజ్ఞ సమావేశం మందిరంలో ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పని తీరుపై సంబంధిత అధికారులతో శుక్రవారం సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ నగరంలో పారిశుధ్యం మరింత మెరుగు పడాల్సిన అవసరం ఉందని అన్నారు. ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్ కారణంగా కొంత మేర మంచి ఫలితాలు వచ్చాయని, మరొకసారి ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో ప్రత్యేక పారిశుద్ధ్య నిర్వహణకు ప్రణాళిక తయారు చేయాలన్నారు. చెత్త రవాణా వాహనాలకు జిపిఎస్, ఫ్యూయల్ సెన్సార్ తప్పనిసరిగా ఉండాలని అన్నారు. చెత్త వాహనాల మూవ్ మెంట్ రెగ్యులర్ గా మానిటరింగ్ చేయాలని కలెక్టర్ తెలిపారు. వాహనాలకు అవసరమైన మరమ్మత్తులు ఉంటే వెంటనే చేయించాలని, పారిశుధ్య కార్మికుల హాజరు నమోదులో ఎఫ్.ఆర్.ఎస్. విధానం అమలు చేయాలని కలెక్టర్ ఆదేశించారు.ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్ లో భాగంగా నగరంలో కనీసం 1000 ఓపెన్ ప్లాట్ లను గుర్తించి అక్కడ పిచ్చి మొక్కలు తొలగించాలని, చెత్త వేయకుండా చర్యలు తీసుకోవాలన్నారు. నగరంలో మీడియన్ లను రెగ్యులర్ గా క్లీన్ చేయాలని, డస్ట్ ఇబ్బంది రాకుండా చర్యలు చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. నగరంలో బ్రిడ్జి మీద ప్రచార హోర్డింగులు, పోస్టర్ లు అనుమతి లేకుండా పెట్టడానికి వీలు లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. బహిరంగ ప్రదేశాల్లో అనుమతి లేకుండా ఉన్న హోర్డింగులు, పోస్టర్లను తొలగించాలని, మరొకసారి అనుమతి లేకుండా పబ్లిక్ ప్రదేశాలలో పోస్టర్లు అతికిస్తే భారీ జరిమానాలు విధించడంతో పాటు కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. నగరపాలక సంస్థలో నూతనంగా కొనుగోలు చేస్తున్న 4 వాహనాలు త్వరగా డెలివరి వచ్చేలా చూడాలని అన్నారు. నగరంలో ప్రధాన రోడ్లలో డస్ట్ ఇబ్బంది లేకుండా, పేవ్ మెంట్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అన్నారు.ఖమ్మం నగరంలో మంజూరైన సిసి రోడ్ల, డ్రైయిన్ లను పూర్తి స్థాయిలో గ్రౌండ్ అయ్యేలా చూడాలని కలెక్టర్ ఆదేశించారు. సిసి రోడ్ల నిర్మాణం త్వరగా నాణ్యతతో పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని, పనుల పర్యవేక్షణకు డాష్ బోర్డు ఏర్పాటు చేయాలని, ఎఫ్.ఎస్.టీ.పి. మరమ్మత్తు పనులు చేపట్టాలని అన్నారు. అభివృద్ధి పనులలో ఎటువంటి నిర్లక్ష్యం చేయవద్దని, పనుల పురోగతిపై ప్రతివారం నివేదిక అందించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.మార్చి మొదటి వారం నాటికి ఫుట్ పాత్ పనులు పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. నగరంలో ప్రస్తుత ఆర్థిక సంవత్సరం పన్ను వసూలు కేవలం 32 శాతం మాత్రమే ఉందని, నోటీస్ లు జారీ చేసినప్పటికీ ఆస్తి పన్ను చెల్లించకపోతే వెంటనే సంబంధిత భవనాలపై రెవెన్యూ రికవరీ యాక్ట్ ప్రకారం చర్యలు తీసుకొని సీజ్ చేయాలన్నారు. నగరంలో డిఫాల్టర్ లను గుర్తించి వారికి వాటర్ సప్లై కట్ చేయాలని, ఇండ్లను, భవనాలను సీజ్ చేయాలని, ప్రత్యేక డ్రైవ్ చేపట్టి ఈ కార్యక్రమం అమలు చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. వాణిజ్య సముదాయాల ఆస్తిపన్ను వసూలు కూడా 33 శాతం మాత్రమే ఉందని, పన్ను కట్టని వ్యాపారస్తుల ట్రేడ్ లైసెన్సులు వెంటనే రద్దుచేయాలని కలెక్టర్ ఆదేశించారు.మున్సిపాలిటీకి పన్ను కట్టడం ప్రతి పౌరుడి బాధ్యత అని, పన్నుల వసూలుపై ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ అన్నారు. మీడియన్ మీద మొక్కలకు డ్రిప్ పైప్ లైన్ ద్వారా వాటర్ అందించాలని, పార్కులలో పచ్చదనం మెయింటైన్ చేసేందుకు వాటరింగ్ షెడ్యూల్ తయారు చేయాలని అన్నారు. నగరంలో నూతనంగా వేస్తున్న ఫుట్ పాత్ ఆక్రమణకు గురి కాకుండా చూడాలని, ఫుట్ పాత్ లపై ఎటువంటి ర్యాంప్ నిర్మాణాలకు కూడా అనుమతించవద్దన్నారు.రోడ్డు విస్తరణ జరిగే చోట తప్పనిసరిగా పేవ్ మెంట్ ఏర్పాటు చేయాలని అన్నారు.వాయు కాలుష్యానికి ముఖ్య కారణం రోడ్డు మీద ఉండే డస్ట్ కారణంగా ఉంటుందని, దీని నివారణకు మనవంతు చర్యలు తీసుకోవాలన్నారు. నగరంలో అక్రమ నిర్మాణాలను ఎట్టి పరిస్థితుల్లో అనుమతించవద్దని అన్నారు. నగరానికి త్రాగునీటి ఇబ్బందులు రాకుండా జాగ్రత్తలు పాటించాలని అన్నారు. అమృత్ 2.0 పథకం క్రింద చేపట్టిన త్రాగునీటి సరఫరా పనులు సకాలంలో పూర్తి చేయాలన్నారు. ప్రస్తుతం ఉన్న మోటార్ లలో అవసరమైన మరమ్మత్తులు చేస్తే విద్యుత్ బిల్లులు తగ్గుతాయని, ఈ పనులను 3 వారాల్లో పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. నగరంలో ఎస్.టి.పి. ల నిర్మాణానికి అవసరమైన భూములు ఫిబ్రవరి 15 నాటికి అప్పగిస్తామన్నారు.నగరంలో పెండింగ్ ఉన్న 1.6 కిలోమీటర్ల అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులను అదనపు లేబర్ పెట్టి 4 వారాల్లో పూర్తి చేయాలన్నారు. పైలెట్ ప్రాజెక్ట్ క్రింద నగరంలో ఉన్న కుక్కలను నగరానికి దూరంగా షెల్టర్ ఏర్పాటు చేసి తరలించాలని అన్నారు. నగరంలో వీధి కుక్కలకు ఎవరు ఫీడ్ చేయడానికి వీలు లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. కుక్కలకు అన్నం పెట్టడం వలన అలవాటుగా మారి, అన్నం దొరకని రోజు అవి దాడులకు పాల్పడుతున్నాయని, ఈ అంశం ప్రజలలో అవగాహన కల్పించాలని అన్నారు. నగరంలో ఎక్కడా డార్క్ ఏరియా ఉండకుండా లైటింగ్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశంలో ఖమ్మం మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, పబ్లిక్ హెల్త్ ఎస్ఇ రంజిత్, మునిసిపల్ ఇఇ కృష్ణలాల్, సహాయ మునిసిపల్ కమీషనర్ అనిల్ కుమార్, మునిసిపల్ ఇంజనీరింగ్, టౌన్ ప్లానింగ్, శానిటేషన్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సింథటిక్ రన్నింగ్ ట్రాక్ పనులు నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలి.. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

### సర్దార్ పటేల్ స్టేడియంలో క్రీడా సౌకర్యాలను యువత, విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి

### సింథటిక్ రన్నింగ్ ట్రాక్ నిర్మాణంతో పాటు, నిర్వహణకు పక్కా ప్రణాళిక



ఖమ్మం :లోకల్ గైడ్:ఖమ్మం జిల్లాను క్రీడారంగం నందు ముందంజలో నిలిపేందుకు సర్దార్ పటేల్ స్టేడియంలో ఏర్పాటవుతున్న సింథటిక్ రన్నింగ్ ట్రాక్, వివిధ రకాల క్రీడ వసతులను యువత, విద్యార్థులు సద్వినియోగం చేసుకొని రాష్ట్ర, జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరచాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పిలుపునిచ్చారు.నగరంలోని సర్దార్ పటేల్ స్టేడియంలో 8 కోట్ల 50 లక్షల అంచనా వ్యయంతో నూతనంగా ఏర్పాటుచేస్తున్న సింథటిక్ రన్నింగ్ ట్రాక్ నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ శు క్రవారం తనిఖీ చేశారు. మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, నగర మేయర్ పునుకొల్లు నీరజ లతో కలిసి స్టేడియంలో 50 లక్షలతో వ్యయంతో నూతనంగా నిర్మించిన టేబుల్ టెన్నిస్ హాల్ ను సందర్శించి, సమకూర్చిన క్రీడా సౌకర్యాలను జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పరిశీలించారు. అంతర్జాతీయ ప్రమాణాలతో అత్యాధునికంగా ఏర్పాటు చేస్తున్న సింథటిక్ రన్నింగ్ ట్రాక్ ను క్షేత్రస్థాయిలో తిరుగుతూ పనుల నాణ్యతను క్షుణ్ణంగా పరిశీలిస్తూ, కలెక్టర్ పలు సూచనలు చేశారు. ట్రాక్ లెవెల్ ఫెన్సింగ్, బాండింగ్, లైన్ మార్కింగ్, ఐఎస్ఓ నిబంధనల ప్రకారం పనులు, వర్షపునీరు నిల్వ ఉండకుండా వన్ సైడ్ కార్ఫోచాంబర్స్, సరిపడా వెలుతురు ఉండే విధంగా హైమాస్ లైట్లు అమర్చాలని, స్టేడియంలో పచ్చదనం పెంచేందుకు విస్తరించి పెరిగే పోగాడ మొక్కలను నాటాలని, స్టేడియం చెక్కు చెదరకుండా నిర్మాణ పనులు ఎక్కడా నాణ్యత లోపాలు లేకుండా, నిర్ణీత కాలవ్యవధిలో పూర్తి చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ యువతను క్రీడల వైపు ప్రోత్సహించడమే ప్రభుత్వ ప్రధాన ఉద్దేశమని అన్నారు. సర్దార్ పటేల్ స్టేడియాన్ని ఆధునిక క్రీడా వసతులతో సమగ్రంగా అభివృద్ధి చేసి, జిల్లాను క్రీడా హబ్‌గా తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్మిస్తున్న సింథటిక్ రన్నింగ్ ట్రాక్ పూర్తైతే జిల్లాలోని క్రీడాకారులు రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించే అవకాశాలు మరింత మెరుగు పడుతాయని అన్నారు. స్టేడియంలో అందుబాటులో ఉన్న టేబుల్ టెన్నిస్ హాల్, రన్నింగ్ ట్రాక్, ఇతర క్రీడా సదుపాయాలను యువత, విద్యార్థులు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. నిర్మాణంతో పాటు నిర్వహణ కూడా కీలకమని పేర్కొంటూ, సింథటిక్ ట్రాక్ నిర్వహణకు పక్కా ప్రణాళిక రూపొందించి దీర్ఘకాలం క్రీడాకారులకు ఉపయోగపడేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.క్రీడల ద్వారా శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయని, ఖమ్మం యువత క్రీడా రంగంలో ఉన్నత శిఖరాలను అధిరోహించేలా అన్ని విధాలా సహకారం అందిస్తామని, భవిష్యత్తులో జిల్లా నుంచి మంచి క్రీడాకారులు వస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. జిల్లాలో క్రీడలు మరింత పెరగాల్సిన అవసరం ఉందని, ప్రభుత్వం సైతం క్రీడలకు ప్రాధాన్యత కల్పిస్తూ అనేక మౌళిక సదుపాయాలు కల్పిస్తున్నమని, గ్రామీణ ప్రాంతాల నుంచి నైపుణ్యం గల క్రీడాకారులు బయటకు రావాలని ఆకాంక్షిస్తూ అవసరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. సర్దార్ పటేల్ స్టేడియం అభివృద్ధికి ఎటువంటి అవసరాలు ఉన్న తమ దృష్టికి తీసుకుని రావాలని అధికారులకు సూచించారు. ఖమ్మం నగరంలో క్రీడల అభివృద్ధికి తమ వంతు కృషి చిత్తశుద్ధితో చేస్తామని అన్నారు.క్రీడల ద్వారా జీవితంలో ముఖ్యమైన పాఠాలు నేర్చుకోవచ్చుని, స్వీయ నియంత్రణ, టీం స్పిరిట్, ఓటమి నుంచి కోలుకొని విజయం వైపు కొనసాగడం వంటి అనేక మంచి గుణాలు నేర్పిస్తుందని అన్నారు. ప్రతి రోజు కొంత సమయం క్రీడలకు కేటాయించాలని కలెక్టర్ అన్నారు. ప్రజల ఆర్థిక అభివృద్ధితో పాటు వారి మానసిక ఉల్లాసం, శారీరక ఎదుగుదలకు దోహదపడే క్రీడలను మన జిల్లాలో ప్రోత్సహించడం సంతోషంగా ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా యువజన, క్రీడల శాఖ అధికారి టి. సునీల్ రెడ్డి, మున్సిపల్ ఎస్ఈ రంజిత్, ఈఈ కృష్ణలాల్, డిఈ నవీన్, మునిసిపల్ ఉద్యానవన అధికారిణి రాధిక, క్రీడాకారులు, కోచ్ లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మావుటూరులో టీడీపీ వార్డు సభ్యుడు మృతి



పెనుకొండ ఫిబ్రవరి 5:పెనుకొండ మండలం మావటూరు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ వార్డు సభ్యులు బి.ఆర్. హనుమంతప్ప మరణించారు. శుక్రవారం ఈ విషయం తెలుసుకున్న బీసీ సంక్షేమ శాఖ, జౌళి శాఖ మంత్రి సవిత భర్త వెంకటేశ్వరరావు మృతుడి నివాసానికి వెళ్లి భౌతిక దేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. అలాగే మృతుడి కుటుంబానికి తక్షణ ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో పెనుకొండ కన్వీనర్ ఈశ్వర్ ప్రసాద్, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కల్లితండాలో నూతన బోరు వేయించిన మంత్రి సవిత



గోరంట్ల ఫిబ్రవరి 5: గోరంట్ల మండలం కల్లితండా గ్రామంలో వీర జవాన్ మురళీ నాయక్ సమాధి వద్ద తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపారు. మంత్రి సవిత ఆదేశాలతో శుక్రవారం గోరంట్ల టీడీపీ నాయకులు వీర జవాన్ మురళీ నాయక్ సమాధి వద్ద నూతన బోరు వేయించారు. బోరులో పుష్కలంగా నీరు పడటంతో గ్రామస్తులందరూ హర్షం వ్యక్తం చేస్తున్నారు. ప్రజల కష్టాలను గుర్తించి వెంటనే స్పందించిన మంత్రి సవితకి కల్లితండా గ్రామస్తులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గోరంట్ల మండల టీడీపీ కన్వీనర్ గుత్తా బాలకృష్ణ చౌదరి, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పుట్టిన ఊరి రుణం తీర్చుకుంటున్న విద్యుత్ శాఖ ఉద్యోగి: రూ. 21,000 విరాళం

**శాసనసభ్యులు అమిలినేని సురేంద్ర బాబు పిలుపు తో స్పందిస్తున్న గ్రామస్తులు..**






కళ్యాణదుర్గం 6:పాఠశాల అభివృద్ధి కోసం నేను సైతం అంటున్న... లైన్ మెన్ ప్రసాద్.శెట్టూరు (మాకొడికి):తాను పుట్టిన ఊరు.. చదువుకున్న పాఠశాల అభివృద్ధి పథంలో పయనించాలనే సంకల్పంతో మాకొడికి గ్రామ నివాసి, విద్యుత్ శాఖ ఉద్యోగి తన వంతు సాయం అందించి అందరికీ ఆదర్శంగా నిలిచారు. మాకొడికి గ్రామంలోనే జూనియర్ లైన్ మ్యాన్ (జే.ఎల్.ఎం) గా విధులు నిర్వహిస్తున్న ముత్తరాసి ప్రసాద్, స్థానిక పాఠశాల అభివృద్ధి కోసం రూ.21,000/- (ఇరవై ఒక్క వేల రూపాయలు) విరాళంగా అందజేశారు.సొంత గ్రామంపై మమకారంగ్రామ ప్రజలు పాఠశాల అభివృద్ధిలో భాగస్వాములు కావాలనే పిలుపునకు స్పందించిన ప్రసాద్, శనివారం పాఠశాల ప్రధానోపాధ్యాయులను కలిసి నగదును అందజేశారు. ప్రభుత్వ ఉద్యోగంలో ఉంటూ, నిరంతరం గ్రామంలో ప్రజలకు అందుబాటులో ఉండే ఆయన, విద్యార్థుల సౌకర్యాల కోసం తన వంతు బాధ్యతగా ఈ ఆర్థిక సాయం ప్రకటించడం విశేషం."నేను పుట్టి పెరిగిన ఈ ఊరి పాఠశాల బాగుంటే, మన పిల్లల భవిష్యత్తు బాగుంటుంది. నా వంతుగా ఈ చిన్న సాయం చేయడం నా బాధ్యతగా భావిస్తున్నాను."ముత్తరాసి ప్రసాద్, జే.ఎల్.ఎందాత: ముత్తరాసి ప్రసాద్ (జే.ఎల్.ఎం, విద్యుత్ శాఖ)విరాళం: రూ. 21,000/-ఉద్దేశ్యం: మాకొడికి ఉన్నత పాఠశాల అభివృద్ధి.

**అభినందనల జల్లు :**

ఒకవైపు విద్యాశాఖ అధికారులు, మరోవైపు గ్రామస్థులు భారీగా విరాళాలు ఇస్తున్న తరుణంలో, గ్రామంలోనే పని చేస్తున్న ఉద్యోగి ప్రసాద్ స్పందించడం పట్ల పాఠశాల సిబ్బంది మరియు గ్రామస్తులు ఆయనను ప్రత్యేకంగా అభినందించారు. ఆయన సేవా గుణం ఇతర ప్రభుత్వ ఉద్యోగులకు స్ఫూర్తినిస్తుందని గ్రామ ప్రజలు కొనియాడారు.

## లేబర్ కోడ్స్ రద్దు చేయాలి జంగారెడ్డిగూడెం సిఐటియు ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం



ఏలూరు జిల్లా, జంగారెడ్డిగూడెం, ఫిబ్రవరి 6 ఫిబ్రవరి 6 జంగారెడ్డిగూడెం టౌన్‌లోని పుచ్చలపల్లి సుందరయ్య ప్రజాసంఘాల కార్యాలయంలో సిఐటియు ఆధ్వర్యంలో లేబర్ కోడ్స్‌కు వ్యతిరేకంగా రౌండ్ టేబుల్ సమావేశంఉదయం 10 గంటలనుండి మధ్యాహ్నం 12 గంటల వరకు నిర్వహించడం జరిగింది.ఈ సమావేశంలో ఏఐటియుసి, ఐఎఫ్‌టియు, సిపిఎం, సిపిఐతో పాటు వివిధ ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.ఈ రౌండ్ టేబుల్ సమావేశానికి ఏఐటియుసి మండల కార్యదర్శి కే. వసంతరావు అధ్యక్షత వహించారు.సమావేశంలోసిఐటియు మండల కన్వీనర్ పసలా సూర్యారావు,ఐఎఫ్‌టియు జిల్లా అధ్యక్షులు కేవీ రమణ,సిపిఎం మండల కమిటీ సభ్యులు జి. సూర్యకిరణ్,సిపిఐ మండల కార్యదర్శి జంపన వెంకటరమణ రాజుమాట్లాడారు.వక్తలు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్స్ కార్మికుల హక్కులను పూర్తిగా హరించేలా ఉన్నాయని తీవ్రంగా విమర్శించారు.రోజుకు 8 గంటల పనిని 12 గంటలకు పెంచడం, ఉద్యోగ భద్రతను కూల్చివేయడం,ట్రేడ్ యూనియన్ల హక్కులను పరిమితం చేయడం, సమ్మె హక్కును హరించడం,కాంట్రాక్ట్ కార్మిక విధానాన్ని విస్తరించడం వంటి చర్యలు కార్మికుల జీవితాలపై తీవ్ర ప్రభావం చూపుతాయని తెలిపారు.లేబర్ కోడ్స్ వల్ల పీఎఫ్, ఈఎస్ఐ, గ్రాట్యుటీ, పెన్షన్ హక్కులు బలహీనమవుతాయని,కనీస వేతనాలపై స్పష్టత లేకుండా పోతుందని హెచ్చరించారు.కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం వాళ్ళ హక్కులను కాలరేసే విధంగా ఉన్నటువంటి లేబర్ కోడ్స్‌ను పూర్తిగా రద్దు చేయాలని,8 గంటల పని విధానం కొనసాగించాలని,కనీస వేతనం రూ.26,000 అమలు చేయాలని,కాంట్రాక్ట్ విధానాన్ని తగ్గించాలనిడిమాండ్ చేశారు.ఈ నేపథ్యంలో 2026 ఫిబ్రవరి 12న జరిగే దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలనికార్మికులు, ఉద్యోగులు, ప్రజాసంఘాల నాయకులు ఐక్యంగా పాల్గొనాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలోసిఐటియు పట్టణ నాయకులు సిహెచ్ మాణిక్యాలరావు , పట్టణ నాయకులు వంగా గోపి, మునిసిపల్ జిల్లా అధ్యక్షులు బి. బాలరాజు,సత్యనారాయణ, ఆరేటి రామచంద్రరావు, జి. సత్యనారాయణ , స్టాలిన్‌బి. నాని, ఆశీర్వాదం, యు. శ్రీను, జే. రాంబాబు,చందా తిరుపతిరావు, చిలంతల రాజుల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల అభివృద్ధికి టీడీపీ సీనియర్ నాయకుడి చేయూత: రూ. 25,000 విరాళం



కళ్యాణదుర్గం ఫిబ్రవరి 6:శాసనసభ్యులు సురేంద్ర బాబు పిలుపు.తో పాఠశాల అభివృద్ధి కి విరాళం ఇచ్చేందుకు క్యూ కడుతున్న మాకొడికి గ్రామస్తులు.శెట్టూరు ,మాకొడికి,స్థానిక శాసనసభ్యులు సురేంద్ర బాబు పిలుపు మేరకు మాకొడికి ఉన్నత పాఠశాల అభివృద్ధికి విరాళాల ప్రవాహం కొనసాగుతోంది. ఈ క్రమంలో మాకొడికి గ్రామ టీడీపీ సీనియర్ నాయకులు యల్లప్ప తన ఉదారతను చాటుకున్నారు. పాఠశాల మౌలిక వసతుల కల్పన కోసం తన వంతు సహాయంగా రూ. 25,000/- (ఇరవై ఐదు వేల రూపాయలు) నగదును విరాళంగా అందజేశారు.గ్రామ ప్రజల సమక్షంలో విరాళం అందజేతగ్రామస్తులందరినీ సమన్వయం చేస్తూ, పాఠశాల బాగు కోసం యల్లప్ప స్వయంగా ముందుకు రావడం విశేషం.గ్రామ ప్రజలతో కలిసి పాఠశాలకు చేరుకున్న ఆయన, సదరు విరాళాన్ని ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు కి అందజేశారు."మన ఎమ్మెల్యే సురేంద్ర బాబు విద్యకు ఇస్తున్న ప్రాధాన్యతను చూసి స్ఫూర్తి పొంది, మా ఊరి పాఠశాల అభివృద్ధిలో భాగస్వామినయ్యాను. విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించడమే మా లక్ష్యం."యల్లప్ప, సీనియర్ నాయకులుకథన విశేషాలు:దాత,యల్లప్ప (టీడీపీ సీనియర్ నాయకులు, మాకొడికి)విరాళం మొత్తం: రూ. 25,001/-లబ్ధిదారు: మాకొడికి ఉన్నత పాఠశాలస్ఫూర్తి.ఎమ్మెల్యే సురేంద్ర బాబు అభివృద్ధి పిలుపుహర్షం వ్యక్తం చేసిన గ్రామస్థులు:గ్రామ అభివృద్ధిలో ఎప్పుడూ ముందుండే యల్లప్ప, పాఠశాల కోసం ఇంత పెద్ద మొత్తాన్ని అందించడం పట్ల గ్రామస్థులు మరియు పాఠశాల సిబ్బంది సంతోషం వ్యక్తం చేశారు. ఆయనను గ్రామ ప్రజలు, ఉపాధ్యాయ బృందం ఘనంగా అభినందించారు.

## జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి ని మర్యాదపూర్వకంగా కలిసిన రాజబాబు



ఏలూరు జిల్లా, ఏలూరు, ఫిబ్రవరి 6 ఏలూరు నగరపాలక సంస్థలో మెప్మా (పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ) ప్రాజెక్ట్ డైరెక్టర్ గా ఎం. రాజబాబు గురువారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టరేట్ లో గురువారం జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి ని పూల మొక్కను అందించి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ ద్వారా నిర్దేశిత లక్ష్యాలను సాధించాలన్నారు. రాజాబాబు విజయవాడలోని రాష్ట్ర పౌర సరఫరాల శాఖలో ఆడిట్ మేనేజర్ గా పనిచేస్తూ ఏలూరు నగరపాలక సంస్థలో మెప్మా (పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ) ప్రాజెక్ట్ డైరెక్టర్ గా ఎం. రాజబాబు నియమింపబడ్డారు.

## రైతాంగానికి తీవ్ర నష్టం కలిగించే అమెరికాతో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం రద్దు చేయాలి

**ఏకపక్ష ఫ్రీ ట్రేడ్ అగ్రిమెంట్ కు ఎం. నాగులపల్లిలో పాడి, మొక్కజొన్న రైతులు తీవ్ర నిరసన..**

**మోడీ, ట్రంప్ దిష్టిబొమ్మలు దహనం చేసి అన్నదాతలు ఆగ్రహం.**




ఏలూరు జిల్లా, ద్వారకాతిరుమల, ద్వారకాతిరుమల (ఎం.నాగులపల్లి) ఫిబ్రవరి 6: మన వ్యవసాయాన్ని దెబ్బతీసి రైతాంగానికి తీవ్రంగా నష్టం కలిగించే అమెరికాతో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాన్ని తక్షణమే రద్దు చేయాలని, మన వ్యవసాయాన్ని కాపాడాలని,రైతాంగాన్ని రక్షించాలని డిమాండ్ చేస్తూ ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో ద్వారకాతిరుమల మండలం ఎం.నాగులపల్లి లోని పాల కేంద్రం వద్ద పాడి రైతులు,మొక్కజొన్న రైతులు శుక్రవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. ట్రంప్, మోడీ దిష్టిబొమ్మ దహనం చేసి అన్నదాతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. మన వ్యవసాయాన్ని నాశనం చేసే అమెరికాతో వాణిజ్య ఒప్పందాన్ని వద్దు అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి కె. శ్రీనివాస్, జిల్లా అధ్యక్షులు కట్టా భాస్కరరావు మాట్లాడుతూ కేంద్ర మోడీ ప్రభుత్వం అమెరికాకు లొంగిపోయి ఏకపక్షంగా అమెరికాతో ఫ్రీ ట్రేడ్ అగ్రిమెంట్ చేసుకున్నదని విమర్శించారు. ఈ అగ్రిమెంట్ అమలు అయితే అమెరికా నుండి మొక్కజొన్న, పత్తి, సోయాబీన్, పండ్లు,కూరగాయలు తదితర పంటలు, పాలు, పాల పదార్థాలు ఎలాంటి దిగుమతి సుంకాలు లేకుండా పెద్ద ఎత్తున మన దేశంలోకి దిగుమతి అవుతాయని ఆందోళన వ్యక్తం చేశారు. అమెరికాలో వ్యవసాయ రంగానికి అక్కడి ప్రభుత్వం 50% సబ్సిడీ ఇస్తుందని, మన మనదేశంలో మన వ్యవసాయ రంగానికి భారత ప్రభుత్వం 3% శాతం మాత్రమే సబ్సిడీ ఇస్తుందని చెప్పారు. మన దేశ వ్యవసాయ ఉత్పత్తి ఖర్చులతో పోల్చితే అమెరికా వ్యవసాయ ఉత్పత్తి ఖర్చులు చాలా చౌక అని అన్నారు. చౌకగా ఉత్పత్తి అయిన అమెరికా వ్యవసాయ ఉత్పత్తులు ఈ ఒప్పందంతో మనదేశంలోకి విచ్చలవిడిగా వస్తాయన్నారు. మన రైతాంగం పండించిన పంటలు అమ్ముకునే దారి లేక దివాళా తీస్తారని ఆవేదన వ్యక్తం చేశారు. 65% జనాభా ఆధారపడి ఉన్న మన వ్యవసాయ రంగం చతికిలబడుతుందన్నారు. దేశంలోని 9 కోట్ల మంది పాడి రైతులు దివాలా తీస్తారన్నారు. మనదేశంలోకి వచ్చే వస్తువులపై ఎలాంటి పన్నులు ఉండవన్నారు. మన దేశం నుండి అమెరికాకు ఎగుమతి అయ్యే వస్తువుల పైన 18 శాతం పన్నులు అమెరికా విధిస్తుందని చెప్పారు. మన ఎగుమతులు నిలిచిపోతాయని, మనదేశంలోకి దిగుమతులు ఇబ్బడి ముబ్బడిగా వచ్చి మన వ్యవసాయం సర్వనాశనం అవుతుందని అందుకే ఈ ఒప్పందాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని, ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం అమెరికాతో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాన్ని రద్దు చేసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రైతాంగాన్ని సమీకరించి పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం మండల కార్యదర్శి గుర్రం రాంబాబు, పాల రైతులు, మొక్కజొన్న రైతులు గారపాటి సత్యనారాయణ, మద్దిపాటి వెంకటేశ్వరరావు, భీమడోలు ధర్మరాజు, పోలుకొండ నాగరాజు, పదిలం కృష్ణారావు, వీరవల్లి పండు తదితరులు పాల్గొన్నారు.

## దళితుల భూ సమస్యలు పరిష్కరించండి కళ్యాణదుర్గం ఆర్డీఓ ను కోరిన సాకే హరి



దళితుల భూ సమస్యలు పరిష్కరించాలని ఎస్సీ ,ఎస్టీ సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు సాకే హరి కోరారు.శుక్రవారం కళ్యాణదుర్గం ఆర్డీఓ వసంత బాబును దళిత భూ బాధితులతో కలసి సమస్యలు పరిష్కరించాలని సాకేహరి వినతి పత్రం అందజేశారు.అనంతరం సాకే హరి విలేకరులతో మాట్లాడుతూ.. రెవెన్యూ డివిజన్ పరిధిలోని మల్లిపల్లి,రాంపురం,చిన్నంపల్లి, మల్లాపురం ,వెంకటాంపల్లి, కూరాకులపల్లి గ్రామాల దళితుల భూ సమస్యలు ఎన్నో ఏళ్లుగా పరిష్కారానికి నోచుకోక పెండింగ్ లో ఉన్న వాటిని వెంటనే పరిష్కరించాలన్నారు. ఇప్పటికే బాధితులు తహసీల్దార్,ఆర్డిఓ,జిల్లా కలెక్టర్ ల దృష్టికి తీసుకెళ్లిన సమస్యలు పరిష్కారం కాకపోవడం బాధాకరమన్నారు.అధికారులు మాత్రం కార్యాలయాల చుట్టూ తిప్పుకోవడంతో అనేక ఇబ్బందులకు గురవుతున్నారన్నారు.ఏళ్ల తరబడి కాలయాపనతో కబ్జాదారులు దర్జాగా భూములు ఆక్రమించుకుంటూ బాధితులు భయపెట్టడం జరుగుతోందన్నారు.సాగులో ఉంటే ఆన్ లైన్ తొలగిస్తారు. రికార్డుల్లో ఉంటే సాగులోకి రానికుండా దౌర్జన్యం చేస్తున్నారని తెలిపారు.ఇప్పటికైనా దళిత భూ సమస్యలను గుర్తించి సత్వర పరిష్కారానికి మార్గం చూపాలని లేదంటే పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామన్నారు. కార్యక్రమంలో జేఏసీ తాలూకా అధ్యక్షులు చెలిమప్ప.మరియు కంబదూరు,కళ్యాణదుర్గం మండల అధ్యక్షులు కురాకులపల్లి గోపాల్. మల్లీపల్లి మధు.నాయకులు ఎనుముల మల్లేష్.మాధవ.రామ్ మోహన్.నాగభూషణ.భూ బాధితులు గౌరమ్మ, మల్లికార్జున.వన్నూర్ స్వామి.చెన్నప్ప.వెంకటేష్.అంజినమ్మ.లక్ష్మీదేవి.సులోచన తదితరులు పాల్గొన్నారు.

## 6 వార్డులో కాంగ్రెస్ అభ్యర్థి కాటం అనిత ప్రచారం..



దేవరకద్ర: దేవరకద్ర మున్సిపాలిటీ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నుంచి 6 వార్డు కౌన్సిలర్ గా పోటీ చేస్తున్న కాటం అనిత, శుక్రవారం జోరుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఎన్నికల్లో ప్రజలు చేతి గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని ఆమె కోరారు. తనను గెలిపిస్తే ఈ వార్డు అభివృద్ధికి కృషి చేస్తాననిఆమె చెప్పారు. వాడ వాడకు తిరుగుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## 11 వార్డులో కాంగ్రెస్ అభ్యర్థి అమృత వర్మ ప్రచారం..

దేవరకద్ర దేవరకద్ర మున్సిపాలిటీ కేంద్రంలో 11 వార్డ్ కౌన్సిలర్గా కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేస్తున్న



అమృత వర్మ, శుక్రవారం జోరుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఎన్నికల్లో ప్రజలు చేతి గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని ఆయన కోరారు. తనను గెలిపిస్తే ఈ వార్డు అభివృద్ధికి కృషి చేస్తానని ఆయన చెప్పారు. వాడ వాడకు తిరుగుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో ఓబీసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీనివాసులు, అర్జున్ చారి,కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పవిత్రమైన తిరుమల లడ్డూని కల్తీ చేసి మహాపాపం చేసిన వైసిపి నాయకులు!!

కళ్యాణదుర్గం

జనసేన ఇంచార్జ్ బాల్యం రాజేష్.




కళ్యాణదుర్గం ఫిబ్రవరి 6:జనసేన పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు.గత వైసిపి ప్రభుత్వ హయంలో తిరుమల లడ్డులో జరిగిన అవినీతి, కల్తి గురించి ఈరోజు కళ్యాణదుర్గం నియోజకవర్గ జనసేన పార్టీ ఆధ్వర్యంలో ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగింది.ఈ ప్రెస్ మీట్ లో స్థానిక జనసేన నాయకులతో కలిసి కళ్యాణదుర్గం నియోజకవర్గ జనసేన ఇంచార్జ్ బాల్యం రాజేష్ మాట్లాడుతూ..రసాయనాలతో తిరుమల లడ్డూ ప్రసాదం తయారు చేసి వైసీపీ మహాపరాధం చేసింది. సిట్ నివేదికలో అంశాలను జంతు కొవ్వు లేదు అని ఆ నివేదికలో ఎక్కడా పేర్కొనలేదు. లడ్డూలో వినియోగించిన నెయ్యి అసలు నెయ్యే కాదు రూ.400 కి కిలో నువ్వుల నూనె దొరకదు. అలాంటిది ఆవు నెయ్యి ఎలా ఇచ్చారు? వైసీపీ పాలనలో తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి లడ్డూ ప్రసాదంలో ఉపయోగించిన నెయ్యి అసలు నెయ్యే కాదని సిట్ తేల్చింది. రసాయనాలు, పామాయిల్ ఉపయోగించి తయారు చేసిన నూనెతో లడ్డూలు తయారు చేసి శ్రీవారి భక్తుల మనోభావాలను దెబ్బ తీశారు. కాసులకు కక్కుర్తిపడి వైసీపీ నాయకులు తిరుమలలో అపచారం చేశారు. నిబంధనలు అడ్డగోలుగా మార్చేసి టన్నుల కొద్ది కల్తీ నెయ్యి కొనుగోలు చేసి ప్రసాదాల్లో కలిపేశారు. రూ.400కి కిలో నాణ్యమైన నువ్వుల నూనె దొరకదు. అలాంటింది నెయ్యి ఎక్కడ నుంచి దొరుకుతుంది. అధికారంలో ఉన్నప్పుడు చేయాల్సిందంతా చేసి ఇప్పుడు బొంకు మాటలు మాట్లాడుతున్నారు. తమకేమీ తెలియదన్నట్లు అబద్ధాలు, బుకాయింపులతో తప్పించుకునే ప్రయత్నాలు చేస్తున్నారు. వైసీపీ చేసిన అపరాచాలను ప్రజలు అన్ని గమనిస్తూ ఉన్నారు. వైసిపి ఐదేళ్ల పాలనలో 1.61 కోట్ల కిలోల నెయ్యి కొనుగోలు చేస్తే అందులో 60 లక్షల కిలోలు కల్తీ నెయ్యి అయింది ఇది వాస్తవం. ఈ కల్తీ నెయ్యితో 20 కోట్ల శ్రీవారి లడ్డు తయారు చేసి ఘోర అపచారం చేశారు అని తెలిపారు.కళ్యాణదుర్గం నియోజకవర్గ జనసేన పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రెస్ మీట్ లోని ముఖ్యమైన అంశాలు.రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమాలతో కూడిన పరిపాలన నడుస్తుంటే ఓర్వలేక గతంలో తాము చేసిన ఘోరాలు బయటకు వస్తుంటే జగన్ భయపడి తప్పుడు రాజకీయాలకు సిద్ధపడ్డాడు. తిరుమల లడ్డూలో కల్తీ నెయ్యి వాడారు అనేది ముమ్మాటికీ నిజం. సిట్ నివేదిక స్పష్టంగా చెబుతున్నా కూడా బుకాయిస్తున్నారు.ఎన్.డి.డి.బి. ఇచ్చిన రిపోర్టులో జంతు కొవ్వు ఆనవాళ్ళు ఉన్నాయని చెప్పారు. ఆ విషయం బయటకు వచ్చాక ప్రభుత్వం విచారణ చేపట్టింది. విచారణలో కూడా కల్తీ నెయ్యి వాడారు అని తేలింది.ప్రభుత్వం కచ్చితంగా దోషులను చట్టం ముందు నిలబెడుతుంది. దాన్ని డైవర్ట్ చేసేందుకే అంబటి రాంబాబును జగన్ ఒక పావుగా వాడుకున్నారు.సి.బి.ఐ. మాకు క్లీన్ చిట్ ఇచ్చేసింది ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ క్షమాపనలు చెప్పాలి అంటూ జగన్ గోల చేస్తున్నారు. ఎక్కడ క్లీన్ చిట్ ఇచ్చిందో చూపించండి. ఆ నివేదిక చూస్తే జనం మీ చెంపలు వాయగొడతారు.ప్రజలకు వాస్తవాలు తెలియచేసేలా ఒక ఫ్లెక్స్ వేయగానే గగ్గోలుపెడుతున్నారు అంటే వీళ్ళకు భయం ఏ స్థాయిలో పుట్టిందో జనానికి అర్థమయింది.ఫ్లెక్సీ వేస్తే గోల చేస్తున్న జగన్ వైసీపీ సిద్ధం సభల్లో చంద్రబాబు, పవన్ కళ్యాణ్ పోలిన బొమ్మలు పెట్టి వాటిని వైసీపీ గంజాయి బ్యాచ్ తో కొట్టించి, కాళ్లతో తన్నించినపుడు ఏమైందో నీ సంస్కారం, మీ విలువలు. అప్పుడు రాక్షసానందం పొందింది జగన్ కాదా అని అడుగుతున్నాము.ఆ ఫ్లెక్స్ లో వాస్తవాలు ప్రజలకి చెప్పేలా ఉండటంతో జగన్ అర్జెంట్ గా సంస్కారం గుర్తుకు వచ్చింది.అంబటి రాంబాబు తిట్టినవి తిట్లే కాదు అవి బూతులే కాదు అంటూ జగన్ సర్టిఫికేట్ ఇస్తున్నాడు అంటే అతను మానసికంగా ఎంత దిగజారిపోయాడో తెలుస్తోంది. లండన్ మందులు కూడా పని చేయడం లేదు. డోస్ పెంచాల్సిన అవసరం ఉంది.జగన్ కి బూతులు అంటే మహా ఇష్టం అవే పవిత్ర వాక్యాలు మాదిరి వినిపిస్తాయి. అంబటి రాంబాబు, కొడాలి నాని, జోగి రమేశ్, వంశీ, పేర్ని నాని వాడే బూతులు ఆయనకు వినసొంపుగా ఉంటాయి.జగన్ దిగజారుడుతనం ఏ స్థాయిలో ఉంటుందంటే ఆయన తన సొంత చెల్లెలు పసుపు చీర ధరిస్తే కూడా ఓర్చుకోలేక అవాకులు చెవాకులు మాట్లాడించి అతని రోత మీడియాలో చెండాలపు రాతలు రాయించాడు. అలాంటి నీచ మనస్తత్వం ఉన్న వ్యక్తికి సభ్య సమాజంలో తిరిగే అర్హత ఉందా అంబటి రాంబాబు అనే వ్యక్తి సంస్కారం ఉన్నవాడు అంట. నిజమే రాష్ట్రం అంతా అతన్ని ట్రిపుల్ ఎక్స్ రాంబాబు అంటారు. ట్రిపుల్ ఎక్స్ రాంబాబు అని జగన్ ఇచ్చిన సర్టిఫికేట్ కాదు సంజనా, సుకన్యా ఇచ్చారు. ఆ సర్టిఫికేట్ కి జగన్ కూడా అండార్స్ మెంట్ ఇచ్చాడు. అంటే రాంబాబు ట్రిపుల్ ఎక్స్ పెర్ఫార్మెన్స్ బాగా నచ్చి ఉంటుంది.పైగా రాంబాబుని కాపు టైగర్ అని పొగిడి కాపు సామాజిక వర్గాన్ని అవమానించారు. కాపు కుల ప్రతిష్టను నిలబెట్టే పని ఒకటైనా రాంబాబు చేశాడా? పైగా రాంబాబు అనే వ్యక్తి కాపులను తీవ్రంగా అవమానించిన వాడు. కాపులు తాగుబోతులు, తిరుగుబోతులు అంటూ తిట్టినవాడు ఈ రోజు కాపు టైగర్ ఎలా అయ్యాడు.సి.కె.నాయుడు మన దేశ క్రికెట్ జట్టు మొదటి టెస్ట్ కెప్టెన్ కూర్మా వెంకటరెడ్డి నాయుడు మద్రాసు ప్రెసిడెన్సీ ముఖ్యమంత్రిగా చేశారు. కోడి రామ్మూర్తి గొప్ప మల్లయోధుడు. తోట నరసయ్య నాయుడు బ్రిటిష్ వాళ్ళను ఎదిరించి మచిలీపట్నం కోనేరు సెంటర్లో స్వరాజ్ జెండా ఎగరవేసిన స్వతంత్ర సమరయోధుడు. గన్నబత్తుల పెదతాత దానశీలి ఇలాంటి మహానుభావులు కాపు సామాజిక వర్గంలో ఉన్నారు. వీళ్ళ గురించి మాట్లాడాలి గానీ సత్తెనపల్లిలో ఒక మైనర్ బాలుడు చనిపోతే వచ్చిన పరిహారం సగం లంచంగా తినేసిన అంబటి రాంబాబును గురించి పొగిడి అతనో సంస్కారవంతుడు, టైగరు, పొగడాలి, సన్మానాలు చేయాలి అంటే ఎలా కచ్చితంగా మీకు, మీరు అనుకొంటున్న టైగర్ కి చెప్పులతో సన్మానం చేస్తారు.జగన్ అనే వ్యక్తి వీకెండ్ పొలిటీషియన్. ఈ రోజు గురువారం. ఈ రోజు సాయంత్రమో రేపు ఉదయాన్నో ఇండిగో ఫ్లైట్ ఎక్కేసి బెంగళూరు వెళ్ళిపోతాడు. అతనికి రాష్ట్ర ప్రజల గురించి, వారి అభివృద్ధి, సంక్షేమం గురించి ఆలోచించే బాధ్యత లేదు.నిజంగా జగన్ కి బాధ్యత ఉంటే అసెంబ్లీ సమావేశాలకు రావాలి. అక్కడ తిరుపతి లడ్డూ గురించి చర్చించాలి. బాధ్యత కలిగినవాడు అయితే అతనే తిరుపతి లడ్డూ గురించి చర్చిద్దాం అని కోరాలి. గెలిచాక ప్రమాణ స్వీకారానికి వచ్చారు తప్ప ఒక్కసారైనా అసెంబ్లీ ముఖం చూసారా? అసెంబ్లీ రాకుండా ఉన్న జగన్ క్రికెట్ టీంకి ఎమ్మెల్యే జీతాలు ఎందుకు, ప్రోటోకాల్స్ ఎందుకు కూటమి ప్రభుత్వం కచ్చితంగా చట్టబద్ధమైన పాలన చేస్తోంది. ప్రజల మధ్య విభేదాలు సృష్టించేలా కుట్రపూరిత రాజకీయాలు చేసేవారిని కట్టడి చేస్తాము. మన రాష్ట్రాని అభివృద్ధి చేసుకోవాలి, ఆర్థికంగా బలోపేతం చేసుకోవాలి, మన యువతకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు పెంచాలి, గ్రామీణ ప్రాంతాల్లో కూడా మౌలిక వసతులు కల్పించాలి అనే దిశగానే ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి ముందుకు వెళ్తున్నారు.జగన్ అరాచకంతో ముందుకు వెళ్ళాలి అనుకొంటే కచ్చితంగా అడ్డుకొంటాము. ఆయనకు మాదిరి ఆటవిక పాలన చేయడం మా కూటమి ప్రభుత్వానికి తెలియదు. మాది అభివృద్ధి పాలన.కళ్యాణదుర్గం నియోజకవర్గ జనసేన పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ప్రెస్ మీట్ లో నియోజకవర్గ జనసేన ఇంచార్జ్ బాల్యం రాజేష్, అనిల్ పాళ్యం, రమేష్, అశోక్, నాగభూషణ, వన్నూరుస్వామి తదితరులు పాల్గొన్నారు.

# నిస్వార్థంతో పని చేసే వ్యక్తి పవన్ కళ్యాణ్.

- కరోనా సమయంలో వందలాది మందికి ఆర్థిక చేయుత.
- తాండూర్ కౌన్సిలర్ అభ్యర్థులను ఆదరించండి.
- అన్ని రకాల అభివృద్ధికి ముందుంటాం.
- జనసేన పార్టీ రాష్ట్ర ఇంచార్జ్ శంకర్.



లోకల్ గైడ్/ తాండూర్: నిస్వార్థంతో పనిచేసే వ్యక్తి పవన్ కళ్యాణ్ అని జనసేన పార్టీ రాష్ట్ర ఇంచార్ శంకర్ తెలిపారు. శుక్రవారం మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా, తాండూర్ పట్టణంలోని ఒకటో వార్డులో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాబోయే బల్దియా పోరులో 5 మంది జనసేన అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించండి. అన్ని రకాల అభివృద్ధికి తోడ్పాటు అందిస్తామని అన్నారు. మార్పు రావాలంటే జనసేన అభ్యర్థులను గెలిపించండి. పవన్ కళ్యాణ్ సహకారంతో వార్డు అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తామని వివరించారు. ముఖ్యంగా అనేకమంది యువకులు ఉన్నత విద్యను అభ్యసించి ఉపాధి లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అలాంటివారికి తప్పకుండా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. జనసేన పార్టీ నుంచి పోటీ చేసే కౌన్సిలర్ అభ్యర్థులను గ్లాసు గుర్తుకు ఓటు వేసి ఆదరించండి అని పట్టణ ప్రజలను వేడుకున్నారు. భాను ప్రకాష్, రజక నర్సింలు, రవీందర్, సాయి తేజ, వెంకట్, ఉదయ రెడ్డి, శశిధర్, అంబరీష్, తేజ, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కడియాల కుంట తండాలో గ్రామసభ విజయవంతం

## సర్పంచ్ రాజు నాయక్ చౌహన్ ఆధ్వర్యంలో గ్రామసభ

పాల్గొన్న వార్డు సభ్యులు మరియు గ్రామ ప్రజలు



( లోకల్ గైడ్ షాద్ నగర్)ఫరూక్నగర్ మండలం కడియాల కుంట తండా గ్రామపంచాయతీ సర్పంచ్ మూడవత్ రాజు నాయక్ చౌహన్ ఆధ్వర్యంలో నిర్వహించిన మొదటి గ్రామసభ ఘనంగా నిర్వహించడం జరిగింది. అనంతరం రాజు నాయక్ చౌహన్ మాట్లాడుతూ... కడియాల కుంట తండాను ఆదర్శ గ్రామపంచాయతీగా తీర్చిదిద్దడానికి తమ వంతు సహాయ సహకారాలు అందించాలని గ్రామ ప్రజలను కోరారు. గ్రామం పంచాయతీలోని సమస్యలను తమ దృష్టికి తీసుకురావాలని తను అందుబాటులో లేకుంటే తమ యొక్క వార్డ్ మెంబర్లను వార్డు సమస్యలు వివరించాలని అన్నారు. గ్రామంలోని డ్రైనేజీ సమస్యను కొంతవరకు క్లీనింగ్ చేయించడం జరిగిందని త్వరలోనే శాశ్వత పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి జంగయ్య కడియాల కుంట తండా పాఠశాల హెచ్ఎం శరత్ బూరుగడ్డ తండా పాఠశాల హెచ్ఎం పతంజలి మరియు వార్డు సభ్యులు తావు సింగ్ నాయక్ , ప్రియాంక దేవేందర్ నాయక్, దేవి రవి నాయక్, నీలా భాస్కర్ నాయక్, చట్పట రవీందర్ నాయక్, గోపి నాయక్, జ్యోతి రాజు నాయక్ మరియు అంగన్వాడీ టీచర్ సుజాత, నిర్మలా మరియు ఆశ వర్కర్ సరిత వివో అధ్యక్షురాలు మన్ని మరియు వివో ఏ రాజు మరియు గ్రామ పెద్దలు యువకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.



## గ్రామీణ యువత క్రీడలలో రాణించాలి

మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్

అగిర్యాలలో ముగిసిన మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్

మొదటి బహుమతి రూ 40,000 అందజేసిన మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్



( లోకల్ గైడ్ షాద్ నగర్)గ్రామీణ యువత క్రీడలలో రాణించాలని మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ అన్నారు. కొన్ని రోజులుగా ఆగిరియాల గ్రామంలో జరుగుతున్న మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ కి మొదటి బహుమతిగా రూ. 40000 ప్రకటించి, ఈరోజు ఫైనల్ మ్యాచ్ లో గెలుపొందిన టీం కి స్థానిక బీఆర్ఎస్ నాయకుల చేతులమీదుగా అందజేశారు. గ్రామీణ క్రీడాకారులకు తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ రాజేష్ పటేల్, స్థానిక మాజీ సర్పంచ్ భీమయ్య, నాయకులు అబ్దుల్ కలాం, లింగం గౌడ్, విక్రమ్ రెడ్డి, మహేష్ యాదవ్, శేఖర్, చెన్నమయ్య, జాకీర్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## ఉర్సు ఉత్సవాలు భక్తికి, సమానత్వానికి ప్రతీక బీఆర్ఎస్ సీనియర్ నేత వై. రవీందర్ యాదవ్

చేగూరు గ్రామ ఉర్సు ఉత్సవాలలో పాల్గొన్న బీఆర్ఎస్ నేతలు



( లోకల్ గైడ్ షాద్ నగర్)ఉర్సు ఉత్సవాలు భక్తికి, సమానత్వానికి ప్రతికగా నిలుస్తాయని బీఆర్ఎస్ సీనియర్ నేత వై. రవీందర్ యాదవ్ అన్నారు. నందిగామ మండలం చేగూరు గ్రామంలో నిర్వహించిన ఉర్సు ఉత్సవాలలో ఆయన పాల్గొని దర్గాకు చాదర్ ను సమర్పించారు. సూఫీ సంప్రదాయం ప్రకారం దర్గాల ప్రత్యేక ప్రార్థనలు చేయడం ఉర్సు ఉత్సవాలలో ప్రధాన భాగామని పేర్కొన్నారు. తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలలో భాగంగా అన్ని వర్గాల ప్రజలు ఉర్సు ఉత్సవాలలో పాల్గొని మొక్కలు తీసుకుంటారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక మాజీ సర్పంచ్ మామిళ్ల సంతోష విఠల్, మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ జిల్లెల వెంకట్ రెడ్డి, కౌన్సిలర్ కోస్గి శ్రీనివాస్, సర్పంచ్ జెట్ట కుమార్, మాజీ సర్పంచులు శ్రవణ్ పట్వారీ, అశోక్, నాయకులు శేఖర్, భూపాల్, అజ్గర్, ఖాజా, ఖదీర్, ఫైల్వాన్, ఖాలీద్, మైనారిటీ సోదరులు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీ ప్రజలు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను నిండు మనసుతో ఆశీర్వదించాలి.

## మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి....వెల్లడి



జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 06 (లోకల్ గైడ్ న్యూస్):నిజాయితీగా పని చేసే వారిని ఎన్నుకుంటేనే అభివృద్ధి జరుగుతుంది,స్టేషన్ ఘనపూర్ లో చాలా సమస్యలు ఉన్నాయి.అవన్నీ పరిష్కారం కావాలంటే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవాలి.కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపిస్తే వార్డుకు 2కోట్లతో అభివృద్ధి పనులు.నేను మాట ఇచ్చాను అంటే చేసి తీరుతాను.ఇతర పార్టీలకు ఓటు వేస్తే మురికి కాలువలో వేసినట్లే ,15ఏళ్ళు ఎమ్మెల్యే గా ఉన్న ఎం అభివృద్ధి చేశాడో మన ఎస్సి కాలనీలను చుస్తేనే తెలుస్తుంది అన్నారు.తెల్లారి లేస్తే నన్ను తిట్టడమే పని...పని లేని వారికీ మాటలు ఎక్కువ,15ఏళు ల్గా నిర్లక్ష్యానికి గురైన ఘనపూర్ అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవాలి.ఈ నెల 11న జరిగే ఎన్నికలలో చేతి గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. నాకు రాజకీయ జన్మనిచ్చి ఎల్లప్పుడూ అండగా నిలుస్తున్న స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రజల ఋణం ఎన్ని జన్మలేత్తిన, ఎన్ని అభివృద్ధి పనులు చేసినా తీర్చుకోలేనని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి



అన్నారు.స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీ పరిధిలోని 1, 12, 13, వార్డులలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరుతూ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ ప్రభుత్వ సహకారం ఉంటేనే మన ఘనపూర్ మున్సిపాలిటీని అభివృద్ధి చేసుకోగలమని కావున చేతి గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను విజ్ఞప్తి చేశారు. అలాగే 14, 15వార్డులలో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య తో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్బంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ..స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీ ప్రజలు ఈ నెల 11న జరిగే మున్సిపల్ ఎన్నికలలో చేతి గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను నిండు మనసుతో ఆశీర్వదించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపిస్తే వారు మీకు అందుబాటులో ఉండి మీకు సేవ చేసే విధంగా చూసే బాధ్యత నాదని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు అందరూ ఒక్క తాటి పై ఉండి ఘనపూర్ మున్సిపాలిటీపై కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురావేయాలని పిలుపునిచ్చారు. ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం ఘనపూర్, చాగల్, శివునిపల్లి గ్రామాలను కలిపి మున్సిపాలిటీ చేసానని, మున్సిపాలిటీ అభివృద్ధికి 50కోట్ల నిధులు మంజూరు తెచ్చానని, అందులో 25కోట్ల పనులు ప్రారంభించుకున్నామని 25కోట్ల పనులు టెండర్లు పూర్తి అయ్యాయని ఎన్నికల తర్వాత ఆ పనులు కూడా ప్రారంభం అవుతాయాని తెలిపారు. వీటితో పాటు 100పడకల అస్పత్రి నిర్మాణం, ఇంటిగ్రెటెడ్ రెవెన్యూ డివిజనల్ ఆఫీస్, డిగ్రీ కళాశాల, మున్సిపల్ కార్యాలయం, అత్యాధునిక వసతులతో లైబ్రరీ నిర్మాణం, టౌన్ హాల్, ఇంటిగ్రెటెడ్ మార్కెట్ నిర్మాణం వంటి అనేక పనులు చేసుకుంటున్నామని వివరించారు. అభివృద్ధి చేసే పార్టీని కాదని ఇతర పార్టీలకు ఓటు వేస్తే మురికి కాలువలో వేసినట్లేనని అన్నారు. అధికారంలో ఉన్న నాడు చేయని వాడు ఇప్పుడు ఎలా చేస్తాడో ప్రజలు ఆలోచించాలని తెలిపారు. ఏ అభివృద్ధి పనులు జరగాలన్న కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారా, ఎమ్మెల్యే ద్వారా, ఎంపీ ద్వారా మాత్రమే జరుగుతాయి అన్నారు. ఘనపూర్ లో చాలా సమస్యలు ఉన్నాయని వాటన్నంటిని పరిష్కరించుకోవాలంటే కాంగ్రెస్ పార్టీని గెలిపించుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. నిజాయితీగా పని చేసే వారిని ఎన్నుకుంటేనే అభివృద్ధి సాధ్యం అవుతుందని అన్నారు. సొంత చిన్నాన్న కొడుకు దగ్గరనే దళిత బందు ఇప్పిస్తానని రెండు లక్షలు తీసుకొని మోసం చేసిన ఘనుడు అని ఆరోపించారు. 50కోట్లు తెచ్చింది నేను, మరో 50కోట్లు తెచ్చేది కూడా నేనే అని ఘనపూర్ మున్సిపాలిటీలో అభివృద్ధి జరగాలంటే ఒక్క కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం అవుతుందని స్పష్టం చేశారు. అంతకు ముందు 12వార్డు బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి జ్యోతి కుమార్ పోటీ నుండి తప్పుకొని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తాటికొండ వినయ్ కుమార్ కు సంపూర్ణ మద్దత్తు ప్రకటించారు. అలాగే బిఆర్ఎస్ పార్టీ నాయకులు తాటికొండ దేవయ్య, తాటికొండ నవీన్, తాటికొండ కుమార్, మాతంగి అశోక్ లు ఎమ్మెల్యే కడియం శ్రీహరి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి వారికీ కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో ఆయా వార్డుల అభ్యర్థులు, వార్డు ఇంచార్జ్ లు, కో ఆర్డినేటర్లు, మున్సిపాలిటీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## నీయంత పాలనకు చామర గీతం బీఆర్ఎస్ లో వార్డు సభ్యుల చేరిక..!

మిర్యాలగూడ ఫిబ్రవరి 6 (లోకల్ గైడ్ తెలంగాణ ) మిర్యాలగూడ మండలంలోని అవంతీపురం గ్రామపంచాయతీ కాంగ్రెస్ వార్డుసభ్యులు కవిత వెంకటరత్నం, మోతే వెంకటయ్య లు శుక్రవారం మాజీ సర్పంచ్ చిమట పద్మమదార్, ఉపసర్పంచ్ ఉప్పుతల మహేష్ ల ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహారెడ్డి, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నల్లమోతు సిద్ధార్థ ల సమక్షంలో గులాబీ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి గులాబీ కండవాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో బాదలాపురం మాజీ సర్పంచ్ నల్లమేకల వెంకులు,రాచూరి నాగయ్య, రాయినిపాలెం ఉపసర్పంచ్ సతీష్,పోలగాని శ్రీను తదితరులున్నారు.

## కాంగ్రెస్ బెదిరింపులకు భయపడే ప్రసక్తే లేదు మా విజయాన్ని అడ్డుకోవడం ఎవరి తరం కాదు

విలేకరుల సమావేశంలో ఎన్నికల ఇన్చార్జి ఉప్పల వెంకటరమణ



అశ్వారావుపేట, లోకల్ గైడ్ :మున్సిపల్ ఎన్నికల వేళ దగ్గర పడుతుండడంతో అశ్వారావుపేట రాజకీయ క్షేత్రం ఒక్కసారిగా వేడెక్కింది. శుక్రవారం బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం రాజకీయ ప్రకంపనలు సృష్టించింది. మున్సిపల్ ఎన్నికల ఇంచార్జ్ ఉప్పల వెంకటరమణ తన ప్రసంగంతో అధికార కాంగ్రెస్ పార్టీపై విరుచుకుపడ్డారు. ఆయన చేసిన సంచలన వ్యాఖ్యలు ఇప్పుడు నియోజకవర్గవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారాయి.సమావేశంలో ఉప్పల వెంకటరమణ మాట్లాడుతూ, కాంగ్రెస్ నాయకులు అధికార బలంతో విర్రవీగుతున్నారని మండిపడ్డారు. అధికార మదంతో చక్రం తిప్పుతామంటే అశ్వారావుపేటలో సాగదని, ఇది ప్రజల ఆత్మగౌరవానికి, మీ అహంకారానికి మధ్య జరుగుతున్న యుద్ధమని, మేము తలుచుకుంటే పరిస్థితి వేరుగా ఉంటుంది అంటూ ఘాటుగా హెచ్చరించారు. ఈ వ్యాఖ్యలతో అధికార పార్టీకి అప్పుడే గుండెదడ మొదలైందని ఆయన ఎద్దేవా చేశారు.13వ వార్డులో రికార్డు మెజారిటీ ఖాయమని, బిఆర్ఎస్ అభ్యర్థి సంకుల స్వరూప విజయాన్ని అడ్డుకోవడం ఎవరి తరమూ కాదని వెంకటరమణ ధీమా వ్యక్తం చేశారు. గొల్ల కురుమ సామాజిక వర్గంతో పాటు మెజారిటీ ఓటర్లు బిఆర్ఎస్ వైపు ఏకతాటిపైకి వచ్చారని తెలిపారు. సంకుల స్వరూప దాదాపు 400 ఓట్ల భారీ మెజారిటీతో గెలవబోతున్నారని జోస్యం చెప్పారు. బెదిరింపులకు పాల్పడితే చూస్తూ ఊరుకోబోమని, బ్యాలెట్ బాక్స్ ద్వారా ప్రజలే బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యేలు మెచ్చా నాగేశ్వరరావు, తాటి వెంకటేశ్వర్లు, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, మరియు మాజీ డిసిసిబి చైర్మన్ పాల్గొన్నారు. అశ్వారావుపేట మున్సిపల్ చైర్ పర్సన్ అభ్యర్థి కాసాని నాగ శేష పద్మతో పాటు వార్డు కౌన్సిలర్లందరూ ఘనవిజయం సాధిస్తారని నేతలు ఆశాభావం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ గడీల పాలనకు చరమగీతం పాడే రోజులు దగ్గరపడ్డాయని, మొత్తానికి, ఉప్పల వెంకటరమణ చేసిన సంచలన వ్యాఖ్యలు అశ్వారావుపేటలో రాజకీయ ముఖచిత్రాన్ని మార్చేయడమే కాకుండా, అధికార పార్టీని డిఫెన్స్‌లో పడేశాయని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

## 15వ వార్డులో స్వతంత్ర అభ్యర్థి విస్తృత ప్రచారం



బెల్లంపల్లి (లోకల్ గైడ్)మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి మున్సిపాలిటీలోని15వ వార్డులో స్వతంత్ర అభ్యర్థి ఆరెపల్లి లావణ్య కు మద్దతుగా స్థానిక బస్తీ ప్రజలు పలువురు నాయకులు,కార్యకర్తలు శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు.15వవార్డులో అభ్యర్థి తన ప్రచార పర్వంలో ప్రత్యర్థుల కంటే వేగంగా దూసుకుపోతున్నారు.వార్డులోని ప్రతి గల్లీ,ప్రతి ఇంటి గడపను తడుతు ఆమె విస్తృత ప్రచారం చేపట్టారు.బస్తీ మహిళలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి నీరాజనాలు పడుతు ఆమెను ఆశీర్వదించారు.ప్రచారంలో భాగంగా ఆమె వార్డులో వివిధ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు.తాను కౌన్సిలర్ గా ఎన్నికైన అనంతరం వార్డును అన్నివిధాల ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానని,ముఖ్యంగా స్థానికంగా వార్డులో సంవత్సరాల తరబడి వేధిస్తున్న సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.వార్డుకు ప్రత్యేక నిధులు మంజూరు చేయించి,సీసీ రోడ్లు,డ్రైనేజీలు,విద్యుత్ దీపాలు తదితర మౌలిక వసతుల కల్పనకు నిరంతరం కృషి చేస్తానని ఆమె హామీ ఇచ్చారు.ప్రచార కార్యక్రమంలో నాయకులు ఆరెపల్లి ఆనంద్ ఆరెపల్లి గోపాల్ రమాకాంత్ శ్యామ్ రాజ్ ఆరపల్లి సుధారాణి ఆరెపల్లి వేణు తదితరులు పాల్గొన్నారు.

## ఈవీఎంలు పరిశీలించిన జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

హనుమకొండ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 06(లోకల్ గైడ్ న్యూస్):హనుమకొండ: వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డులో హనుమకొండ జిల్లాకు సంబంధించిన ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్ గోదాములను జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ శుక్రవారం పరిశీలించారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రతి నెల చేపట్టే సాధారణ తనిఖీలలో భాగంగా ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ల ( ఈవీఎంల)ను పోలీస్ భద్రత, సీసీ కెమెరాల నిఘా పర్యవేక్షణలో ఉన్న స్ట్రాంగ్ రూమ్ గోదాంలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. స్ట్రాంగ్ రూమ్ గోదాంలకు వేసి ఉన్న సీళ్లను కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ ఎన్.రవి, జిల్లా ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ జగత్ సింగ్, తదితరులు ఉన్నారు.

## ఈ నెల 11న పరకాల మున్సిపాలిటీ ఎన్నికల నేపథ్యంలో సెలవు

హనుమకొండ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 06(లోకల్ గైడ్ న్యూస్): హనుమకొండ: పరకాల మున్సిపాలిటీ ఎన్నికలలో ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుటకు గాను ఈనెల 11వ తేదీన జరగనున్న పోలింగ్ రోజున స్థానిక సెలవు గా ప్రకటిస్తూ హనుమకొండ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ స్నేహ శబరీష్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు.రాష్ట్ర ఎన్నికల కమిషన్ సూచన ప్రకారం కలెక్టర్ కు కల్పించబడిన అధికారాల మేరకు జిల్లాలోని పరకాల మ్యూనిసిపాలిటిలో పోలింగ్ జరిగే ఈ నెల 11వ తేదీన ప్రభుత్వ, సంస్థల ఉద్యోగులకు, సాధారణ సెలవు, ఎన్నికల ప్రాంతంలో ఉన్న షాపులు సంస్థలు ఫ్యాక్టరీల్లో పనిచేస్తున్న ఉద్యోగులు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు పోలింగ్ రోజున వేతనంతో కూడిన సెలవు కల్పిస్తున్నట్లు తెలిపారు. ప్రైవేట్ సంస్థల్లో పనిచేస్తున్న కార్మికులకు వేతనంతో కూడిన సెలవుగా ప్రకటించినట్లు తెలిపారు. ఎన్నికల నిర్వహణకు ఉపయోగించే ప్రభుత్వ భవనాలు విద్యాసంస్థల భవనాలకు ఈనెల 10వ తేదీన (మంగళవారం) పోలింగ్ కు ముందు రోజు, 11వ తేదీన (బుధవారం) పోలింగ్ రోజు,13వ తేదీ (శుక్రవారం ) ఓట్ల లెక్కింపు తేదీల్లోసెలవును ప్రకటించినట్లు పేర్కొన్నారు. అందుకు తగు చర్యలు తీసుకోవాల్సిందిగా సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు.కావున ఓటర్లు తప్పకుండా తమ విలువైన ఓటును పోలింగ్ రోజున వినియెగించుకోవాలని కలెక్టర్ కోరారు.

## పేకాటరాయుళ్ల అరెస్టు



తుర్కపల్లి ,ఫిబ్రవరి 06 (లోకల్ గైడ్) తుర్కపల్లి మండలం వాసాలమర్రి గ్రామ శివారులో పేకాట ఆడుతున్న ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేసినట్లు ఎస్సై తక్యుద్ధిన్ తెలిపారు. శుక్రవారం సాయంత్రం ఆయన మాట్లాడుతూ వాసాలమర్రి గ్రామ శివారులో పేకాట ఆడుతున్న ముగ్గురు నిందితులను పంజెర్ల రాజేందర్ ,దేవర వేణు రాజ్, కోరంపల్లి సతీష్,లను అదుపులోకి తీసుకున్నట్లు మరి కొంత మంది పారిపోయినట్లు తెలిపారు.వారి వద్ద నుండి20,7000 రూపాయల నగదు,మూడు కార్లు,రెండు సెట్ల పేక ముక్కలు,మూడు ఫోన్లను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## 85 నిట్టూరు సచివాలయం తనిఖీ చేసిన - డి ఎల్ పి ఓ.



ఎల్లనూరు ) ఫిబ్రవరి 6 : మండల పరిధిలో ఉన్న 85 నిట్టూరు గ్రామ సచివాలయం లో డీఎల్ పి ఓ, విజయ్ కుమార్ ఆకస్మిక తనిఖీ చేపట్టారు తనిఖీల్లో భాగంగా సచివాలయ ఉద్యోగులతో మాట్లాడుతూ ఏపీ ప్రభుత్వం కొత్తగా "యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే" అందుబాటులోకి తీసుకొస్తూ ఒక యాప్ కూడా ప్రజలకు అందుబాటులో ఉంది ఓటర్ ఐడి ఆధార్ పాన్ కార్డ్ వివరాలు అడిగినపుడు ప్రజలు తమ వివరాలను సచివాలయ ఉద్యోగులకు మాత్రమే ఇవ్వాల్సి ఉంటుంది వీరు మాత్రమే మీ డేటాని నమోదు చేస్తారు కుటుంబ ఆర్థిక సామాజిక ఉద్యోగ విద్యా ప్రతి సమాచారం సేకరిస్తారు ప్రతి వ్యక్తి డేటా తీసుకున్నట్లుగా ఈ కే వైసీ చేస్తారు ఈ కే వైసీ పూర్తయితేనే ఆ వ్యక్తి, కుటుంబ సభ్యుల వివరాలు పూర్తి అయినట్లుగా ఆయన తెలిపారు అదేవిధంగా కుటుంబం యొక్క ఆదాయ వివరాలు ఇంటి పన్ను కొళాయి పన్ను కూడా పొందుపరిచి వారి వివరాలను ఆన్లైన్లో నమోదు అయ్యేలా చూడాలని సిబ్బందికి తెలిపారు అంతేకాకుండా సచివాలయం దగ్గరలో ఉన్నటువంటి నీటి కొళాయి ద్వారా వృధాగా నీరు పోతున్నందున సచివాలయ సిబ్బందిని హెచ్చరిస్తూ గ్రామంలోకి వెళ్లి ఇంటింటికీ వెళ్లి సర్వే చేశారా లేదా అని ప్రజలను అడిగి తెలుసుకున్నారు డి ఎల్ పి ఓ వెంట ఈ ఓ ఆర్ డి, మనోహర్ బాబు నిట్టూరు పంచాయతీ సెక్రటరీ సరోజ షబీనా పాల్గొన్నారు



## బోర్ డ్రిల్ చేస్తుండగా చూడటానికి వెళ్లిన వ్యక్తి దుర్మరణం





కళ్యాణదుర్గం ఇంచార్జ్ బి. గోవిందు ప్రతినిధి ఫిబ్రవరి 6అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం నియోజకవర్గం బ్రహ్మసముద్రం మండలం లోని బైరసముద్రం గ్రామంలో పెను విషాదం నెలకొంది రాత్రి 12 గంటల సమయంలో ఒక రైతు తన పొలంలోనే బోరు డ్రిల్లింగ్ చేయిస్తుండగా అక్కడే నిలబడి చూస్తున్నటువంటి అంజప్ప అనే రైతు బోర్ డ్రిల్ ఆపరేటర్లు పైపు మారుస్తున్న సమయంలో అంజప్ప అనే రైతు బోరు పాయింట్ దగ్గరకు వెళ్లి చూస్తుండగా డ్రిల్లింగ్ కు మారుస్తున్న పైపు అంజప్ప అనే రైతు మీద పడడంతో అంజప్ప అక్కడికక్కడే మృతి మృతి చెందడం జరిగింది దీనికి సంబంధించిన సమాచారాన్ని సేకరించి బ్రహ్మసముద్రం మండలం పరిధిలో ఉన్నటువంటి పోలీసు అధికారి వారు విచారణ చేపట్టడం జరిగింది

## పెనుకొండలో పుస్తకాన్ని విడుదల చేసిన సీఐటీయూ నాయకులు, ప్రజా సంఘాలు



పెనుకొండ ఫిబ్రవరి 5: పెనుకొండ మండలంలోని సివిల్ సప్లై గోడౌన్ వద్ద ఆధ్వర్యంలో లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని, ఫిబ్రవరి 12న దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని కోరుతూ పెనుకొండలో సీఐటీయూ నాయకులు, ప్రజా సంఘాలు శుక్రవారం ఒక పుస్తకాన్ని విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు హరి మాట్లాడుతూ.. కార్మికులను కట్టు బానిసలుగా మార్చే లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికుల సమస్యల పరిష్కారం కోసం నిర్వహిస్తున్న దేశవ్యాప్త సమ్మెలో పెనుకొండ నియోజకవర్గం నుంచి పెద్ద ఎత్తున కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు నాగరాజు, మండల కన్వీనర్ బాబావలి, బావమ్మ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు వెంకట్రాముడు, సిఐటియు నాయకులు తిప్పన్న, సివిల్ సప్లై హమాలీ యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

## గృహప్రవేశంలో పాల్గొన్న మంత్రి సవిత భర్త వెంకటేశ్వరరావు



గోరంట్ల ఫిబ్రవరి 5:గోరంట్ల మండలం రెడ్డిచెరువుకట్ట వాస్తవ్యులు తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు టి.గంగరత్నమ్మ టి. నరసింహప్ప దంపతులు నూతన గృహప్రవేశ కార్యక్రమం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీసీ సంక్షేమ శాఖ, జౌళి శాఖ మంత్రి సవిత భర్త వెంకటేశ్వరరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా గంగరత్నమ్మకు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం దంపతులకు గిఫ్ట్ అందజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సురేంద్రబాబు ఆదేశాల తో అభివృద్ధి పథంలో

### కళ్యాణదుర్గంమున్సిపాలిటీ

### 6 వ వార్డులో సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన



కళ్యాణదుర్గం ఫిబ్రవరి 6కళ్యాణదుర్గం మున్సిపాలిటీని ఆదర్శంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా అభివృద్ధి పనులు శరవేగంగా కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా నేడు 6 వ వార్డులో గౌరవ శాసనసభ్యులు అమిలినేని సురేంద్రబాబు ఆదేశాలతో నూతన సిసి (సి సి) రోడ్డు పనులకు అంకురార్పణ జరిగింది.ఘనంగా భూమి పూజ:మున్సిపల్ చైర్ పర్సన్ తలారి గౌతమి సోమశేఖర్, సంప్రదాయబద్ధంగా భూమి పూజ నిర్వహించి ఈ పనులను ప్రారంభించారు. నియోజకవర్గ సర్వతోముఖాభివృద్ధికి ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు నిరంతరం కృషి చేస్తున్నారని, వార్డుల్లో మౌలిక వసతుల కల్పనకు మొదటి ప్రాధాన్యత ఇస్తున్నామని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు.హాజరైన ప్రముఖులు:ఈ కార్యక్రమంలో ముఖ్య



అతిథులుగా.పట్టణ అధ్యక్షులు మాదినేని మురళి,మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ కోనంకి రాజశేఖర్మున్సిపల్ కమిషనర్ వంశీకృష్ణతెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మార్కెట్ యార్డ్ డైరెక్టర్ హనుమంతరెడ్డి, ఎం.కిష్టప్ప, కోనంకి అమరబిందు, గొర్ల గోవింద్, తలారి సత్తి,పాపన్న, శ్రీనివాసులు, నరసింహారాజు,మరియు వార్డ్ నాయకులు ప్రజలు పాల్గొనడం జరిగింది.

## సంతే కొండాపురంలో వైభవంగా శ్రీ మారెమ్మ విగ్రహ ప్రతిష్టాపన

### పాల్గొన్న మాజీ ఎంపీ తలారి రంగయ్య



కళ్యాణదుర్గం ఫిబ్రవరి 6కళ్యాణదుర్గం నియోజకవర్గం బ్రహ్మసముద్రం మండలం సంతే కొండాపురం గ్రామంలో శ్రీ మారెమ్మ దేవత విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది.ఈ కార్యక్రమానికి మాజీ పార్లమెంటు సభ్యులు తలారి రంగయ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు.గ్రామానికి చేరుకున్న తలారి రంగయ్యకు గ్రామస్తులు,వైఎస్ఆర్సీపీ నాయకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం గ్రామ వీధుల గుండా ఆయనను ఊరేగింపుగా ఆలయానికి తీసుకెళ్లారు. దారిపొడవునా గ్రామస్తులు, అభిమానులు అడుగడుగునా ఆయనపై తమ ఆత్మీయతను





చాటుకున్నారు.ముందుగా మారెమ్మ దేవాలయానికి చేరుకున్న తలారి రంగయ్య.. అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పర్యావరణ పరిరక్షణలో భాగంగా దేవాలయ ఆవరణలో ఆయన మొక్కలు నాటారు. భక్తి భావంతో పాటు సామాజిక బాధ్యతను చాటుకోవడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ దొడగట్ట నారాయణ, ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చామలూరు రాజగోపాల్, బ్రహ్మసముద్రం కన్వీనర్ పాలబండ్ల చంద్రశేఖర్ రెడ్డి, ఎంపీపీలు కంభం చంద్రశేఖర్ రెడ్డి, ఆంజనేయులు, కన్వీనర్లు ఎం.ఎస్ హనుమంతరాయుడు, గోళ్ళ సూరి, జిల్లా ఉపాధ్యక్షులు కోనాపురం గంగాధరప్ప, జిల్లా ప్రచార కార్యదర్శి కామక్కపల్లి మల్లి, యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శి రామాంజనేయులు యాదవ్ పాటు స్థానిక వైఎస్ఆర్సీపీ నాయకులు, పెద్ద సంఖ్యలో కార్యకర్తలు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డును ప్రజలకు అంకితం చేసిన ఎమ్మెల్యే అమిలినేని

### ఎర్ర చిక్కమ్మ దేవాలయానికి 75 వేల రూపాయలు అందజేసిన ఎమ్మెల్యే



కళ్యాణదుర్గం ఫిబ్రవరి 6అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం నియోజకవర్గం కుందుర్పి మండలం తెనగల్లు గ్రామంలో నేడు నూతనంగా 99 లక్షల రూపాయలతో నిర్మించిన సీసీ రోడ్డును ప్రారంభించి ప్రజలకు అంకితం చేసిన ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు, టీడీపీ నాయకులు..సీసీ రోడ్డు ప్రారంభానికి విచ్చేసిన ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు, టీడీపీ



నాయకులకు గ్రామస్థులు, టీడీపీ నాయకులు ఘన స్వాగతం పలికారు.అనంతరం గ్రామంలోని శ్రీ భంభం బాబా ఆశ్రమానికి వెళ్లి ప్రత్యేక పూజలు చేసి, అనంతరం ఎర్ర చిక్కమ్మ ఆలయానికి వెళ్లి పూజలు చేసి గ్రామస్థుల విన్నపం మేరకు ఆలయానికి ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు 75 వేల రూపాయలను తన స్వంత నిధులు అందజేశారు..

## పెనుకొండ ఆర్డీవోకు వినతి పత్రం అందజేసిన భూ నిర్వాసితులు



పెనుకొండ ఫిబ్రవరి 5:పెనుకొండ మండలంలోని ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో ఆనంద్ కుమార్ కు వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో నాసన్ బెల్ ఎయిర్ బస్ భూ నిర్వాసితులు శుక్రవారం వినతి పత్రం అందజేశారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు పెద్దన్న మాట్లాడుతూ.. 2013 భూ సేకరణ చట్టం ప్రకారం జీవో నెంబర్ 350 ప్రకారం భూ నిర్వాసితుల ఒక్కో కుటుంబానికి రూ.8.50 లక్షలు 15 రోజుల్లోపు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు పెద్దన్న, వెంకట లక్ష్మమ్మ , వెంకట రామిరెడ్డి, వెంకట రాముడు, రమీజ, నారాయణ, సన్నీ, గంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

## చింతలపూడి మండలం ఫాతిమాపురం గ్రామంలో సుమారు నాలుగు ఎకరాలలో క్వారీ అనుమతులు కోసం దరఖాస్తు చేసిన బాలాజీ స్టోన్ కర్సర్.



ఏలూరు జిల్లా, చింతలపూడి, )ఈ మైనింగ్ అనుమతి కోసం జిల్లా మైనింగ్ శాకతో పాటు కాలుష్య నియంత్రణ మండలి శాఖలకు మైనింగ్ యజమానులు దరఖాస్తు చేశారు. అసలు అనుమతులు మంజూరు చేశారా లేదా అనే విషయాన్ని తెలియజేసేందుకు ఈ రెండు శాఖల అధికారులు మాత్రం పొంతన లేని సమాధానాలు ఇస్తుండడం గమనార్హం.. గ్రామానికి వచ్చి ఈ రెండు శాఖల అధికారులు విచారణ చేయాల్సి ఉన్న ఇప్పటి వరకు విచారణ చేపట్టలేదు.ఇప్పుడున్న క్వారీతోనే గ్రామస్తులు నరక వేదన పడుతున్నారు మరో రెండో క్వారీ అనుమతులు ఇస్తే గ్రామం ఏమో పోతుందో అని ఆలోచనలో ఉన్న గ్రామస్తులు.

## అక్షర దేవాలయానికి అండగా 'సురేంద్ర బాబు' వీరాభిమాని : రూ. 2,00,116 విరాళం

### శాసనసభ్యులు అమిలినేని సురేంద్ర బాబు చేతుల మీదుగా ప్రధానోపాధ్యాయులు కి అందజేత



కళ్యాణదుర్గం ఫిబ్రవరి 6:కళ్యాణదుర్గం నియోజకవర్గం శెట్టూరు (మాకొడికి తాండా):విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే అక్షర దేవాలయాల అభివృద్ధిలో తాము సైతం అంటూ మాకొడికి తాండాకు చెందిన జగన్నాథ్ నాయక్ ఉదారతను చాటుకున్నారు. స్థానిక లిశాసనసభ్యులు శ్రీ సురేంద్ర బాబు వీరాభిమాని



అయిన రమావత్ జగన్నాథ్ నాయక్ మాకొడికి ఉన్నత పాఠశాల అభివృద్ధి కోసం ఏకంగా రూ. 2,00,116/- (రెండు లక్షల వంద పదహారు రూపాయలు) భారీ విరాళాన్ని ప్రకటించిన విషయం విదితమే ఈరోజు సాయంత్రం ఎమ్మెల్యే చేతుల మీదుగా పాఠశాల ప్రధానోపాధ్యాయులకు అందించారు శాసనసభ్యులు అమిలినేని సురేంద్ర బాబు పిలుపునకు స్పందన.. సేవా దృక్పథంతో ముందుకొచ్చిన అభిమానిపాఠశాల అభివృద్ధిలో గ్రామ ప్రజలు భాగస్వాములు కావాలని విద్యాశాఖ అధికారులు, పాఠశాల యాజమాన్యం ఇచ్చిన పిలుపునకు జగన్నాథ్ నాయక్ వెంటనే స్పందించారు. తమ గ్రామంలోని పిల్లల చదువుల కోసం, పాఠశాల మౌలిక వసతుల మెరుగుదల కోసం ఈ భారీ మొత్తాన్ని వెచ్చించాలని వారు నిర్ణయించుకున్నారు."మా నాయకుడు సురేంద్ర బాబు ఆశయాలకు అనుగుణంగా, మా ఊరి పాఠశాల అభివృద్ధికి చిన్నపాటి సాయం చేయడం సంతోషంగా ఉందని తెలిపారు.రమావత్ జగన్నాథ్ నాయక్దాతలు:రమావత్ జగన్నాథ్ నాయక్, పద్మావతి దంపతులు (మాకొడికి తాండా )విరాళం మొత్తం: రూ. 2,00,116/-ప్రేరణ: ఎమ్మెల్యే సురేంద్ర బాబు సేవా కార్యక్రమాలస్ఫూర్తి తో ముందుకొచ్చాననన్న అభిమానిప్రశంసలు: పాఠశాల అభివృద్ధి కోసం ఇంత పెద్ద మొత్తాన్ని అందించిన జగన్నాథ్ నాయక్ ని శాసన సభ్యులు సురేంద్ర బాబుగారు ఘనంగా సత్కరించారు.ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ సిబ్బంది మరియు గ్రామ ప్రజలు జగన్నాథ్ నాయక్ ను ఘనంగా అభినందించారు.

## రూ.,8.16 లక్షలు సీఎం సహాయనిది చెక్కులు పంపిణీ చేసిన ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాసులు..

### అనారోగ్యంతో బాధపడుతున్న నిరుపేదలకు సీఎం చంద్రబాబు పెద్ద కొడుకుల సహాయం.



పోలవరం ఫిబ్రవరి 6)అనారోగ్యంతో బాధపడుతూ ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న నిరుపేదలకు మెడికల్ ఖర్చుల నిమిత్తం మంజూరు చేస్తున్న ముఖ్యమంత్రి సహాయనిది ఎంతగానో దోహదపడుతుందని ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాసులు అన్నారు.పోలవరం నియోజకవర్గం బుట్టాయగూడెం మండలం బుసరాజుపల్లి టిడిపి నియోజవర్గం క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం మంజూరైన సీఎం సహాయ నిధు చెక్కులు పంపిణీ చేసే కార్యక్రమం పోలవరం నియోజవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ , ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాసులు అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పోతులూరి వెంకటేశ్వరరావు, ఉండవల్లి వెంకట సత్యవతి, దున్నేల్లి శకుంతల, గోపిశెట్టి గోపాలకృష్ణ, రెల్లి వినయ్ బాబు, వద్రీ



అప్పారావు, పోతుల చిరంజీవి రావు, షేక్ షబీనా, తాడి సాయిరాం, షేక్ షకీల, కాణితి నాగ దుర్గ, సవలం కన్నయ్య, బచ్చల వెంకటేశ్వరరావు, మద్రి రమాదేవి, మేని వీర్రాజు అను లబ్ధిదారులకు 8 లక్షల16 వేల 555 రూపాయల చెక్కులను బొరగం శ్రీనివాసులు చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా బొరగం శ్రీనివాసులు మాట్లాడుతూ కుటుంబాలలో వ్యక్తి అనారోగ్యానికి గురికావడం చాలా బాధాకరం అని కష్టం ఎదురైనప్పుడు ఆ కుటుంబానికి పెద్ద కొడుకులా ఆదుకుంటున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సీఎం సహాయ నిధి ద్వారా నిధులు మంజూరు చేసే ఆదుకుంటున్నారని అందుకు నియోజకవర్గం ప్రజలు తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఆరోగ్యమే మహాభాగ్యమని ఆరోగ్యవంతమైన వ్యక్తులతోనే బలమైన సమాజం నిర్మించుకోవచ్చని నమ్మిన వ్యక్తి సీఎం అని అన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన నాటినుండిఅర్హులైన ప్రతి ఒక్కరికి ముఖ్యమంత్రి సహాయనిధి నిధులు మంజూరు అవుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో బుట్టాయగూడెం మండల పార్టీ అధ్యక్షులు మొగపర్తి సోంబాబు, పోలవరంనియోజకవర్గం వాణిజ్య విభాగ అధ్యక్షులు గుబ్బా రాంబాబు, పోలవరం మండలం ఐటీడీపీ అధ్యక్షులు కోడి శ్రీనివాస్, పట్టిసీమ సొసైటీ అధ్యక్షులు నునకాని రాంబాబు,జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ మనెల్లి బాలు పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి అక్రిడిటేషన్ కార్డులను మంజూరు చేస్తాం

### అనంతపురం జిల్లాలో 551 అక్రిడిటేషన్ లు మంజూరు

### కలెక్టర్ మరియు జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ చైర్మన్ ఓ.ఆనంద్



అనంతపురం, ఫిబ్రవరి 06 జిల్లాలో అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి అక్రిడిటేషన్ కార్డులను మంజూరు చేస్తామని కలెక్టర్ మరియు జిల్లా అక్రిడిటేషన్ కమిటీ చైర్మన్ ఓ.ఆనంద్ స్పష్టం చేశారు.శుక్రవారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ మీటింగ్ హాల్లో ఐ.అండ్.పీఆర్ (జిల్లా సమాచార మరియు పౌర సంబంధాల శాఖ) ఆధ్వర్యంలో జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ తొలి సమావేశాన్ని కమిటీ ఎక్స్ అఫిషియో సభ్యులు మరియు జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్, ఐ.అండ్.పీఆర్ డిఐపిఆర్ఓ మరియు డిఎంఏసి మెంబర్ కన్వీనర్ ఏ.బాలకొండయ్యతో కలిసి కలెక్టర్ మరియు జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ చైర్మన్ ఓ.ఆనంద్ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలో ప్రభుత్వ నియమ నిబంధనలను అనుసరించి అర్హత కలిగిన ప్రతి ఒక్క జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులను మంజూరు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు.ఈ సమావేశంలో జిల్లాలో తొలి విడతగా 551 అక్రిడిటేషన్ కార్డులను మంజూరు చేయడం జరిగిందనీ, ఇందులోభాగంగా అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు మాట్లాడుతూ మానవతా దృక్పథంతో ఆలోచించి అర్హత కలిగిన వారికి అక్రిడిటేషన్లు మంజూరు చేయాలని కోరగా, క్రమం తప్పకుండా పత్రికలు,పీరియాడికల్స్ డిఐపిఆర్ఓ కార్యాలయానికి అందచేయాలని,నిజాయితీగా ఉండే వాళ్లకి, ఎలాంటి తప్పులు చేయని వారికి నిబంధనల ప్రకారం అక్రిడిటేషన్లను మంజూరు చేస్తామని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి జిల్లా అక్రిడిటేషన్ కమిటీ సమావేశ నిర్వహించేలా చర్యలు తీసుకుంటామన్నారు.

## బాబూ.. లడ్డూపై ప్రశ్నిస్తే కోపమెందుకు?



విశాఖపట్నం: ముఖ్యమంత్రి చంద్రబాబుకు కాపులంటే కక్ష అని ఘాటు విమర్శలు చేశారు మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్. రాష్ట్రంలో ఆటవిక రాజ్యం నడుస్తుందని ఆరోపించారు. తిరుమలపై రాజకీయం చేస్తున్న చంద్రబాబు ఇప్పటికైనా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. మాజీ మంత్రి గుడివాడ అమరనాథ్ విశాఖలో మీడియాతో మాట్లాడుతూ..'కూటమి ప్రభుత్వం కాపులను టార్గెట్ చేసింది. కాపులంటేనే చంద్రబాబు కక్ష సాధింపు. వంగవీటి రంగాను హత్య చేశారు. ముద్రగడను అనేక రకాలుగా వేధించారు. అంబటి మీద దాడి చేసి ఆయన మీద తప్పుడు కేసులు పెట్టారు. ఎవరికి అన్యాయం జరిగినా వైఎస్సార్‌సీపీ అండగా ఉంటుంది. రేపు ఉదయం అంబటి రాంబాబు కుటుంబ సభ్యులకు సంఘీభావం తెలిపేందుకు వెళుతున్నాం. దాడులు చేసిన వారిని వదిలేశారు. అంబటి రాంబాబుపై తప్పుడు కేసులు వ్యవహారంలో న్యాయపరంగా పోరాటం చేస్తాము. మేము చేసేది సంఘీభావ యాత్ర మాత్రమే.. రాజకీయ యాత్ర కాదు. సుప్రీంకోర్టు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సిట్ నివేదిక జంతు కొవ్వు కలవలేదని చెప్పిన తర్వాత కూడా మరొక కమిటీ ఎందుకు?. టీటీడీ లడ్డూలో జంతు కొవ్వు ఉందని చెప్పించడం కోసం చంద్రబాబు కమిటీ వేశారా?. వైఎస్సార్‌సీపీ మీద నెపం నెట్టడం కోసం మరొక కమిటీ వేస్తున్నారా. తిరుపతి లడ్డూలో జంతు కొవ్వు లేదని వచ్చిన నివేదికపై మీడియా అడిగిన ప్రశ్నకు చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్రంలో ఆటవిక రాజ్యం నడుస్తుంది. గతంలో తాను నాస్తికుడుని అని ప్రకటించుకున్న నాగేంద్రబాబు నేడు సనాతన ధర్మం కోసం ఎలా మాట్లాడుతున్నారు. నాగబాబు పెట్టిన ట్వీట్ సోషల్ మీడియాలో ఉంది. కల్తీ లడ్డుపై పవన్ కళ్యాణ్ స్టాండ్ ఎప్పటికప్పుడు మారిపోతుంది' అని ఎద్దేవా చేశారు. కరణం ధర్మ శ్రీ మాట్లాడుతూ..'కాపులను కూటమి ప్రభుత్వం వేధిస్తుంది. తప్పుడు కేసులు పెడుతోంది. అంబటి రాంబాబు కుటుంబానికి కాపులు అందరూ అండగా ఉంటారు. రేపు అంబటి రాంబాబు కుటుంబాన్ని ఉమ్మడి విశాఖ జిల్లా కాపు నేతలు అందరూ పరామర్శిస్తారు. రాంబాబుపై అక్రమంగా అన్యాయంగా తప్పుడు కేసులు పెట్టారు. అంబటిని చంపేందుకు టీడీపీ గుండాలు ప్రయత్నం చేశారు. కాపు అనే వారికి అన్యాయం జరిగితే వైఎస్సార్‌సీపీ అండగా ఉంటుంది' అని చెప్పుకొచ్చారు.

## రేవంత్‌కు ఝలక్.. ప్రవీణ్ కుమార్ సంచలన లేఖ



హైదరాబాద్: తెలంగాణలో రాజకీయం మరోసారి ఆసక్తికరంగా మారింది. బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ హార్వర్డ్ యూనివర్సిటీకి లేఖ రాశారు. సీఎం రేవంత్‌రెడ్డికి ఇచ్చిన సర్టిఫికెట్‌ను వెనక్కి తీసుకోవాలని ఆ లేఖలో కోరారు. దీంతో, ఏం జరుగుతుందనే ఉత్కంఠ నెలకొంది. ఈ నేపథ్యంలో ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ట్విట్టర్ వేదికగా.. 'ప్రపంచ ప్రఖ్యాత హార్వర్డ్ యూనివర్సిటీ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఇచ్చిన సర్టిఫికేగట్‌ను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ నేను ఒక ఈ మెయిల్ పంపించాను. దేశంలో ఏ ముఖ్యమంత్రి ఎదుర్కోనన్ని క్రిమినల్ కేసులు (89) ఎదుర్కొంటూ, ఓటుకు నోటు కేసులో రెడ్ హ్యాండెడ్‌గా ఏసీబీకి దొరికి, దాదాపుగా 50 రోజులు జైలులో గడిపి, ఇప్పుడు సీఎంగా పలు కుంభకోణాలకు పాల్పడుతున్నాడని ఆరోపించారు. రేవంత్ రెడ్డి తెలంగాణ ప్రజల మీద ప్రతీకారం తీర్చుకుంటున్నాడని, ప్రతి చోటా అభ్యంతరకరమైన భాషను ప్రత్యర్థులపై ప్రయోగిస్తున్నాడని, ఇలాంటి రాజకీయ నాయకుడు 21వ శతాబ్దానికి పనికిరాడని, ప్రాచీన రాతి యుగంలో కూడా ఇలాంటి నాయకులు ఉండి ఉండరని ఆ లేఖలో పేర్కొన్నట్లు తెలిపారు. ఈలాంటి ట్రాక్ రికార్డు ఉన్న నాయకులకు హార్వర్డ్ యూనివర్సిటీ సర్టిఫికేట్ ఇవ్వడం దేనికి సంకేతం? అని లేఖలో ప్రశ్నించారు. దీంతో, రాజకీయ ఒక్కసారిగా హీటెక్కింది. నేను ఈ రోజు ప్రపంచ ప్రఖ్యాత హార్వర్డ్ యూనివర్సిటీ తెలంగాణ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారికి ఇచ్చిన సర్టిఫికేట్ ను వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఒక ఈ మెయిల్ పంపించాను. దేశంలో ఏ ముఖ్యమంత్రి ఎదుర్కోనన్ని క్రిమినల్ కేసులు (89) ఎదుర్కొంటూ, ఓటు కు నోటు కేసులో రెడ్...

## ప్రశాంత్ కిషోర్‌పై సుప్రీం ఆగ్రహం



**న్యూఢిల్లీ,:** గత ఏడాది నవంబర్‌లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో.. వ్యూహకర్త ప్రశాంత్ కిషోర్ కు చెందిన జన్ సూరజ్ పార్టీ దారుణంగా ఓడిన విషయం తెలిసిందే. ఆ ఎన్నికల ఫలితాలను రద్దు చేయాలని కోరుతూ ప్రశాంత్ కిషోర్ దాఖలు చేసిన పిటీషన్‌ను సుప్రీంకోర్టు తిరస్కరించింది. 2025 బీహార్ అసెంబ్లీ ఎన్నికలకు ముందు ప్రభుత్వం తన సంక్షేమ పథకంతో ఓటర్లకు డబ్బులు పంచిందని జన్‌సూరజ్ పార్టీ ఆరోపించింది. చీఫ్ జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మాల్యా బాగ్చీతో కూడిన ధర్మాసనం ఆ పిల్‌ను కొట్టిపారేసింది. ప్రజలు మిమ్మల్ని తిరస్కరించారని, ఇప్పుడు మీరు పబ్లిసిటీ కోసం న్యాయ ప్రక్రియను వాడుకుంటారని చీఫ్ జస్టిస్ అన్నారు. మీకెన్ని ఓట్లు వచ్చాయి, ఒకసారి ప్రజలు తిరస్కరిస్తే, రిలీఫ్ కోసం జుడిషియల్ ఫోరంను వాడుతున్నారని, ఆ స్కీమ్‌ను ఎవరో ఒకరు ముందుగా ఛాలెంజ్ చేసి ఉండాల్సిందని కోర్టు పేర్కొన్నది. అసెంబ్లీ ఎన్నికల్లో జన్‌సూరజ్ పార్టీ మొత్తం 238 సీట్లలో పోటీ చేసి ఒక్క సీటు కూడా గెలవలేదు. అయితే ఆ పిల్‌ను బీహార్ హైకోర్టుకు పంపింది సుప్రీం. కుటంబంలోని మహిళకు పదివేలు ఇవ్వడాన్ని పార్టీ తప్పుపట్టింది. ఆర్టికల్ 32 కింద తన పిటీషన్ ఫైల్ చేసింది. సుమారు 36 లక్షల మంది మహిళలకు డబ్బులు రిలీజ్ చేసి అధికార పార్టీ అక్రమ విధానాలకు పాల్పడినట్లు జన్‌సూరజ్ తన పిటీషన్‌లో తెలిపింది.

## పాక్‌లో పేలుడు.. 50మంది మృతి




ఇస్లామాబాద్: పాకిస్థాన్‌లో మరోసారి ఉద్రిక్తతలు చోటు చేసుకున్నాయి. రాజధాని ఇస్లామాబాద్‌లో పేలుడు సంభవించి 50 మందికి పైగా మృతి చెందారు. పలువురు గాయపడ్డారు. గాయపడిన బాధితుల్ని అత్యవసర చికిత్స నిమిత్తం స్థానిక ఆస్పత్రికి తరలించారు. శుక్రవారం ప్రార్థనల అనంతరం మసీదు వద్ద పేలుడు సంభవించినట్లు తెలుస్తోంది. బాంబు పేలుడుతో రాజధానిలో ప్రభుత్వం ఎమర్జెన్సీ ప్రకటించినట్లు పాక్ ఆంగ్ల మీడియా డాన్ తెలిపింది. డాన్ మీడియా వివరాల ప్రకారం.. రాజధాని ఇస్లామాబాద్‌లో షహజాద్ టౌన్ ప్రాంత మజీద్‌లో రక్తం ఏరులై పారింది. పేలుడు దాటికి మజీద్‌లో 50మంది ప్రాణాలు కోల్పాయారు. 80మందికి పైగా తీవ్రంగా గాయపడ్డారు. పేలుడు తీవ్రతను బట్టి మృతులు,క్షతగాత్రుల సంఖ్య పెరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. పేలుడుపై సమాచారం అందుకున్న పోలీసులు.. గాయపడ్డ క్షతగాత్రుల్ని అత్యవసర చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. సహాయక చర్యల్ని ముమ్మరం చేశారు. మజీదులో పేలుడు ఘటనపై రంగంలోకి దిగిన బాంబు క్లూస్ టీం ఇది ఆత్మాహుతి దాడా? లేదంటే బాంబుల్ని అమర్చారా? అన్న కోణంలో దర్యాప్తు ముమ్మరం చేశారు. ఇస్లామాబాద్‌లో పేలుడు ఘటన జరగడం రెండోసారి. అంతకుముందు నవంబర్‌లో ఆత్మాహుతి దాడి జరిగింది. ఈ దాడిలో 12మందికిపైగా గాయపడ్డారు. ఇటీవల పాకిస్థాన్ ఆర్మీ, బలోచిస్థాన్ లిబరేషన్ ఆర్మీల మధ్య యుద్ధ వాతావరణం నెలకొంది. ఇరు వర్గాలు ఒకరిపై ఒకరు దాడులు, కాల్పులకు తెగబడ్డారు. ఈ ఘటనలో ఇరు వర్గాలు తీవ్రంగా గాయపడ్డాయి.

# పాక్‌కు బలూచ్ సవాలు!



బలూచిస్తాన్ స్వాతంత్ర్య కాంక్షను ఉక్కుపాదాల కింద తొక్కివుంచాలని ఏడు దశాబ్దాలుగా ప్రయత్నిస్తున్న పాకిస్తాన్ పాలకులకు యథాప్రకారం మరోసారి ఎదురుదెబ్బ తగిలింది. గత వారం చివరిలో తొమ్మిది జిల్లాల్లో కొనసాగించిన ఆత్మాహుతి దాడుల్లో బలూచిస్తాన్ లిబరేషన్ ఆర్మీ (బీఎల్ఏ) 84 మంది పాక్ సైనికుల్ని హతమార్చి, మరో 18 మందిని అపహరించింది. ప్రతీకారంగా తాము జరిపిన దాడుల్లో 133 మంది బీఎల్ఏ మిలిటెంట్లు చనిపోయారని పాక్ సైన్యం ప్రకటించింది. ఒకప్పుడు తూర్పు పాకిస్తాన్ భాషనూ, సంస్కృతినీ విస్మరించిన పర్యవసానంగా అది విడివడి బంగ్లాదేశ్‌గా ఆవిర్భవించిన సంగతి తెలిసి కూడా దేశంలో 40 శాతం భూభాగం గల బలూచిస్తాన్‌ను పాక్ పాలకులు పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నారు. కోటిన్నరమంది జనాభా నివసించే ఆ ప్రాంతానికి ఒకపక్క అఫ్ఘనిస్తాన్, మరోపక్క ఇరాన్, మూడోవైపు అరేబియా సముద్రం ఉండగా వర్షాభావ పరిస్థితుల కారణంగా అత్యధిక భూభాగంలో భూగర్భ జలాలే ఆధారం. అక్కడ పండే యాపిల్స్, ద్రాక్ష, బాదం, ఖర్జూరం వగైరాలు విదేశాలకు ఎగుమతి అవుతాయి. పాక్ పండ్ల ఎగుమతుల్లో 90 శాతం వాటా బలూచిస్తాన్ ప్రాంతానిదే. నీటి పారుదల సదుపాయం పరిమితంగా ఉన్న ప్రాంతాల్లో గోధుమ, వరి, బార్లీ, ఆలుగడ్డ పండుతాయి. ఇంతగా దేశ ఆర్థిక వ్యవస్థకు తోడ్పడుతున్నా బలూచిస్తాన్ అభివృద్ధిని పాలకులు పూర్తిగా మరిచిపోయారు. అక్కడి భూపొరల్లో అపారమైన ఖనిజ సంపద ఉంది. రాగి, సీసం, క్రోమైట్, గ్రానైట్, జింకు వగైరాలున్నాయి. చమురు, సహజ వాయువు, బొగ్గు, బంగారం ఉన్నాయి. వీటిల్లో బంగారం, రాగి గనుల నిర్వహణ చైనా చేతుల్లో ఉంది. అది పెట్టుబడి పెట్టి నిర్మించిన గ్వాదర్ నౌకాశ్రయం బలూచిస్తాన్ ప్రాంతం లోనిదే. 6,500 కోట్ల డాలర్లతో చైనా నిర్మించతలపెట్టిన చైనా--పాకిస్తాన్ ఎకనామిక్ కారిడార్ చైనాలోని షిన్‌జియాంగ్ నుంచి గ్వాదర్ వరకూ ఉంటుంది. చైనా దోపిడీ చాలలేదన్నట్టు నిరుడు సెప్టెంబర్‌లో అమెరికా కూడా వచ్చింది. ఆ దేశానికి చెందిన బహుళ జాతి సంస్థ స్ట్రాటజిక్ మెటల్స్‌తో పాక్ సైన్యం అనుబంధ సంస్థ 50 కోట్ల డాలర్ల ఒప్పందం కుదుర్చుకుంది. ఇదంతా ఆ ప్రాంత అభివృద్ధి కోసమేనంటూ ప్రభుత్వం చెబుతున్నదంతా బూటకమనీ, గ్వాదర్ నౌకాశ్రయం తర్వాత తమ మత్స్యకారులు జీవిక కోల్పోయారనీ, గుక్కెడు మంచినీళ్లు దొరకడం కూడా కష్టమవుతున్నదనీ బీఎల్ఏ ఆరోపణ. పాకిస్తాన్ ఆవిర్భవించాక 1948లో బలూచిస్తాన్‌ను బలవంతంగా విలీనం చేసుకుంది. అప్పటి నుంచి తిరుగుబాట్లు సాగుతూనే ఉన్నాయి. అణిచేద్దామని చూసిన ప్రతి సారీ అవి మరింత తీవ్రంగా పోటెత్తుతున్నాయి. పాక్ సంస్కృతి, సంప్రదాయాలతో తమకేమాత్రం పోలిక ఉండదని, ఒక దేశంగా ఉంటేనే అస్తిత్వ పరిరక్షణ, అభివృద్ధి సాధ్యమని ఆ ప్రాంతవాసుల వాదన. ఇందుకోసం వామపక్ష భావాలతో ప్రభావితుడైన మీర్ గౌస్ బిజెంజో ఆధ్వర్యంలో రాజ్యాంగ పరిధిలో పోరాటాలు జరిగాయి. పాక్ పరిధిలోనే స్వయంపాలనకు హామీ ఇవ్వాలన్న డిమాండ్‌తో నేషనల్ అవామీ పార్టీ (ఎన్ఏపీ) ఏర్పాటు చేసి, 1970 ఎన్నికల్లో బలూచిస్తాన్, ప్రస్తుత ఖైబర్ ఫఖ్తూన్‌ఖ్వా ప్రాంతాల్లో పార్టీని అధికారంలోకి తీసుకొచ్చారు. కానీ మరో మూడేళ్లకే అప్పటి జుల్ఫికర్ అలీ భుట్టో ప్రభుత్వం సైనిక చర్య ద్వారా ఆ రెండు ప్రభుత్వాలనూ కూలదోసింది. ఈ అప్రజాస్వామిక చర్యే అనంతర కాలంలో మిలిటెన్సీకి బీజం వేసింది. బలూచిస్తాన్‌లో పాక్ సైన్యం చేయని దురాగతం లేదు. బలూచ్ యూనివర్సిటీలోనూ, వెలుపలా యువతను అపహరించటం, హతమార్చటం దానికి అలవాటైన విద్య. 2011 నుంచి ఇంతవరకూ 10,000 మంది మాయమయ్యారంటే ఇదెంతగా ఉందో అంచనా వేయొచ్చు. 2018 తర్వాత బలూచ్ మిలిటెంట్ సంస్థలు ఏకం కావటంతో పోరాటాలు ఉధృతమయ్యాయి. నిరుడు మార్చిలో జాఫర్‌ఖాన్ ఎక్స్‌ప్రెస్ హైజాక్ చేయటం మొదలుకొని పాక్ సైన్యంపై సాగిస్తున్న నిరంతర దాడులు పాలకుల్ని ఊపిరాడకుండా చేస్తున్నాయి. చారిత్రక ఆకాంక్షలను అణగదొక్కి, అభివృద్ధిని విస్మరించే ఏ పాలకులకైనా ఇదే దుఃస్థితి ఎదురవుతుంది. తప్పు తెలుసుకోకుండా, గుణపాఠం నేర్చుకోకుండా, మిలిటెంట్లకు భారత్ మద్దతుందని అనవసర యాగీ చేయటం పాక్ పాలకుల నిస్సహాయతకు అద్దం పడుతోంది.

# మణిపుర్ చక్కబడేనా!



రెండున్నరేళ్లపాటు కనీవినీ ఎరుగని హింసతో అట్టుడికి, నిరుడు ఫిబ్రవరిలో రాష్ట్రపతి పాలనలో కొచ్చిన మణిపుర్‌లో ఎట్టకేలకు బుధవారం మున్నామ్ ఖేమ్‌చంద్ సింగ్ ఆధ్వర్యంలో కొత్త ప్రభుత్వం ఏర్పడింది. కుకీ, నాగా తెగలకు చెందిన ఇద్దరు ఉప ముఖ్యమంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు. రాష్ట్ర రాజకీయాలను శాసించే మెయితీ తెగకు చెందినవారే అయినా ఖేమ్‌చంద్‌కు మధ్యేవాదిగా ముద్ర ఉంది. మణిపుర్ సమాజంలో తీవ్రస్థాయి విద్వేషాలు ప్రబలిన వర్తమానంలో ఆగ్రహావేశాలు అంత త్వరగా సమసిపోవు. అందుకే కుకీ--జో తెగలకు చెందిన పదిమంది ఎమ్మెల్యేల్లో ఎవరూ 'మెయితీ ప్రభుత్వం'లో చేరొద్దంటూ ఆ తెగలకు చెందిన సంస్థలు హెచ్చరించాయి. దాన్ని బేఖాతరు చేసి, ఢిల్లీలోని మణిపుర్ భవన్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ వేదికగా ప్రమాణం చేసిన మహిళా ఎమ్మెల్యే నెమ్చా కిప్‌జెన్‌పై నిప్పులు చెరిగారు. రాజధాని ఇంఫాల్‌లో ఆమె ప్రమాణం చేయలేకపోవటానికి రెండు కారణాలున్నాయి. మెయితీల ఆధిక్యత గల ఇంఫాల్ మణిపుర్ లోయలో ఉంది. వారినుంచి సమస్య ఎదురయ్యే అవకాశం ఉండటంతోపాటు, కుకీలు కూడా దాడిచేసే ప్రమాదం ఉంటుంది. సమస్య ఎంత జటిలంగా మారిందో దీన్నిబట్టి అర్థం చేసుకోవచ్చు. ప్రభుత్వ వ్యవహార శైలి మెరుగ్గావుంటే, ఇలాంటి సమస్యలు త్వరలోనే సర్దుకుంటాయి. అయితే సమాజంలో సామరస్యతకు ముందు సొంతింటిని చక్కదిద్దుకోవటానికి బీజేపీ కృషి చేయాల్సి ఉంది. అధిష్ఠానం మాటవినే సంస్కృతికి భిన్నంగా అప్పటి ముఖ్యమంత్రి బీరేన్ సింగ్ ఇష్టారాజ్యం సాగించారు. పరిస్థితి క్షీణిస్తోందని ఢిల్లీ పెద్దలు హెచ్చరిస్తున్నా ధోరణి మార్చుకోలేదు. రాజీనామా చేయమని ఆదేశిస్తే శిరసావహించి నట్టు కనబడి, పెద్ద డ్రామా సృష్టించి జనం అడ్డుకున్నారని ఆగిపోయారు. ఎట్టకేలకు నిరుడు ఫిబ్రవరి 9న ఆయనతో రాజీనామా చేయించి, రాష్ట్రపతి పాలన విధించాల్సి వచ్చింది. అప్పటికే ఆయన తప్పు మీద తప్పు చేస్తూ వచ్చారు. ఏకపక్షంగా వ్యవహరించి కుకీల్లో అసంతృప్తి రెచ్చగొట్టారు. వారితో కుదిరిన త్రైపాక్షిక ఒప్పందం నుంచి తప్పుకొని ఆగ్రహావేశాలను పెంచారు. వారిని గంజాయి పండించేవారిగా, మాదకద్రవ్య పంపిణీదార్లుగా, అక్రమ వలసదారులకు ఆశ్రయమిచ్చేవారిగా చిత్రించారు. మణిపుర్‌లో హింస చెలరేగే నాటికే అక్కడ ఇరుపక్షాల్లోనూ ప్రభుత్వంపై అవిశ్వాసం ఏర్పడింది. 2023 మే నుంచి హత్యలు, లూటీలు, గృహదహనాలు, పార్థనా స్థలాలకు నిప్పెట్టడ యథేచ్ఛగా కొనసాగాయి. 260 మంది హత్యకు గురయ్యారని, 1,000 మంది గాయపడ్డారని, 32 మంది అదృశ్యమయ్యారని ప్రభుత్వ లెక్కలు చెబుతున్నాయి. 60,000 మందికి పునరావాస శిబిరాలే శాశ్వత చిరునామాలయ్యాయి. అంతా సవ్యంగా ఉన్నందువల్లే ఇప్పుడు ప్రభుత్వం ఏర్పడిందని అనుకోనవసరం లేదు. రాష్ట్రపతి పాలన ఏడాదికి మించి పొడిగిస్తే పార్లమెంటులో రాజ్యాంగ సవరణ అవసరమవుతుంది. అందుకే ప్రభుత్వ ఏర్పాటు తప్పలేదు. ఇప్పటికీ మెయితీలు, కుకీ--జోలు ఒకరి ప్రాంతంలోకి మరొకరు పోయే పరిస్థితి లేదు. తమ ప్రాంతాలకు స్వయంపాలన హక్కు ఇచ్చేందుకు అంగీకరించి, అందుకు నిర్దిష్ట కాల పరిమితిని ఐ

లిఖిత పూర్వకంగా ప్రకటిస్తేనే ప్రస్తుతానికి ప్రభుత్వంలో పాలుపంచు కునేందుకు సిద్ధపడతామని కుకీ--జో తెగలు ఇప్పటికే తెలిపాయి. ఆ విషయంలో ఏమీ తేల్చి చెప్పలేదన్న ఆగ్రహంతోనే కొత్త సర్కారులో ఎవరూ భాగస్వామ్యం తీసుకోవద్దని వారు పిలుపునిచ్చారు. ఆ విషయంలో తదుపరి నిర్ణయం తీసుకోవాల్సిన బాధ్యతను రాష్ట్ర ప్రభుత్వానికే కేంద్రం విడిచిపెట్టదల్చుకున్నదని తాజా పరిణామాలు చెబుతున్నాయి. ఆ నిర్ణయం సంగతలా ఉంచి ముందు సంయమనం పాటించటం, అందరినీ కలుపుకొని వెళ్లటం వంటివి అవసరమని ఖేమ్‌చంద్ తెలుసుకోవాలి. ఎన్నికైన ప్రభుత్వం వస్తే కనీసం సమస్యలు చెప్పుకునే వీలుంటుందని జనం అనుకుంటారు. అలాగని ఇప్పుడున్న పరిస్థితుల్లో తక్షణ పరిష్కారాలపై పెద్ద ఆశలేమీ ఉండవు. ఆ దిశగా ప్రభుత్వం ఆలోచిస్తున్నదన్న విశ్వాసమైతే కలగాలి. ఆ విశ్వాసాన్ని ఖేమ్‌చంద్ ప్రభుత్వం పొంద గలిగితే కొంతమేర విజయం సాధించినట్టే!

# వికసిత్ భారత్ రోడ్ మ్యాప్..

సుస్థిరాభివృద్ధిని కొనసాగిస్తూ సంస్కరణలను పరుగులు పెట్టించే లక్ష్యంతో రూపొందించిన రోడ్ మ్యాప్ కేంద్రం నేడు ప్రవేశపెట్టిన బడ్జెట్. ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ 9వ సారి ప్రవేశపెట్టిన ఈ బడ్జెట్ వికసిత్ భారత్ 2047 సాధనలో ముందడుగు.. గ్లోబల్ జియోపాలిటికల్ అస్థిరతల మధ్య దేశ ఆర్థిక వృద్ధిని నిలబెట్టేలా సంస్కరణాత్మక చర్యలు ఈ బడ్జెట్‌లో కొనసాగించారు. స్వాతంత్రానంతరం దేశ చరిత్రలో ఆదివారం రోజు బడ్జెట్ ప్రవేశపెట్టడం ఇదే మొదటిసారి. బడ్జెట్లో మౌలిక సౌకర్యాలు కల్పన, రక్షణ రంగానికి ప్రాధాన్యత ఇచ్చారు. విద్య వైద్య రంగాలకి గత బడ్జెట్‌తో పోల్చుకుంటే కేటాయింపులు నామమాత్రంగా పెంచారు. నూతన జాతీయ విద్యా విధానం-2020కి అనుగుణంగా విద్యారంగానికి బడ్జెట్‌లో కేటాయింపులు చేయలేకపోయారు. ఖేలో ఇండియా మిషన్, కంటెంట్ క్రియేటర్ ల్యాబ్‌ల ఏర్పాటు వంటి కార్యక్రమాలు తీసుకోవడం హర్షణీయం.

### టాక్స్ హాలిడే.. డేటా సెంటర్లు..

ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకొని, ప్రపంచ దేశాలతో పోటీ పడడానికి సెమీ కండక్టర్ల మిషన్ 2.0 ప్రతిపాదనలు దోహద పడుతాయి. ఈ డేటాసెంటర్ల ఏర్పాటు చేసే కంపెనీలకి ట్యాక్స్ హాలిడే ప్రకటించడం కీలక నిర్ణయం. టాక్స్ హాలిడే ప్రకటించడం వల్ల క్లౌడ్ స్టోరేజ్ కంపెనీలకు భారీ ప్రయోజనం చేకూరుతుంది.

### పొదుపు వద్దు.. వినియోగం ముద్దు..

గత దశాబ్ద కాలంలో ప్రజల జీవన విధానాలను గమనిస్తే వారి జీవన ప్రమాణాలు పెరుగుతూ, క్రమంగా పొదుపు తగ్గుతూ, అప్పులు పెరుగుతూ వస్తున్నాయి. గతంలో ప్రపంచ దేశాలు ఆర్థిక సంక్షోభంలో కూరుకున్నప్పటికీ మన పొదుపు విధానాలు మాత్రమే మనలను కాపాడాయి. తక్కువ సంపాదించే వారి కన్నా, తక్కువ పొదుపు చేసే వారికే ఆర్థిక కష్టాలు వస్తాయి అని గాంధీజీ చెప్పిన మాటలు మనం గమనంలోకి తీసుకోవాలి. కానీ నూతన ఆదాయపన్ను చట్టం ద్వారా సేవింగ్స్ కన్నా వినియోగం పెంచడం ద్వారా మాత్రమే ఆర్థిక అభివృద్ధి సాధిస్తామని ప్రభుత్వం ఆశిస్తున్నట్లు స్పష్టం అవుతుంది.

### వేతన జీవులకు నిరాశ..

ప్రస్తుతం క్రెడిట్ కార్డులు, ఈఎంఐలు మధ్యతరగతి, వేతనజీవుల జీవితాల్లో భాగస్వామ్యం అయ్యాయి. నాణ్యమైన జీవనం కోసం వేతన జీవులు సహజంగా పన్ను మినహాయింపులను కోరుకున్నారు. కానీ వారికి ఈ బడ్జెట్‌లో నిరాశ మిగిలింది. సంస్కరణల ఫలితాలు సామాన్య జనాలకు పూర్తి స్థాయిలో అందడం లేదనే అభిప్రాయం నెలకొంది. నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ గా మనం ఎదిగినప్పటికీ ప్రజల జీవన ప్రమాణాల పెంపుకై ప్రభుత్వాలు తీసుకుంటున్న చర్యల్లో గుణాత్మకత లోపించింది అనే అభిప్రాయం ఉంది.




### స్టాక్ మార్కెట్లకు షాక్..

బడ్జెట్లో ఫ్యూచర్స్, ఆప్షన్స్ ట్రేడింగ్‌పై సెక్యూరిటీస్ లావాదేవీ పన్ను (ఎస్‌టీటీ) పెంపును ఆర్థిక మంత్రి ప్రకటించారు. ఫ్యూచర్స్, ఆప్షన్స్‌పై ఎస్‌టీటీని 0.05 శాతానికి పెంపు నిర్ణయం వల్ల స్టాక్ మార్కెట్లు షాక్ కు గురయ్యాయి. స్టాక్ మార్కెట్లో ట్రేడింగ్ చేసి ఫ్యూచర్లు, ఆప్షన్స్ సెగ్మెంట్లలో స్పెక్యులేషన్ నిరోధించడానికి కోసమే ఎస్టీటిని పెంచుతున్నామని ఆర్థిక మంత్రి ప్రకటించడానాని స్టాక్ మార్కెట్లో జీర్ణించుకోలేకపోయాయి. ఈ రోజు భారీ స్థాయిలో సూచీలు పతనమయ్యాయి. మార్కెట్లో స్పెక్యులేషన్ తగ్గించడానికి ఈ చర్య ఉపయోగపడుతుంది. చిన్న మదుపర్ల కోసం కార్పొరేట్ బై బ్యాక్ కొనుగోళ్లపై 22%, నాన్ కార్పొరేట్ల బై బ్యాక్ కొనుగోళ్లపై 30 శాతం పన్ను విధించడం వంటి నిర్ణయాలు తీసుకున్నారు.

### మౌలిక సౌకర్యాలకు పెద్దపీట..

మౌలిక సౌకర్యాలు కల్పన అనుసంధానంకై ఏడు కొత్త హై స్పీడ్ రైలు క్యాడ్ కారిడార్ల ఏర్పాటు, 20 జాతీయ జలమార్గాల ఏర్పాటు, దేశ ఆర్థిక అభివృద్ధికి ప్రజల జీవన విధానానికి ఎంతగానో దోహదపడుతుంది. దేశీయ సెమీ కండక్టర్లకై మిషన్ 2.0 ఏర్పాటు, బయో ఫార్మాను అంతర్జాతీయ హబ్‌గా మార్చే ప్రక్రియ ప్రపంచ దేశాల్లో భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా మార్చే ప్రక్రియలో కీలకమైన నిర్ణయం. 15,000 మాధ్యమిక పాఠశాలలు, 500 కళాశాలల్లో కంటెంట్ క్రియేటర్ ల్యాబ్‌ల ఏర్పాటు, ముంబయిలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ క్రియేటివ్ టెక్నాలజీస్‌కు సాయం చేసేందుకు బడ్జెట్‌లో ప్రతిపాదనలు చేశారు.

### తెలంగాణకు నిరాశే..

తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి అవసరమైన పలు అభివృద్ధి ప్రాజెక్టులకు నిధులు కేటాయింపులు జరుగుతాయని, కొత్తగా ఐఐఎం, నవోదయ కేంద్రీయ విద్యాసంస్థల ఏర్పాటు రాష్ట్రంలో జరుగుతుందని ఆశించిన తెలంగాణకు నిరాశే ఎదురయింది. ఎప్పటిలాగే ఎన్నికలు జరిగే రాష్ట్రాలకి బడ్జెట్లో ప్రాధాన్యత ఇవ్వడం ఈ బడ్జెట్‌లో కూడా కొనసాగింది. తమిళనాడు, కేరళ, పుదుచ్చేరి వంటి రాష్ట్రాల్లో రాబోయే అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని ఆయా రాష్ట్రాలకి కేటాయింపులు పెరిగాయి. యువత నైపుణ్యాల పెంపు, చిన్న మధ్యతరగతి పరిశ్రమలకు ప్రోత్సాహకాలు, టెక్స్టైల్ మెగా క్లస్టర్ జోన్‌ల ఏర్పాటు, మౌలిక వసతుల కోసం రిస్క్ ఫండ్ ఏర్పాటు చేయడం శుభ పరిణామం..

# కలలు కనకపోవడం నేరం : మోడీ



న్యూఢిల్లీ : కలలు కనకపోవడం నేరం అని ప్రధాని మోడీ విద్యార్థులకు చెప్పారు. పెద్ద కలలు కనాలి. ఆ కలల సాకారం చేసుకోవడానికి కార్యాచరణ ఉండాలని మోడీ విద్యార్థులకు సూచించారు. సిబిఎస్ఇ, ఐఎస్‌సిఇ, ఇతర బోర్డ్ ఎగ్జామ్స్ సమీపిస్తున్న తరుణంలో 'పరీక్షా పే చర్చ' 9వ ఎడిషన్ సందర్భంగా మోడీ ఎగ్జామ్ వారియర్స్‌తో సంభాషించారు. మోడీతో వివిధ రాష్ట్రాల విద్యార్థులు ముచ్చటించారు. గుజరాత్‌లోని దేవ్‌మోగ్రా, కోయంబత్తూరు, రాయ్‌పూర్, గౌహతిల నుంచి వచ్చిన విద్యార్థులతో ఆయన సంభాషణలు జరిగాయి. కలలు కనకపోవడం నేరం. కచ్చితంగా కలలు కనాలి. కానీ కలల్ని అనుకుంటే సరిపోదు. దానికితగ్గట్టుగా కార్యాచరణ ఉండాలి. జీవితంలో ప్రతిదానిలో సమతుల్యత ఉండాలి. మీరు ఒకవైపే వంగి ఉంటే కచ్చితంగా పడిపోతారు' అని మోడీ అన్నారు. నైపుణ్యాలు రెండు రకాలు. జీవిత నైపుణ్యాలు, వృత్తి నైపుణ్యాలు. ఎవరైనా దేనిపై దృష్టి పెట్టాలని నన్ను అడిగతే.. రెండింటిపై దృష్టి పెట్టమని చెబుతాను. ఇవి రెండు ఒకదానికొకటి ముడిపడి ఉంటాయి. అధ్యయనం చేయకుండా, గమనించకుండా, జ్ఞానాన్ని అన్వయించకుండా ఏదైనా నైపుణ్యాన్ని సంపాదించచ్చా? నైపుణ్యం ప్రారంభం జ్ఞానంతోనే.. దాని ప్రాముఖ్యతను తక్కువ అంచనా వేయలేము అని ప్రధాని విద్యార్థులకు సలహానిచ్చారు. విద్యను భారంగా భావించకూడదు. ఇందులో చొరవ, ప్రమేయం ఉండాలి. చిన్న చిన్న చదువులు విజయాన్ని అందివ్వవు. జీవితం కేవలం పరీక్షల గురించి కాదు. విద్య మన అభివృద్ధికి ఒక మాధ్యమం మాత్రమే. మార్కులపై మాత్రమే దృష్టి పెట్టకుండా.. ప్రతి ఒక్కరూ తరగతి గదులు, పరీక్షలకు మించి జీవితంలో మెరుగుదలపై దృష్టి పెట్టాలి. కొన్నిసార్లు ఉపాధ్యాయులు పరీక్షలకు ముఖ్యమైన వాటిని మాత్రమే బోధిస్తారు. కానీ మంచి ఉపాధ్యాయుడు ప్రతిదీ బోధిస్తాడు. మొత్తం మెరుగుదలపై దృష్టి పెడతాడు అని మోడీ అన్నారు. ఈ సందర్భంగా అంధుల మహిళా క్రికెట్ టీమ్ సభ్యులను కలిసిన విషయాన్ని ఆయన ప్రస్తావించారు. 'వారికి ఇళ్లు లేవు. వారు అంధులు. అయినప్పటికీ వారు ఆడటం నేర్చుకుని, వారి వైకల్యం ఉన్నప్పటికీ ఈ స్థాయికి చేరుకున్నారు. నేను వారి కథలు విన్నప్పుడు నా కళ్లలో నీళ్లు తిరిగాయి' అని ఆయన అన్నారు. కంఫర్ట్ జోన్ జీవితాన్ని రూపొందిస్తుందనే భ్రమలో మనం ఉండకూడదు. మనం ఎలా జీవిస్తామో దాని ద్వారా జీవితం ఏర్పడుతుంది. 2047 నాటికి మీరందరూ 35 -- 40 సంవత్సరాల మధ్య ఉంటారు. వికసిత్ భారత్‌ను నిర్మించడానికి నేను ఎవరి కోసం కష్టపడి పనిచేస్తున్నాను? మీరు కూడా దాని కోసం పని చేయకూడదా? అని అడిగారు. అలాగే దేశీయ తయారీకి మద్దతు ఇవ్వాలని యువ భారతీయులకు పిలుపినిచ్చారు. మనం భారతీయ ఉత్పత్తులను కొనుగోలు చేసి ఉపయోగించాలి అని నొక్కి చెప్పాలని ఆయన అన్నారు. గతేడాది సెప్టెంబర్ 17కి నాకు 75 సంవత్సరాలు పూర్తయ్యాయి. నాకు ఇంకా 25 సంవత్సరాలు మిగిలి ఉన్నాయి. నేను గతాన్ని లెక్కించను. మిగిలిఉన్నదాన్ని లెక్కించను. నేను ఎల్లప్పుడూ రాబోయే వాటిపై దృష్టి పెడతాను. విద్యార్థులు గత వైఫల్యాల గురించి ఆలోచించకుండా భవిష్యత్తు అవకాశాలపై దృష్టి పెట్టాలని మోడీ విద్యార్థులను కోరారు.

# విజయ్ రిట్ పిటిషన్‌ను కొట్టివేసిన మద్రాస్ హైకోర్టు



చెన్నై : పన్ను జరిమానా కేసులో ప్రముఖ నటుడు, తమిళగ వెట్రి కజగమ్ (టివికె) అధ్యక్షుడు విజయ్ రిట్ పిటిషన్‌ను మద్రాస్ హై కోర్టు శుక్రవారం కొట్టివేసింది. 2015 సెప్టెంబర్ 30న ఐటి అధికారులు నిర్వహించిన సోదాలను అనుసరించి మాత్రమే నటుడు విజయ్ పన్నులు చెల్లించారని, అంతకు ముందు వచ్చిన ఆదాయానికి సంబంధించి కాదని, ఐటి శాఖ విధించిన జరిమానాను రద్దుచేయలేమని జస్టిస్ సెంథిల్ కుమార్ రామమూర్తి తీర్పునిచ్చారు. ఆదాయపన్ను చట్టం ప్రకారం నిర్దేశించిన కాల పరిమితిలోపు జరిమానా ఉత్తర్వు జారీ చేయబడిందని ఆయన తేల్చారు. 2015-16 ఆర్థిక సంవత్సరంలో అదనపు ఆదాయాన్ని స్వచ్ఛందంగా వెల్లడించినందుకు ఆదాయ పన్ను శాఖ తనకు రూ.1.50కోట్ల జరిమానా విధించడాన్ని వ్యతిరేకిస్తూ 2022లో నటుడు విజయ్ రిట్ పిటిషన్‌ను దాఖలు చేసిన సంగతి తెలిసిందే. 2015లో వచ్చిన పులి సినిమా నిర్మాతలు, ఎస్‌కెటి స్టూడియోస్‌కు చెందిన పి.టి.సెల్వకుమార్, శిబు చెక్కుల ద్వారా రూ.16కోట్ల పారితోషకంతో పాటు రూ.4.93 కోట్ల నగదును చెల్లించారని, చెక్కు మొత్తానికి మాత్రమే పన్ను మినహాయింపు (టిడిఎస్) జమ చేశారని, నగదు లావాదేవీకి కాదని ఐటి శాఖ పేర్కొంది.

# లోక్‌సభలో గందరగోళం.. సోమవారానికి వాయిదా..!



న్యూఢిల్లీ : లోక్‌సభలో ప్రతిపక్ష సభ్యుల ఆందోళనలతో సభ సోమవారానికి వాయిదా పడింది. గురువారం ప్రధాని మోడీ రాజ్యసభలో చేసిన విమర్శలపై ప్రతిపక్ష సభ్యులు అభ్యంతరం వ్యక్తం చేశారు. లోక్‌సభలో రాహుల్‌గాంధీని ఎందుకు మాట్లాడనివ్వడం లేదని వారు ప్రశ్నించారు. ఈరోజు సభ ప్రారంభం అయిన కొద్ది నిమిషాలనే 12 గంటలకు వాయిదా పడింది. ప్రతిపక్ష ఎంపీలు ప్రవేశపెట్టిన వాయిదా తీర్మానాలను స్పీకర్ తిరస్కరించారు. పలువురు సభ్యులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ప్లకార్డులు ప్రదర్శించారు. ప్రతిపక్ష సభ్యులకు స్పీకర్ ఓంబిర్లా నచ్చజెప్పే ప్రయత్నం చేసినప్పటికీ వారు వినిపించుకోలేదు. దీంతో స్పీకర్ సోమవారానికి వాయిదా వేశారు.లోక్‌సభలో ఈ బడ్జెట్ సెషన్‌లో ఇప్పటికే 19 గంటల 13 నిమిషాల సమయం వృథా అయ్యిందని స్పీకర్ తెలిపారు. కాగా పార్లమెంట్‌లో తొలి విడత బడ్జెట్ సమావేశాలు ఈ నెల 13తో ముగియనున్నాయి. మార్చి 9న రెండో విడత సమావేశాలు ప్రారంభం కానున్నాయి. ఫిబ్రవరి 9 నుంచి లోక్‌సభలో బడ్జెట్‌పై చర్చ జరుగనుంది.

# గడ్చిరోలిలో భీకర ఎన్‌కౌంటర్.. ముగ్గురు మావోయిస్టుల మృతి



గడ్చిరోలి: మహారాష్ట్రలో గడ్చిరోలి జిల్లాలో భద్రతా దళాలు, మావోయిస్టుల మధ్య ఎదురు కాల్పులు జరుగుతున్నాయి. ఈ ఘటనలో ముగ్గురు మావోయిస్టులు మృతి చెందారు. మృతుల్లో మహిళా మావోయిస్టు ఉన్నట్లు గుర్తించారు. ఎదురుకాల్పుల్లో గాయపడిన పోలీసు అధికారి.. చికిత్స పొందుతూ మరణించారు. జవాన్ దీపక్ మాడవి మృతి చెందగా.. మరో కమాండో జగో మాడవి తీవ్రంగా గాయపడ్డారు. ఘటనా స్థలంలో ఒక ఏకే-47 రైఫిల్, ఎస్‌ఎల్‌ఆర్ తుపాకీ లభించాయి. అహేరికి చెందిన దీపక్ చిన్నా మడవి (38) అనే జవాన్ కాల్పుల్లో తీవ్రంగా గాయపడ్డారు. అతడిని అబూజ్‌మడ్ అడవుల నుండి ఎయిర్‌లిఫ్ట్ చేసి ఆసుపత్రికి తరలించినప్పటికీ, ఫలితం లేకపోయింది. మరో జవాన్ జోగా మడవి కూడా గాయపడ్డారు. ఆయనకు ప్రాణాపాయం లేదని వైద్యులు తెలిపారు. ఫిబ్రవరి 3న రాత్రి, మావోయిస్టుల సంచారం ఉందన్న పక్కా సమాచారంతో గడ్చిరోలి పోలీసులు ఆపరేషన్ ప్రారంభించారు. ఈ గాలింపు చర్యల్లో మొత్తం 14 సి -60 యూనిట్లు, సీఆర్‌పీఎస్‌కి చెందిన క్విక్ యాక్షన్ టీమ్ పాల్గొన్నాయి. మంగళవారం జరిగిన కాల్పుల తర్వాత, భద్రతా దళాలు రెండు మావోయిస్టు క్యాంపులను ధ్వంసం చేసి భారీగా సామాగ్రిని స్వాధీనం చేసుకున్నాయి. దట్టమైన అడవి, కఠినమైన భౌగోళిక పరిస్థితులను ఆసరాగా చేసుకుని కొంతమంది మావోయిస్టులు తప్పించుకున్నట్లు పోలీసులు తెలిపారు. గడ్చిరోలి ఎస్పీ నీలోత్పల్ తెలిపిన వివరాల ప్రకారం, సరిహద్దు ప్రాంతాల్లో మిగిలి ఉన్న మావోయిస్టుల కోసం అన్వేషణ ఇంకా కొనసాగుతోంది.

# అంతరిక్ష సంక్షేమం కోసం స్టార్‌గేజ్

**ఉపగ్రహాలు ఢీకొట్టకుండా అప్రమత్తం చేయనున్న వ్యవస్థ**

**వేల ఉపగ్రహాల తాజా లొకేషన్ ఉచితంగా షేరింగ్**

**కొత్తగా అందుబాటులోకి తెచ్చిన స్పేస్‌ఎక్స్**



ఇతరుల బాగు కోరే వారే మంచి మనిషి అని శతాబ్దాలుగా వింటున్నాం. ఇప్పుడీ మంచి పనిని అంతరిక్ష వేదిగా ఆచరించి చూపుతా మని ప్రపంచ కుబేరుడు ఎలాన్‌మస్క్‌కు చెందిన 'స్పేస్‌ఎక్స్' సంస్థ శనివారం ప్రకటించింది. అంతరిక్షంలో వందల కిలోమీటర్ల ఎత్తులో వేర్వేరు కక్ష్యల్లో తిరిగే కృత్రిమ ఉపగ్రహాలు హఠాత్తుగా స్థానచలనం చెందిన విపత్కర సందర్భాల్లో సమీప ఉపగ్రహాల ఆపరేటర్లను అప్రమత్తంచేసే అత్యాధునిక ఆన్‌లైన్ టూల్ 'స్టార్‌గేజ్'ను అందుబాటులోకి తెచ్చినట్లుస్పేస్‌ఎక్స్ ప్రకటించింది. దీనిని స్పేస్ సిట్యూవేషనల్ అవేర్‌నెస్ సిస్టమ్ అని కూడా పిలుస్తున్నారు.

## ఏమిటీ స్టార్‌గేజ్?

ఇదొక అప్రమత్త వ్యవస్థ. ఉపగ్రహాల ఇంధనం ఖాళీ అవడం, లేదా ఉపగ్రహం విఫలమై దిగువ కక్ష్యలోకి జారిపోవడం లేదా స్వేచ్ఛగా ఇష్టమొచ్చినట్లు తిరిగే సందర్భాల్లో అవి అంతరిక్ష బాంబుల్లా మారిపోతాయి. సమీప ఉపగ్రహాలకు ఢీకొట్టి సర్వనాశనం చేస్తాయి. తర్వాత ఇది శృంఖల చర్యలా విశృంఖలంగా జరిగి వందల ఉపగ్రహాలు ధ్వంసమయ్యే పెను ప్రమాదముంది. ఈ అంతరిక్ష ప్రమాదాన్ని మొగ్గదశలోనే తుంచేసే శక్తి ఈ స్టార్‌గేజ్‌కు ఉంది. అస్తవ్యస్తంగా కదులుతున్న ఉపగ్రహాల జాడ, లొకేషన్‌ను ఇతర ఆపరేటర్లకు ఉచితంగా స్పేస్‌ఎక్స్ అందిస్తుంది. దాంతో తమ ఉపగ్రహాలను ఆ ప్రమాదకర ఉపగ్రహం నుంచి దూరంగా తీసుకెళ్లడమో, దిగువ కక్ష్యలోకి సురక్షితంగా మార్చడమో సాధ్యమవుతుంది. దీంతో ఉపగ్రహాల యాక్సిడెంట్‌ను నివారించవచ్చు. కేవలం ఉపగ్రహాలు మాత్రమేకాకుండా హఠాత్తుగా దూసుకొచ్చిన చిన్నపాటి గ్రహశకలాల లొకేషన్‌నూ ఆపరేటర్లకు స్టార్‌గేజ్ అందిస్తుంది. అత్యంత ఖచ్చితత్వంతో కూడిన సమాచారం ఇవ్వడం స్టార్‌గేజ్ ప్రత్యేకత. అత్యాధుని సెన్సార్లు, సంక్లిష్టమైన సాఫ్ట్‌వేర్ సాయంతో పాత ఉపగ్రహాల శకలాలనూ స్టార్‌గేజ్ గుర్తించి వాటి జాడను ఆపరేటర్లకు అందజేస్తుంది. ఒకచోట పోగుబడిన శకలాల ప్రాంతాలను గుర్తించి అప్రమత్తంచేస్తుంది. ఉపగ్రహాలు ఢీకొట్టే అవకాశాలు గణనీయంగా తగ్గించి తద్వారా అంతరిక్ష చెత్త పోగుబడకుండా, ఆ ప్రాంతంలో మరో కొత్త ఉపగ్రహం వచ్చి చేరేందుకు మార్గం సుగమం చేస్తుంది. పౌర, సౌనిక, నిఘా, వాతావరణ ఉపగ్రహాల ప్రయోగాలతో దిగువ భూకక్ష్యల్లో కొత్త ఉపగ్రహాల రద్దీ విపరీతంగా పెరిగిపోయింది. దీనికితోడు వేలాది ఉపగ్రహాల కూటమి స్టార్‌లింక్‌తో ఉపగ్రహాల సంఖ్య వేలాదిగా ఎక్కువైంది. ఈ తరుణంలో అంతరిక్షం సైతం ఒక రద్దీ అయిన రహదారిలో మారింది. రోడ్డుపై వాహనాలను క్రమబద్ధీకరించే ట్రాఫిక్ కానిస్టేబుల్ తరహా వ్యవస్థ తక్షణావసరమైంది. ఈ అవసరాన్ని స్టార్‌గేజ్ తీర్చనుంది.

## అదనంగా కంజంక్షన్ స్క్రీనింగ్ సర్వీస్..

ఇప్పుడున్న ఉపగ్రహాలు కొన్ని గంటల తర్వాత ఏ దిశగా ఎంత దూరం కదులుతాయి అనే వివరాలను స్టార్‌గేజ్ ఇతర ప్రభుత్వ, ప్రైవేట్ ఉపగ్రహాల ఆపరేటర్లకు ఉచితంగా అందివ్వనుంది. దీంతో తోటి ఉపగ్రహాలతోపాటు ఖగోళ వస్తువులు, స్పేస్ చెత్త ఎక్కడున్నాయో ఇట్టే తెల్సిపోతుంది. వీటికి అనుగు ణంగా ఆపరేటర్లు తమ భవిష్యత్ ఉ పగ్రహాల ప్రయోగాల తేదీలను సవరించుకోవ చ్చు. దీని వల్ల అత్యంత విలువైన సమయం, ప్రయోగాల ఖర్చు కలిసివస్తాయి. స్టార్‌గేజ్ అందించనున్న అత్యంత విలువైన డేటా షేరింగ్ సమాచారాన్ని నాసా, ఇతర అంతర్జాతీయ ఉపగ్రహ ఆపరేటర్లు ఎప్పట్నుంచో కోరుతుండగా ఇన్నేళ్లకు ఇది సాకారమైంది. గత ఏడాది డిసెంబర్‌లో స్టార్‌లింక్ ఉపగ్రహ కూటమికి అత్యంత సమీపంగా చైనా ఉపగ్రహం దూసుకొచ్చింది. అవి ఢీకొట్టే పెనువినాశనం సంభవించేది. దీంతో భయపడిన స్టార్‌లింక్ ఏకంగా తమ 4,400 ఉపగ్రహాలను వెనువెంటనే 480 కిలోమీటర్ల దిగువ కక్ష్యలోకి తీసుకురావాల్సి వచ్చింది. ఇలాంటి ఘటనలు పునరావృతం కావొద్దనే సదుద్దేశంతో ఉచితంగా ఈ సేవలను స్టార్‌లింక్ అంతర్జాతీయంగా అన్ని దేశాలకు అందుబాటులోకి తెచ్చింది. కంజంక్షన్ డేటా మెసేజెస్(సీడీఎం)లను ఎప్పటికప్పుడు స్టార్‌గేజ్ పంపనుంది. కంజంక్షన్ స్క్రీనింగ్ సర్వీస్ ద్వారా గంటల తర్వాత రావాల్సిన డేటాను కేవలం నిమిషాల్లోనే సీడీఎంల రూపంలో ఆపరేటర్లు పొందొచ్చు.

# ఇండియా టీచింగ్..వరల్డ్ లెర్నింగ్

**దేశీ ఎడ్‌టెక్ ఎక్స్‌పోర్ట్ స్టోరీ స్టార్ట్**

**థాయ్, వియత్నాం టార్గెట్**

**బెంగళూరు నుంచి బ్యాంకాక్ వరకు ఎడ్‌టెక్ దూకుడు**

**యూఏఈ నుంచి ఇండోనేసియా వరకు మన కంపెనీల హవా**

**క్యూలో అప్‌గ్రాడ్, సింప్లీలెర్న్, బ్రైట్‌చాన్స్**

**అంతర్జాతీయ మార్కెట్ల నుంచి 25 శాతం వరకు ఆదాయం**



దేశీ ఎడ్‌టెక్ కంపెనీలు అంతర్జాతీయంగా అవకాశాలను అందిపుచ్చుకునే క్రమంలో విదేశాల బాట పడుతున్నాయి. పశ్చిమాసియా, ఆగ్నేయాసియా దేశాలకు విద్యా వ్యాపారాన్ని దూకుడుగా విస్తరిస్తున్నాయి. అప్‌గ్రాడ్, సింప్లీలెర్న్, బ్రైట్‌చాన్స్ మొదలైనవి ఈ లిస్టులో ఉన్నాయి. మన ఎడ్‌టెక్ కంపెనీలు ప్రధానంగా ఆగ్నేయాసియా, దక్షిణాసియాపై దృష్టి పెడుతున్నాయి. యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, సౌదీ అరేబియా, వియత్నాం, థాయ్‌ల్యాండ్, ఇండొనేసియా, ఫిలిప్పీన్స్‌లాంటి మార్కెట్లలో విస్తరిస్తున్నాయి. ఆయా మార్కెట్లలో వినియోగదారుల ప్రొఫైల్ దాదాపు మన దేశం తరహాలోనే ఉండటం ఇందుకు కారణమని పరిశ్రమ వర్గాలు తెలిపాయి.

**థాయ్, వియత్నాంలో అప్‌గ్రాడ్:** టీమ్‌లీజ్ గణాంకాల ప్రకారం ఆగ్నేయాసియా, ఆఫ్రికా తదితర మార్కెట్లలో 35 ఏళ్ల లోపు వయస్సు గల వారు 2 కోట్ల మంది పైగా ఉన్నారు. ఈ నేపథ్యంలోనే ఆయా ప్రాంతాలపై మన సంస్థలు దృష్టి పెడుతున్నాయి. బెంగళూరుకు చెందిన అప్‌గ్రాడ్ సంస్థ థాయ్‌ల్యాండ్, వియత్నాంలో కార్యకలాపాలు విస్తరించింది. అలాగే యూఏఈ, మేనా ప్రాంతంలో (మధ్యప్రాచ్యం, ఉత్తర ఆఫ్రికా) వర్క్‌ఫోర్స్ శిక్షణకు సంబంధించి వివిధ సంస్థలతో భాగస్వామ్యాలు కుదుర్చుకుంది. నైపుణ్యాల్లో శిక్షణనిచ్చే సింప్లీలెర్న్ కంపెనీ వివిధ సంస్థలు, ప్రభుత్వాల భాగస్వామ్యాలతో అమెరికా, బ్రిటన్, పశ్చిమాసియావ్యాప్తంగా కార్యకలాపాలు నిర్వహిస్తోంది. ఇక కిడ్స్ లెర్నింగ్ ప్లాట్‌ఫాం అయిన బ్రైట్‌ఛాంప్స్ సంస్థ ఏకంగా 30 పైగా దేశాల్లో విస్తరించింది. యూఏఈ, సౌదీ అరేబియా, వియత్నాం మొదలైనవి వీటిలో ఉన్నాయి.

**ఆకర్షణీయంగా ఆగ్నేయాసియా:** వియత్నాం, థాయ్‌ల్యాండ్ లాంటి ఆగ్నేయాసియా దేశాలు వేగంగా డిజిటల్ ఎకానమీలుగా వృద్ధి చెందుతున్నాయి. దీంతో కెరియర్ పురోగతికి సంబంధించిన కోర్సులను నేర్చుకోవడంపై పెరుగుతున్న ఆసక్తిని అవకాశంగా మల్చుకోవడంపై ఎడ్‌టెక్ కంపెనీలు దృష్టి పెడుతున్నాయి. 2024--25లో అప్‌గ్రాడ్ ఆదాయంలో అంతర్జాతీయ మార్కెట్ల వాటా 20--25 శాతంగా నమోదైంది. అటు సింప్లీలెర్న్ అంతర్జాతీయ యూజర్లలో 11 శాతం మంది బ్రిటన్, పశ్చిమాసియాలో ఉన్నారు. ఇక తమ గ్లోబల్ యూజర్లలో 30 శాతం మంది ఆగ్నేయాసియా, దక్షిణాసియా వారు ఉన్నారని బ్రైట్‌ఛాంప్స్ పేర్కొంది.

**అంతర్జాతీయంగా పోటీ:** మన కంపెనీలు ప్రపంచవ్యాప్తంగా ఎదుగుతున్నప్పటికీ అంతర్జాతీయ దిగ్గజాల నుంచి పోటీ ఎదుర్కొనాల్సి వస్తోంది. యుడెమి, ఎరుడైటస్, యుడాసిటీ, కోర్సెరాలాంటి గ్లోబల్ సంస్థలు కూడా ఈ ప్రాంతాల్లో దూకుడుగా విస్తరిస్తున్నాయి. తమకు విదేశీ మార్కెట్లలో కోర్సెరా, ఎరుడైటస్ నుంచి పోటీ ఉంటోందని అప్‌గ్రేడ్ వర్గాలు తెలిపాయి. పశ్చిమాసియాలో ఎమెరిటస్, కోర్సెరా, యుడాసిటీలను సింప్లీలెర్న్ ఢీకొంటోంది. మిగతా సంస్థలతో పోలిస్తే తక్కువ వ్యయాలతో, స్థానిక అవసరాలకు అనుగుణంగా, నాణ్యమైన శిక్షణ అందించడం ద్వారా దేశీ కంపెనీలు.. ఆయా మార్కెట్లలో పటిష్టపడేందుకు ప్రయతి?నస్తున్నాయి. లీడ్ గ్రూప్ ఈ ఏడాది 1,200 పాఠశాలలతో భాగస్వామ్యాలను లక్ష్యంగా పెట్టుకుంది.

# 'సేవా' కుటుంబం

**పిల్లలతో కలిసి సేవా కార్యక్రమాలు**

**కుటుంబ బంధాలకు సూపర్ పవర్**

**పేరెంటింగ్‌తో పాటు వాలంటీరింగ్**

**బాలల వ్యక్తిత్వ నిర్మాణానికి పునాది**

**సామాజిక సేవకూ ఇదే ఆరంభం**

**వెల్లడిస్తున్న తాజా అధ్యయనాలు**



కుటుంబం అంతా కలిసి పాల్గొనే సేవా కార్యక్రమాలు పిల్లల వ్యక్తిత్వాన్ని చక్కగా రూపుదిద్దటమే కాకుండా, వారిని బాధ్యత గల పౌరులుగా తీర్చి దిద్దుతాయని తాజా అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి. అంతేకాదు, ఒక మంచి పని కోసం కుటుంబం అంతా కలిసికట్టుగా శ్రమించటం వల్ల, పిల్లలు పెరిగి పెద్దయ్యాక అవి తీపి జ్ఞాపకాలుగామిగిలిపోతాయని మనోవికాస నిపుణలు చెబుతున్నారు. ఇతరులకు సహాయం చేయడంలోని గొప్పతనం, ఔన్నత్యం 'వాలంటీరింగ్' ద్వారా పిల్లలకు అర్థం అవుతుంది. దీనివల్ల వారిలో జాలి, దయ, కరుణ, ఓర్పు, కృతజ్ఞతా భావం వంటి మంచి గుణాలు ఏర్పడతాయి. మనం చేసే చిన్న సాయమైనా ఒకరి జీవితంలో ఎంత పెద్ద మార్పును తీసుకురాగలదో పిల్లలు స్వయంగా తెలుసుకుంటారు.

## ఆత్మ విశ్వాసం పెరుగుతుంది

తల్లిదండ్రులు పిల్లల్ని తరచూ సేవా కార్యక్రమాలలో పాలుపంచుకోవటానికి తీసుకెళ్లటం వల్ల పిల్లల్లో ఆత్మవిశ్వాసం పెరుగుతుంది. ఇతరుల పట్ల ప్రేమతో మెలుగుతారు. నలుగురితో కలిసి పని చేయటం నేర్చుకుంటారు. సమస్యలను ఎదుర్కొనే నైపుణ్యాలను అలవరచుకుంటారు.

## కుటుంబ బంధం బలపడుతుంది

ఇంట్లో అందరూ కలిసి సేవా కార్యక్రమాల్లో పాల్గొనడం వల్ల, రోజూవారీ పనుల ఒత్తిడి లేకుండా కుటుంబ సభ్యులందరూ ఆహ్లాదకరమైన సమయాన్ని గడపవచ్చు. ఫోన్లకు, టీవీలకు లేదా ఇంటి పనులకే పరిమితం అయిపోకుండా.. ఒక మంచి లక్ష్యం కోసం అందరూ కలిసి పనిచేసినట్లవుతుంది. ఇది కుటుంబ సభ్యుల మధ్య అనుబంధాలను బలపరుస్తుంది.

## ఎలాంటి సేవల్ని ఎంచుకోవాలి?

పిల్లల వయసును బట్టి, వారికి ఆసక్తి ఉన్న పనులు ఎంచుకోవడం ముఖ్యం. చిన్న పిల్లలైతే చేతులతో చేసే చిన్న చిన్న పనులను ఇష్టపడతారు, అదే కొంచెం పెద్ద పిల్లలైతే బాధ్యత తీసుకునే పనులను లేదా నాయకత్వం వహించే పనులకు చొరవ చూపుతారు. ఏమైనా, అది వారికి సరదాగా అనిపించాలి. ఆ పని తప్పక చేయాలనే ఉత్సాహం వారిలో కలగాలి. పనుల ఎంపికకు ఇవే గీటురాళ్లు. నెలకు ఒక్కసారి.. కుదరకపోతే రెండునెలలకు ఒక్కసారైనా వాలంటీరింగ్ చేసినా చాలు, అది పిల్లల జీవితాల్లో గొప్ప మార్పు తెస్తుంది.

## నివేదికలు..అధ్యయనాలు

'పాయింట్స్ ఆఫ్ లైట్' అనే స్వచ్ఛంద సంస్థ ఏటా 'ఫ్యామిలీ వాలంటీర్ డే' ని నిర్వహిస్తుంది. కుటుంబంతో కలిసి సేవ చేయడం వల్ల పిల్లల్లో సహానుభూతి పెరుగుతుందని, సామాజిక బాధ్యత అలవడుతుందని వారి అధ్యయనాలు చెబుతున్నాయి. యూనివర్సిటీ ఆఫ్ టెక్సాస్ సర్వే ప్రకారం, స్వచ్ఛంద సేవల్లో పాల్గొనే పిల్లల్లో ఆందోళన, డిప్రెషన్ వంటి సమస్యలు 18 నుంచి 35 శాతం వరకు తక్కువగా ఉంటున్నాయి. ఇండియానా యూనివర్సిటీ జరిపిన సర్వేలో టీనేజర్లు, బాలలు సేవా కార్యక్రమాలలో పాల్గొనటం ద్వారా సమాజం తీరును గ్రహిస్తున్నారు. సానుకూల దృక్పథాన్ని ఏర్పరచుకుంటున్నారు. చిన్నప్పటి నుండి సేవ చేసే అలవాటు ఉన్న పిల్లలు, పెద్దయ్యాక కూడా సమాజానికి సేవ చేసే అవకాశం 50 శాతం ఎక్కువగా ఉంటుందని 'కార్పొరేషన్ ఫర్ నేషనల్ అండ్ కమ్యూనిటీ సర్వీస్' గణాంకాలు చెబుతున్నాయి.

లోకల్ గైడ్ www.localguidenews.com తెలంగాణ





## మహాప్రస్థానం సమీపంలో దోపిడీ కేసు ఛేదించిన రాయదుర్గం పోలీసులు



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): రాయదుర్గం పోలీస్ స్టేషన్ పరిధిలో మహాప్రస్థానం సమీపంలో జరిగిన దోపిడీ కేసును పోలీసులు విజయవంతంగా ఛేదించినట్లు రాయదుర్గం డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ టి.భూపతి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహమ్మద్ ఒవైసి అనే వ్యక్తి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు. ఫిర్యాదు ప్రకారం ఈ నెల 3వ తేదీ రాత్రి సుమారు 10.30 గంటల సమయంలో నిందితుడు మహమ్మద్ జావీద్, మహమ్మద్ ఒవైసిపై రాయితో దాడి చేసి గాయపరిచినట్లు తెలిపారు. అనంతరం బాధితుడి మొబైల్ ఫోన్‌ను లాక్కొని, అతని యూపీఐ ఖాతా ద్వారా రు.400 నగదు బదిలీ చేయించుకొని ద్విచక్ర వాహనంపై పరారైనట్లు వెల్లడించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి ప్రత్యేక బృందాలతో దర్యాప్తు చేపట్టిన రాయదుర్గం పీఎస్ క్రైమ్ సిబ్బంది, ఈ నెల 5వ తేదీన నిందితుడిని చాకచక్యంగా అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. నిందితుడి వద్ద నుంచి దొంగిలించిన మొబైల్ ఫోన్‌తో పాటు మరో రెండు మొబైల్ ఫోన్లు, నేరానికి ఉపయోగించిన ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. నిందితుడిని న్యాయస్థానం ముందు హాజరుపరచి రిమాండ్‌కు తరలించినట్లు డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ టి.భూపతి తెలిపారు. ఈ కేసును త్వరితగతిన ఛేదించిన క్రైమ్ సిబ్బందిని ఆయన అభినందించారు.

## కాంగ్రెస్ పార్టీకి ఓటు షాద్ నగర్ ప్రగతికి ఓటు

### తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి కేశంపేట మండలం మాజీ జెడ్పిటిసి



( లోకల్ గైడ్ షాద్ నగర్)మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా షాద్నగర్ లోని 25వ వార్డులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పెంటయ్యను గెలిపించాలని ఓటర్ మహాశయులను అభ్యర్థిస్తూ ముమ్మరంగా ప్రచారం నిర్వహించిన మాజీ జెడ్పిటిసి విశాల మరియు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, వార్డు సభ్యులు. ఈ సందర్భంగా వార్డు వ్యాప్తంగా ఇంటింటి ప్రచారాన్ని కొనసాగించారు.వార్డులోని వివిధ కాలనీల్లో పర్యటించి ప్రజలతో మమేకమై మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ప్రజల పక్షానే నిలుస్తుందని, ప్రజల విశ్వాసమే తమకు అసలైన బలమని వారు స్పష్టం చేశారు.ఈ సందర్భంగా కాలనీ వాసులు ఎదుర్కొంటున్న సమస్యలకు ప్రాధాన్యత ఇస్తూ దశలవారీగా పరిష్కారాలు చూపుతామన పేర్కొన్నారు.

## ప్రగతి వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో బాలస్వస్థ్య ఉచిత పిల్లల ఆరోగ్య శిబిరం

బూర్గుల మరియు కడియాల కుంట తండా గ్రామాలలో 0-10 సంవత్సరాల పిల్లలకు శిబిరం

బరువు, ఎత్తు కొలతలు, పిల్లల వైద్య నిపుణులు చేత పరీక్షలు .



( లోకల్ గైడ్ షాద్ నగర్)రంగారెడ్డి జిల్లా ఫరూఖ్ నగర్ మండల పరిధిలోని మరియు కడియాల కుంట గ్రామాలలో ప్రభుత్వ పాఠశాలలో ప్రగతి వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో శుక్రవారం ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. పిల్లల వైద్యుల అసోసియేషన్ నుండి పిల్లల ఆరోగ్య నిపుణులు డాక్టర్ అర్జున్ వారి బృందం సందర్శించి చిన్నారులకు పలు రకాల చికిత్సలు అందించడం జరిగింది. ఈ వైద్య శిబిరం లో ఇరు గ్రామాల అంగన్ వాడి, ఉన్నత మరియు ప్రాథమిక పాఠశాలల నుండి విద్యార్థులకు సుమారుగా 400 మందికి పైగా పిల్లలకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. పోషకాహార లోపం ఉన్న పిల్లలకు పోషకాహార సప్లిమెంట్లను పంపిణీ, విద్యార్థులకు ఆరోగ్యకరమైన జీవనశైలి, పరిశుభ్రత, మరియు వ్యాధుల నివారణపై అవగాహన కలిగించారు. ఈ సందర్భంగా డాక్టర్ అర్జున్ మాట్లాడుతూ నవజాత శిశువు నుండి 10 సంవత్సరాల వయసు వరకు శారీరకంగా, మానసిక, ఆరోగ్యకరమైన పెరుగుదల ముఖ్యం అన్నారు. ప్రగతి వెల్ఫేర్ ఆధ్వర్యంలో గ్రామంలో పాఠశాల విద్యార్థులకు ఉచితంగా వైద్య సేవలు అందించడం పట్ల పాఠశాల మరియు పంచాయతీ సభ్యులు ఆనందం వ్యక్తం చేస్తూ ప్రత్యేక కృతజతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా పారిశుద్ధ్య కార్మికుల ఆరోగ్యంగా ఉండాలని ఆశిస్తూ గ్రామపంచాయతీ మరియు పాఠశాల పరిశుద్ధ కార్మికులకు ప్రగతి సంస్థ నుండి పారిశుద్ధ కిట్లు అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో డాక్టర్ అర్జున్, నీలోఫర్ వైద్యులు డా.ధనలక్ష్మి, డా.దివ్య, డా. ప్రేమ్, చిల్డ్రన్స్ వైద్యుల అసోసియేషన్ రాష్ట్ర శాఖ కోశాధికారి డా. శ్రీకృష్ణ, బూర్గుల గ్రామ సర్పంచ్ రాజగోపాల్ రెడ్డి, కడియాల కుంట గ్రామ సర్పంచ్ రాజు నాయక్, ఇరు గ్రామాల పంచాయతీ సభ్యులు, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు రవికుమార్, ప్రీతి బాల మరియు పాఠశాల కమిటీ చైర్మన్లు, ప్రగతి సంస్థ సభ్యులు, ×జణూ సూపెర్వైసర్ సంధ్యారాణి, మెడికల్ ఆఫీసర్ డా.రాఘవేంద్ర, మూన్ రే ఫార్మసి కళాశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## 3 ,4 వార్డ్ ల కౌన్సిలర్లను భారీ మెజారిటీతో గెలిపించుకోవాలి

మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్

కాంగ్రెస్ పార్టీకి చెందిన కృష్ణ తోపాటు పలువురు నేతలు బీఆర్ఎస్ లో చేరిక

కృష్ణకు పార్టీ కండువా కప్పి బీఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానించిన మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్



( లోకల్ గైడ్ షాద్ నగర్)మున్సిపల్ ఎన్నికలవేల చటాన్ పల్లి కాంగ్రెస్ పార్టీకి భారీ షాక్ తగిలింది. కాంగ్రెస్ సీనియర్ నేత, రాజేందర్ రెడ్డి ప్రధాన అనుచరుడు కృష్ణ తో పాటు గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ నేతలు కాంగ్రెస్ పార్టీని వీడి కారు పార్టీలో చేరారు. శుక్రవారం ప్రచార కార్యక్రమంలో భాగంగా మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్ సమక్షంలో కృష్ణ తోపాటు స్థానికనేతలు బీఆర్ఎస్ పార్టీ కండువాను కప్పుకున్నారు. గతంలో బీఆర్ఎస్ పార్టీ చేసిన అభివృద్ధి, స్థానిక నాయకత్వ విధానాలు నచ్చి బీఆర్ఎస్ పార్టీలో చేరినట్లు కృష్ణ తెలిపారు. మూడు, నాలుగు వార్డుల కౌన్సిలర్లను భారీ మెజారిటీతో గెలిపించుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ పార్టీలో చేరిన నేతలకు మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. బీఆర్ఎస్ అభ్యర్థుల గెలుపుకు కృషి చేయాలని కోరారు. బీఆర్ఎస్ హయాంలో జరిగిన అభివృద్ధిని, సంక్షేమ పథకాల అమలు తీరును ప్రజలకు వివరిస్తూ, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను ఎండగడుతూ ఓటర్లను ఓట్లు అభ్యర్థించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేష్, సీనియర్ నేతలు వంకాయల నారాయణరెడ్డి, ఆకుల శ్రీశైలం, స్థానిక నేతలు పాండురంగారెడ్డి, అశోక్ యాదవ్, శ్రీనివాస్ గౌడ్, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గురుకులాలను సద్వినియోగం చేసుకోవాలి

### కాంగ్రెస్ మైనారిటీ సెల్ కార్యదర్శి మజీద్ పాషా



ఖమ్మం జిల్లా, కారేపల్లి : లోకల్ గైడ్, ఫిబ్రవరి 6 : రాష్ట వ్యాప్తంగా గల తెలంగాణ మైనారిటీ గురుకులాలలోని సి ఓ ఈ సెంటర్ ఆఫ్ ఎక్స లన్సీ లను రాష్ట్రంలోని మైనారిటీ విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి అని కాంగ్రెస్ పార్టీ ఖమ్మం జిల్లా మైనారిటీ సెల్ ప్రధాన కార్యదర్శి షేక్ మజీద్ పాషా (షేరు) శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట వ్యాప్తంగా గల 17 సీఓఈ కళాశాలల్లో ఎంపీసీ, బైపీసీ, సీఈసీ, ఎంఈసీ గ్రూపులు ఉన్నాయని గత ఏడాది జరిగిన ప్రవేశ పరీక్షలో యంబీబీఎస్, బీ డీఎస్ 39 సీట్లు, ఐఐటీల లో 38 సీట్లు, ఆఫ్సెట్ లో 1417 సీట్లు కన్వీనర్ కోటాలో ఉచితంగా పొందడం జరిగిందని అన్నారు. కార్పొరేట్ కళాశాలకు ధీటుగా నిష్ణాతులైన సిబ్బందితో విద్యాబోధన జరుపుతున్న కళాశాలల్లో ప్రవేశం పొందేందుకు రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రవేట్, ఎయిడెడ్ , మైనారిటీ పాఠశాలల్లో 10వ తరగతి చదువుతున్న మైనారిటీ, నాన్ మైనారిటీ విద్యార్థులు తమ వివరాలను టీఎంఆర్ఈఐఎస్. తెలంగాణ. జిఓవి. ఐఎన్ వెబ్సైట్ లో తమ వివరాలను నమోదు చేసుకోవాలని, అదే విధంగా ఈ నెల 14 తేదీన ఉమ్మడి జిల్లాలలో నిర్వహించనున్న ప్రవేశ పరీక్షకు హాజరు కావాల్సి ఉంటుందని అన్నారు. ఇట్టి అవకాశాన్ని విద్యార్దులు సద్వినియోగం చేసుకోవాలి అని సూచించారు. ఇతర సమాచారం కొరకు 9000255330 నంబరు కు సంప్రదించాలి అని కోరారు.

## పోషకా ఆహారం పై అవగాహనా సదస్సు



ఖమ్మం జిల్లా, కారేపల్లి : లోకల్ గైడ్, ఫిబ్రవరి 6 : సింగరేణి మండలం రేగులగూడెం పంచాయతీ సర్పంచ్ వీసాం మోతె వీరస్వామి, అగన్వాడీ సూపర్ వైజర్ దేవేంద్ర, హెల్త్ డిపార్మెంట్ ఏ ఎన్ ఎం రాధ ఆధ్వర్యంలో విలేజ్ హెల్త్ శనిటేషన్ అండ్ న్యూట్రిషన్ కమిటీ ( వి హెచ్ ఎన్ ఎస్ సి) ప్రోగ్రామ్ ను ఘనంగా నిర్వహించడం జరిగింది.



ఈ కార్యక్రమం ముఖ్య ఉదేశ్యం జాతీయ ఆరోగ్య మిషన్ ( ఎన్ హెచ్ ఎం) కింద గ్రామీణ స్థాయిలో ఆరోగ్యం, పారిశుధ్యం, పోషణ, సామజిక భాగస్వామ్యన్ని మెరుగుపరిచడానికి దోహద పడుతుందని అంగన్వాడీ సూపర్ వైజర్ దేవేంద్ర వివరించినారు. ఆరోగ్య కార్యకర్తలు వీధిగా నెలలో మొదటి శుక్రవారం కార్యక్రమాన్ని నిర్వర్తించి పిల్లలు, గర్భిణీ స్త్రీలకు హార్వులైన ప్రతీ ఒక్కరికీ టీకాల తప్పకుండా వేయించాలని గుర్తు చేసినారు. సర్పంచ్ మోతె వీరస్వామి మాట్లాడుతూ గర్భిణీ స్త్రీ లల్లలో పోషక ఆహార విషయంలో ఎటువంచి జాప్యం జరగకుండా చూసుకొని వీధిగా రక్త పరీక్షలు జరిపించి ప్రత్యేకంగా శ్రద్ధ చూపాలని అలాగే అంగన్వాడీ కేంద్రంలో పిల్లల ఆరోగ్యం విషయం లో ఎటువంటి ఇబ్బందులు జరగకుండా చూసుకోవాలని సిబ్బంది నీ కోరినాడు. ఈ కార్యక్రమం లో పంచాయతీ కార్యదర్శి వెంకటేష్, గ్రామ పెద్దలు రెడ్డబోయిన రాంకోటి, పిట్టల వెంకటేశ్వర్లు, అంగన్వాడీ సిబ్బంది, ఆశవర్కర్లు, పంచాయతీ సిబ్బంది తదితరులు హాజరైనారు.

## బ్యాట్మెంటన్ అండర్ 19 బాల బాలికల ఎంపిక

### బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బేరే వీరయ్య... వెల్లడి

జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 06(లోకల్ గైడ్ న్యూస్):వరంగల్ జిల్లా బాల్ బ్యాట్మెంటన్ క్రీడాకారులకు క్రీడా అభిమానులకు గొప్ప సువర్ణ అవకాశం మంగళవారం 10-2- 2026 రోజున వరంగల్ లోని ఓ సిటీ యందు అండర్ 19 ఇయర్స్ బాల బాలికల కు సీఎం కప్పు జట్లను ఎంపిక డి వై ఎస్ ఓ ఆధ్వర్యంలో నిర్వహించు చున్నాట్లు తెలిపారు. కావున ఆసక్తిగల క్రీడాకారులు తమ తమ ఆధార్ కార్డు తో 10-2-2026 ఉదయం 9 గంటలకు ఓ సిటీ నందు రిపోర్టు చేయవలసిందిగా ఉమ్మడి బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బేరే వీరయ్య ఒక ప్రకటనలో తెలియజేశారు .

## నసురుల్లాబాద్ గిరిజన గురుకుల పాఠశాల

మాదక ద్రవ్యలు, మైనర్ డ్రైవింగ్, సైబరు నేరాలు, ఇంటి దగ్గరే ఎఫ్ ఐ ఆర్, యువత పెడదారి సామజిక అంశములు



లోకల్ గైడ్ తెలంగాణా కామారెడ్డి ప్రతినిధి: కామారెడ్డి జిల్లా సూపరింటెంట్ ఆఫ్ పోలీస్ శ్రీ.ఎం.రాజేష్ చంద్ర ఐపీయస్ ఆదేశానుసారం నసురుల్లబాద్ సబ్-ఇన్స్పెక్టర్ శ్రీ. రాఘవేందర్ ఆధ్వర్యంలో పోలీస్ కళాబృందంచే అవగాహనా కార్యక్రమం సైబర్ నేరాలు



టోల్ ఫ్రీ నంబర్.1930 షిటీమ్స్ పై భోజ.పార్వతి, అనిల్ అవగాహన కల్పించారు షీ టీమ్ నం 8712686094 అత్యవసర సమయంలో డైల్ 100 కాల్ చేయాలని ఇంస్టాగ్రామ్ ఫేస్ బుక్ సోషల్ మీడియాతో మంచి లక్ష్యంతో చదువు కోవాలని ఏ చిన్న కేసు అయినా జీవితాలు నాశనం అవుతాయని పోలీస్ కళాబృందం ఇన్చార్జి హెడ్ కానిస్టేబుల్.రామంచ తిరుపతి, హెడ్ కానిస్టేబుల్ యు.శేషరావు, పి.సిలు ప్రభాకర్, సాయిలు మాటలు పాటలు ద్వారా కార్యక్రమం చేయడమైనది. ఈ కార్యక్రమంలో ఏ.ఎస్.ఐ గంగారాం, పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీ.ఈ.మాధవరావు మరియు సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## యామా చాము కుమార్ ఆధ్వర్యంలోని హోటల్స్ & బకెట్ హాల్ రుచులు, రీతులు కలిసిన కొత్త ఆకర్షణ

### మన నాగోల్ లో కృతుంగ ఫైన్ డైన్ రెస్టారెంట్ 2వ బ్రాంచి ప్రారంభం



కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 06 (లోకల్ గైడ్ ప్రతినిధి)రుచులలో కొత్తదనం, వేదికల్లో వైభవం కలిసిన విశిష్ట కాంబినేషన్‌గా యామా చాము కుమార్ ఆధ్వర్యంలో మన నాగోల్ ల్లో కృతుంగ ఫైన్ డైన్ రెస్టారెంట్ 2వ బ్రాంచి ప్రారంభం నడుస్తున్న హోటల్స్ మరియు బకెట్ హాల్ ప్రజాదరణ పొందుతున్నాయి. నగర భోజన ప్రియులు, వేడుకల నిర్వాహకులు ఈ రెండు సౌకర్యాలను ప్రత్యేకంగా మెచ్చుకుంటున్నారు.హోటల్ విభాగంలో వెజ్ మరియు నాన్ వెజ్ భోజనాలు, సువాసనగల బిర్యానీలు, కరీస్, దోశలు, అలాగే ప్రత్యేక జ్యూసులు, స్వీట్స్ లభిస్తున్నాయి. ప్రతి వంటకం గుడ్ క్వాలిటీ పదార్థాలతో సిద్ధం అవుతుందని, శుభ్రతకు అత్యధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.అదే విధంగా, బకెట్ హాల్ కూడా వివిధ కార్యక్రమాలు, ఫంక్షన్లకు విశాలమైన వేదికగా నిలుస్తోంది. ఆకర్షణీయమైన అలంకరణ, సౌకర్యవంతమైన వాతావరణం, అద్భుతమైన ఆతిథ్యంతో ఈ హాల్ స్థానిక ప్రజల మనసు గెలుచుకుంది.యామా చాము కుమార్ మాట్లాడుతూ, “ప్రతి కస్టమర్ సంతృప్తే మా ప్రాధాన్యం. రుచి, శ్రద్ధ, సర్వీస్ ఇవే మా మూడు బలమైన స్తంభాలు” అని పేర్కొన్నారు.స్థానికులు, సందర్శకులు ఈ హోటల్స్ మరియు బకెట్ హాల్ సేవలను ప్రశంసిస్తూ, “ఇంత మంచి రుచులు, ఇంత అందమైన వేదిక ఒకే చోట దొరకడంఅరుదుఅనిఅభిప్రాయపడ్డారు.9642718356

## మున్సిపల్ అభ్యర్థులతో ప్రత్యేక సమీక్షా సమావేశం

### మున్సిపల్ ఎన్నికల కో-ఆర్డినేటర్‌గా హన్మకొండ డీసీసీ అధ్యక్షుడు...



.ఇనగాల జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 06(లోకల్ గైడ్ న్యూస్):వరంగల్ కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి , స్థానిక ఎమ్మెల్యే కె.ఆర్. నాగరాజు ఆధ్వర్యంలో వార్డు ఇంచార్జీలు, అభ్యర్థులతో ప్రత్యేక సమీక్షా సమావేశంలో పాల్గొని ఎన్నికల వ్యూహాలపై దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో వరంగల్ డీసీసీ అధ్యక్షుడు మొహమ్మద్ అయూబ్ పాల్గొన్నారు.ఈ సమావేశం ద్వారా అభ్యర్థుల గెలుపు కోసం వార్డుల వారీగా బాధ్యతలను అప్పగించి, పార్టీ శ్రేణులు కలిసి కట్టుగా పని చేస్తూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని, ప్రభుత్వం అమలు చేస్తున్న మహాలక్ష్మి (మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం), గృహజ్యోతి (200 యూనిట్ల ఉచిత విద్యుత్), రైతు భరోసా వంటి ఆరు గ్యారంటీలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని కోరారు. ప్రతి ఇంటికీ వెళ్లి ఓటర్లను కలవాలని, గత రెండేళ్లలో జరిగిన అభివృద్ధిని వివరించి ఓటు అభ్యర్థించాలని నాయకుల కు ఆదేశించారు. స్థానిక సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ప్రజలకు భరోసా ఇవ్వాలని సూచించారు. అలాగే వర్ధన్నపేట అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన 100 పడకల ఆసుపత్రి, ఇంటిగ్రేటెడ్ స్కూల్ వంటి పనులను ప్రధానంగా ప్రచారంలో చెప్పాలని అన్నారు.

## నాలుగో వార్డ్ కౌన్సిలర్ అభ్యర్థి వాణి పాండురంగారెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించండి

మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్



( లోకల్ గైడ్ షాద్ నగర్)షాద్ నగర్ పట్టణం నాలుగో వార్డ్ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో రాజకీయ వాతావరణం వేడెక్కింది.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ పాల్గొని, నాలుగో వార్డ్ టీఆర్ఎస్ అభ్యర్థి వాణి పాండురంగారెడ్డి కి మద్దతుగా ఇంటింటా తిరిగి ప్రచారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ప్రజలంతా కేసీఆర్ వైపే ఉన్నారని, రాష్ట్రంలో అభివృద్ధి అనేది కేసీఆర్ హయాంలోనే జరిగిందని స్థానికులు అభిప్రాయపడ్డారని తెలిపారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం తిట్టడం తప్ప అభివృద్ధిపై దృష్టి పెట్టడం లేదని విమర్శించారు. గారడి మాటలతో కాలం వెల్లదీస్తోందని ఆరోపించారు.కేసీఆర్ అధికారంలో లేని కారణంగా అభివృద్ధి పనులు నిలిచిపోయాయని, మహిళలకు రావాల్సిన కిట్లు కూడా అందడం లేదని మహిళలు ఆవేదన వ్యక్తం చేశారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఆరు గ్యారంటీలను నెల రోజుల్లో అమలు చేస్తామని చెప్పి, ఇప్పటివరకు అమలు చేయకపోవడం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని పేర్కొన్నారు.నాలుగో వార్డులో టీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి వాణి పాండురంగారెడ్డి గారిని గెలిపిస్తేనే గతంలో జరిగిన అభివృద్ధికి ఫలితం ఉంటుందని, మళ్లీ షాద్ నగర్ పట్టణం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందని ప్రజలు విశ్వాసం వ్యక్తం చేసినట్లు తెలిపారు.

## హస్తాన్ని ఆదరించండి.. అభివృద్ధి చేస్తా.

- కౌన్సిలర్ అభ్యర్థి ఉప్పరి స్వరూప, మల్లేశం
- వార్డు ప్రజలతో కలిసి విస్తృత ప్రచారం.



లోకల్ గైడ్/తాండూర్: బల్దియా పోరులో హస్తం గుర్తుకు ఓటు వేసి ఆదరించండి. వార్డు అభివృద్ధికి కృషి చేస్తామని 27వ వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి ఉప్పరి స్వరూప, మల్లేశం అన్నారు. శుక్రవారం ఎన్నికల్లో భాగంగా స్థానిక నాయకులతో కలిసి విస్తృత ప్రచారం నిర్వహించారు. అనంతరం స్వరూప మీడియాతో మాట్లాడుతూ...వార్డులో అభివృద్ధి జరగాలంటే అధికార పార్టీకి ఓటు వేయాలని తెలిపారు. మీ అమూల్యమైన ఓటు ద్వారా నన్ను గెలిపిస్తే మనోహర్ రెడ్డి అండదండాలతో సంపూర్ణ అభివృద్ధికి పాటుపడతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్యులు శోభ రాణి, మెరాజ్, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## 16 సీసీ కెమెరాలు ఏర్పాటు.

- బంట్వారం ఎస్సై విమల.



లోకల్ గైడ్/బంట్వారం మండల కేంద్రంలో భద్రతా చర్యలను మరింత బలోపేతం చేసే దిశగా మొత్తం 16 సీసీ కెమెరాలను శుక్రవారం ఏర్పాటు చేశారు. ఈ కెమెరాల ఏర్పాటుకు బంట్వరం గ్రామ సర్పంచ్ దుర్గం చెరువు మల్లేశం, ప్రత్యేకంగా కృషి చేశారు.ఈ సీసీ కెమెరాలను ఎస్సై విమల సమక్షంలో అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్సై విమల మాట్లాడుతూ..మండల పరిధిలోని అన్ని గ్రామాల సర్పంచులు కూడా ప్రజల భద్రత కోసం సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని కోరారు. సీసీ కెమెరాల వల్ల నేరాలను నియంత్రించడం సులభమవుతుందని, ప్రజల్లో భద్రతా భావం పెరుగుతుందని ఆమె తెలిపారు.స్థానిక ప్రజలు ఈ చర్యను అభినందిస్తూ, గ్రామంలో భద్రత మరింత మెరుగుపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దుర్గం చెరువు మల్లేశం,పోలీస్ సిబ్బంది, గ్రామస్తులు,తదితరులు, పాల్గొన్నారు.

## ఇక మిగిలింది రెండు రోజులు మాత్రమే.

- పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకోవాలి.
- పిఆర్టియు మండల అధ్యక్షులు నవీన్ కుమార్.



లోకల్ గైడ్/తాండూర్: రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో ఓటు హక్కును వినియోగించుకోవాలంటే ఇక మిగిలింది రెండు రోజులేనని పిఆర్టియు మండల అధ్యక్షుడు పోల నవీన్ కుమార్ శుక్రవారం ఓ ప్రకటన ద్వారా సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మున్సిపల్ ఎన్నికల్లో విధులు నిర్వహిస్తున్న పిఓ, ఎపిఓ, ఓపిఓ, ఉపాధ్యాయులుతమ ఓటు హక్కును పోస్టల్ బాలెట్ ద్వారా వినియోగించుకోవాలని తెలిపారు. ఈనెల 6, 7, 8 తేదీల్లో బ్యాలెట్ పేపర్ ద్వారా ఓటు హక్కును వినియోగించుకోవచ్చని స్పష్టం చేశారు.పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు పొందడానికి ఫారం12 లో ఉన్న వివరాలు పూర్తి చేసి సమర్పించాలనీ వెల్లడించారు.ఇందుకోసం జతపరచాల్సిన పత్రాలు ఎన్నికల విధుల ఆర్డర్ కాపీ,ఓటర్ ఐడీ కార్డ్, ఆధార్ కార్డ్ లేదా ఏదైనా చెల్లుబాటు అయ్యే ఫోటో గుర్తింపు కార్డ ఉంటే సరిపోతుందని అన్నారు. అర్హులైన ఉపాధ్యాయులందరూ ఉదయం 10:30 నుండి సాయంత్రం 5:00 గంటల వరకు వినియోగించుకోవచ్చని స్పష్టికరించారు.

Edited, Printed, Published & Owned by CH.RAM REDDY Published from CRR publications, D.No.1-144/1, Near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Ranga Reddy Dist.Telangana State and printed atGayatri Printers, near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Rangareddy Dist,Telangana state.RNI NO:APBIL/2013/50718 Editor CH.RAM REDDYEMAIL: Localguide9999@gmail.com eb:www.localguidenews.com,contact:8977761499\\\